Register No. M. 1118 చందా నం॥ 1-8 24-0-0. ఏ డి వ త్రి క 1-8 0-1-6

ప్రజామిత్ర

ప్రతిదినము ప్రకటింపబడును

Post Box No. 212. Telephone No. 2544.

Vol. 15 సంపుటము ౧౫ | చెన్నపట్టణము 1928-వ సం॥ జనవరినెల 25-వ తేది బుధవారము | No. 249 సంచిక ౨౪౯

శ్రీప్రభవనామసంవత్సర మాఘమాస శుద్ధ తృతీయ.

అమృతాంజనము అన్ని నొప్పులకు మంచిమందు

గొప్పగొప్పవారిచే వేలకువేలు యోగ్యతాపత్రములు పొందియున్నది

తలనొప్పుల మాన్పును, వాయు పోట్ల బాపును, పార్శ్వపునొప్పుల బారదోలును, పోట్ల బోగొట్టును, బెణుకుల ఛేదించును, వాపుల రూపుమాపును, దగ్గును తగ్గించును, మురదను తొలగించును.

ఈ మందును రుద్దగానే చెమట పట్టుట వలన శరీరమందలి దుష్పదార్థములను తొలగించును. నొప్పులు తగ్గించును. విదేశములలో గూడ వాడుచున్నారు.

అమృతాంజనము అన్నివిధములగు నొప్పులకు సంజీవివంటిది.

పంచభాష చీటీ చూచి కొనిన మోసము గలుగదు.

చక్కని డబ్బితో సహా సీసా 1-కి 0-10-0

డజన్ 1-కి రు 6-4-0 లు.

ప్రతియింట ముఖ్యముగా నుండదగినది.

అమృతాంజనం డిపో

6, 7 తంబు శెట్టివీధి, మద్రాసు

లేక

249, ఫ్రేరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి.

క్రొత్త కూర్పు] తెలుగు [1927 సం॥ పు

పాండవులు

రెంటాల వెంకటసుబ్బారావు పంతులుగారు,

832 బి. ఏ., బి. ఎల్., హైకోర్టు వకీలు, మద్రాసు, గ్రంథకర్త. 4280

మల్లావ్రగడ రామచంద్రరావు పంతులుగారు,

బి. ఏ., బి. ఎల్., హైకోర్టు వకీలు, మద్రాసు, గ్రంథవిస్తారకర్త.

మంచి అచ్చు, కళాకళి కాగితములు, గట్టి కాలికోబైండు, పై అట్టమీద బంగారపు అక్షరములు,

480 పేజీలు, వెల రూ. 8-0-0. పోస్టుఖర్చు సహా రూ. 8-8-0

కొలది ప్రతులు మాత్రము అచ్చుపడియున్నవి. ఈ పెద్దగ్రంథము తిరుగా అచ్చుపడుట దుర్లభము. కనుక వెంటనే తెప్పించుకొనువారికి తప్ప ఇతరులకు దొరకదు.

విక్టోరియా డిపో, మైలాపూరు - మద్రాసు.

ఒకసారి మా ప్రదర్శన గదులకు దయచేయుడు.



మేము పురమాషిగా అనేకరకము వెండి, బంగారునగలు పలు రకములలో ప్రస్తుత నాగరికతకు తగినట్లు తయారుచేసి యుంచియున్నాము. ఇవిగాక అనేక వెండి వేడుకసామానులు, విగ్రహములు, పటములు గలవు. మీరు నేరులో వచ్చినప్పుడు ఒకసారి మా ప్రదర్శనశాలకు వచ్చిన మానమ్మకము మీరు తెలుసుకొనుటకు వీలగలదు. యింకమనపు మీ మీ స్థలములనుండియే ఉత్తర ప్రత్యుత్తరముల మూలముగా అర్జీలనుపంపవచ్చును.

పవరంబంగారుకు, సీమవెండికి పూచీ నిచ్చెదము.



ఉషిడి బంగారు శెట్టి అండు సన్సు

సగలవర్తకులు, 28 చైనాబజారురోడ్డు, మద్రాసు.

2977

నమ్మకమైనవి. 8928 భద్రమయినవి



మాకంపెనిలో కొత్తరేకులతో అనేక మర్మములతో యినుము పెట్టెలు తయారు చేయించి నెలసరసముగా విక్రయించబడును.

యినుము పెట్టె వ్యాపారం, అండు కమీషన్ ఏజంటు,

రాచమడుగు పెద్ద అప్పయ్య శెట్టి అండు సన్సు

77, వాకాయణ మొదటి వీధి, మద్రాసు.

ఉచితము 8398 ఉచితము.

అందఱకు సుచితముగా బంపబడును

ఈ గ్రంథమునందు శరీరవ్యాయామ విషయములు పూర్తిగా చర్చింపబడినవి. ఇందు నాయొక్కయు, నాశిష్యుల యొక్కయు, పెక్కుపద్ధతులను సూచించువ్యాయామపటములుగూడ కలవు. దీనిని సమగ్రముగ పఠించితిరేని నా వ్యాయామపద్ధతి మీకు బాగుగ బోధపడ గలదు. ప్రతిభారతీయునకును దీని జదివిన మాత్రమున మీకు శ్వాసహమును శరీర వ్యాయామాసక్తియు కలిగి తీరును. గనుక ఖర్చుకు మాత్రము రు 0-2-0 రెండణాలు పంపితిరేని యీ గ్రంథము వెంటనే పంపబడును. దీన మీజీవి యీ త్రియందు ప్రస్ఫుటముగ మార్పుగలిగి యుండును. ఈసమయము పోగొట్టకుడి. ఈవిషయము మీచిత్తమునందుండగనే చేయుట శ్రేయస్కరము. దీనిజదివి ఆయురారోగ్య బలము నను భవింతురు గాత.

ప్రొఫెసర్ యం. వి. కృష్ణారావు అఖిల భారతీయ వ్యాయామమార్గదర్శి పోస్టు బనవాసిగుడి, బెంగుళూరు. (నీలి)

టెలిగ్రామ్స్ ఉమ్మిడియార్ **వెండి** టెలిఫోను. నెం 2802

శుభ్రమైనది, ఆరోగ్యవంతమైనది, మరియు మిక్కిలి చలనములేని ఆస్తి. కాని ఇతరలోహముచేర్చి మట్టముచేయకుండునట్లుగా చూడవలెను.

వెండి వస్తువులు తయారుచేయుటయందు కొన్ని సంవత్సరములనుండి స్వచ్ఛమైన వెండినే యుపయోగించుచుండుటయే చాల సంతోషదాయకమైన సంగతి.

వాపసు వచ్చిన మరల రొక్కము యిచ్చెదమని చెప్పుచు వస్తువులకు గ్యారంటీనిచ్చుచున్నాము. కాని రొక్కము తిరిగి ఇమ్మనమని కోరినవారెవ్వరిని కానము. వేనకవేలు మమ్ము ఆదరించుటయే మానమ్మకమునకు హేతువు.

వెండి వస్తువులను ఎక్కువగా ఉపయోగింపుడు. మంచివ్యాపారస్తులును, మంచివస్తువు లిచ్చువారునకు ఉమ్మిడియార్ వద్దనే కొనుడు.

ఉమ్మిడి రామయ్య శెట్టి, గురుస్వామి శెట్టి, 25, చైనాబజారు మద్రాసు.

పనాషధి శఖార్గనిమెంటువు.

మూలికలయొక్క 95000 సంస్కృతశబ్దములకు తెలుగు అర్థములు కలవు. క్యాలికోబైండు వెల రు 3-4-0 లు.

భిన్నప్రదీపిక ఇందు సమస్తఖనిజములు శుద్ధచేసి భస్మములుచేయు యానాని ఆయుర్వేదవిధానములుగలవు రు 1-కి రు 500 కిన్నుతుగల భస్మము కూడ గలవు. క్యాలికోబైండు వెల రు. 2-0-0

2454-1323 రెడ్డి సోదరులు, రాయవరము. గోదావరి.

మంచి ఊల్ వస్తువులను కొనువారలే మంచి ఆరోగ్యమును పొందుదురు.

లాలింలీ లోహీలు 40 రకములు వేరు వేరు రంగులలో లభించును.

మంచి ఊలు దుస్తులనే ధరింపుడని డాక్టరు చెప్పెదరు. లేడియెడల జబ్బులకు లోనగుదురు. ఈ శీతకాలమునందు చలినుండి మంచి ఊలుతో నేయబడిన లోహీల కంటె యితరము లెవ్వియు కాపాడజాలవు. మంచి లోహీలనే కోరిన,

LALIMLI PURE WOOL

REGISTERED TRADE MARK

ఇండియాయం దంతటను వివిధరంగులలో వివిధతరహాలలో అతి చౌక ధరలకు విక్రయింపబడును.

100% మంచి ఊలు అని గ్యారంటీ గలిగియుండును.

	పొడవు గజములు	అంగు.	వెడల్పు గ.	అం.	ధర రు.	అ.
నెం 3 రు లోహీలు (తెలుపు, ఇతరరంగుగలది)	3	0	1½	0	7	10
,, 26 రు ,, ,,	2	15	1	6	6	10
,, 26 రు ,, ,,	2½	0	1¼	0	5	2
,,418 రు ,, ,,	2	12	1	5	5	4
,,316 రు ,, ,,	2	15	1	6	7	0
,, 26 రు ,, చెక్కు	2	15	1	6	7	8
,, 60 రు ,, తెలుపు ఇతర రంగులు	3	0	1	6	12	0

Lalimli Agency—

Messrs. KAPURCHAND & Co.,

CHICKPET,

BANGALORE City.

Manufactured only by

The Cawnpore Woollen Mills Company.

(Branch of the BRITISH INDIA CORPORATION Ltd.)

P. O. Box No. 5. CAWNPORE

L. 276

అంతర్జాతీయసంఘమిత్రమండలి

సబర్మతీ సత్యాగ్రహాశ్రమమున సమావేశము.

గతవారమున అహమదాబాదులో నున్న గాంధిమహాత్ముని సబర్మతీ సత్యాగ్రహాశ్రమమునకు అంతర్జాతీయ సంఘమువారును వారి మిత్రులునువచ్చిరి. ఆశ్రమములో నున్నవారు గూడ వివిధదేశములవారును వివిధజాతులవారు నగుటచే వారు అంతర్జాతీయ మిత్రమండలివారే గాన అతిథులకును ఆతిథ్యప్రదాతలకును పాత్తుకుదిరినది. ఆశ్రమము పేరును కులపతియగు గాంధిమహాత్ముని పేరును వినియే వారిచటికి వచ్చి యిచట మూడు దినములుండిరి. ఆశ్రమమునందున్న స్త్రీలు పురుషులును గూడ తమవలెనే ప్రపంచమున శాంతిని సద్భావమును [illegible] ల్పగోరువారే యని వచ్చినవారు బాగుగా గ్రహింపగలిగిరి.

వచ్చినవారిలో దేశబంధు ఆండ్రూసు (ఆంగ్లేయుడు క్రైస్తవుడు) ప్రొఫెసరు పి. ఏ. వాడియా (పార్సీ) డిబోవరు (వెల్లూరు) డెవిసు (కలకత్తా) హెచ్రాయిడు దంపతులు (స్విట్జర్లండు) వాల్లేకన్య (మదరాసు) శ్రీమతిజానకమ్మ (కేరళ) మెక్లీనుసతి, మనీబాయికన్య (బొంబాయి) వానడొరేనుకన్య (పూనా) ఎల్విను (ఇంగ్లాండు) డాక్టరు ఏసుబాను, శంకరనాయరు, హనీదుభాను (ద్రవిడరాష్ట్రము) కుమారస్వామి (సింహళము) గార్లు మున్నగువారు కలరు. వారిలో క్రైస్తవులు హిందువులు ఒక పార్సీ ఒకమహమ్మదీయుడు నుండిరి భారతీయులు అమెరికావారు ఆంగ్లేయులు స్విట్జర్లండువారు రష్యావారు స్వీడనువారు గూడ నుండిరి. అందరును ఏకభావమునే కలిగి యుండిరి. ఈసంఘమునకు కార్యదర్శి ఏ. ఏ. పాలుగారు (భారతీయుడు). పాలుగారు నిరంతరము నధికోత్సాహముతో పనిచేయుచుందును. అందరును ఆయనను ప్రేమింతురు. ఆండ్రూసుగారు శాంతినత్యధికముగ గోరువారిని వేరుగాచెప్పవపరములేదు. వినోదములను బహిష్కరించవలెను. యావజ్జీవమును కష్టపడి పనిచేయవలెను అనునడియే వాడియాగారి మతము. హెచ్రాయిడు దంపతులు ప్రపంచమునందలి విద్యార్థులమేలుకొరకే పనిచేయుచున్నారు. వాల్లేకన్య తాను మూడు వందల బిడ్డలకు తల్లినని చెప్పుచుండును. వీరందరును సంఘసేవకు బద్ధకంకణులై. ఎల్విను గారు నవయౌవనుడు. ఇపుడే ఆక్సుఫర్డు కళాశాలలో విద్యాభ్యాసమును పూర్తి చేసిరి. ఇతడు క్రీస్తు సంఘము (సొసైటీ ఆఫ్ క్రైస్టు) నకు చేరినవాడు. భారతదేశమును ఆంగ్లేయులు బానిసత్వమునందుంచుటచే తనకు కలిగిన పాపపరిహారార్థము కొద్దిగానైన ప్రాయశ్చిత్తము చేయుటకే భారతదేశమునకు వచ్చితినని ఎల్విను గారు నుడివిరి.

వారు మా ఆశ్రమమునందు మూడు రోజులును ఆశ్రమనిబంధనల ననుసరించుచు మాతో కలసిమెలసి యుండిరి. మేము యథాశక్తి నొసంగిన భోజనరహితనును వాతిథ్యముతోనే సంతృప్తులైరి. వారిలో చాలమంది ఉదయ ప్రార్థనకును అందరును గూడ హాయంకాల ప్రార్థనకును వచ్చుచుండిరి. మేము భారతగేయములు గూడ ప్రతిదినము పాడుచుంటిమి. ఈరీతిగా మేమందరము కలసి యీ మూడు రోజులును సద్గోష్ఠియందు గడపితిమి. మా గేయముల నాంగ్లీకరించి వారికిచ్చితిమి.

సభా విషయము

సభా ప్రారంభమునందు వాడియాగారు ప్రేమసూత్రి యుపన్యసించిరి. వ్యక్తులను మాత్రమేగాక జాతులకుగూడ మైత్రి యుండవలెననిగూడ ఆండ్రూసుగారు లైబ్రిలులోనుండి కొని భాగములను చదివిరి. ఖేంశాస్త్రిగారు ఆశ్రమ భజనావళిలోనుండి ఒక గేయమును వ్రాసిరి. ఇమాం సాహెబుగారు ఖురానులోనుండి కొన్ని వాక్యములు చదివిరి. పిమ్మట మైత్రికి మూలాధారమేది అను విషయమున నుపన్యసింపవలెనని గాంధిమహాత్ముని కోరిరి. రెండు రోజులా విషయమునుగూర్చి చర్చ జరిగినది. దానివలన ఫలితమేమియును కలుగకపోయినను చాల మేలు కలిగినదనుటకెట్టి సంశయమును లేదు. అందరును తమ భావములను స్పష్టముగా వెల్లడించిరి. ఆండ్రూసుగారు నుడివినట్లు భగవంతుని సత్యమును దివ్యప్రకాశమును కోరువారితో కలసి పనిచేయవలెను. భగవంతుని విషయించి భౌతికసౌఖ్యపరతంత్రులగు వారిని పరిత్యజించవలెను. అత్యధికమగు సహనమును చూపవలెను అను విషయమున నందరు నేకీభవించిరి.

గాఢమగు మైత్రికలిగుట సభ్యులందరును స్వార్థత్యాగముతో పవిత్రములగు కార్యములనే చేయవలెను. అన్నిమతములును సత్యములేగాని ప్రతిదానియందును కొన్నిలోపములు గూడ నున్నవి. నేను నా స్వమతమగు హిందూమతధర్మములనే అనుసరించుచున్నను తక్కిన మతములను గూడ స్వమతమును ప్రేమించినట్లే ప్రేమించెదను. మన మందరమును అలు బిడ్డలు మన్నగువారి నెలల ప్రేమింతుమో జీవకోటినంతను మనుష్యులందరినిగూడ నటులనే ప్రేమించవలెను. వీరు నావారు వీరు పరులు అనుభేదభావ ముండగూడదు. ఇతరమతములవారు తమమతములో కలియవలెనని హిందువులు మహమ్మదీయులు

క్రైస్తవులు మున్నగువా రెవ్వరును శోరగూడదు. ప్రయత్నింప గూడదు పరిగదా. ఇతరులు నామతములో చేరిన ట్లనుగ్రహింపుము అని రహస్యముగా భగవంతుని ప్రార్థించుటగూడ కూడదు. హిందువులు హిందూమతధర్మములను, మహమ్మదీయులు మహమ్మదీయమతధర్మములను, క్రైస్తవులు మున్నగువారు తమతను మతధర్మములను పరిగా నెరవేర్చున ట్లనుగ్రహింపుమని మాత్రమే మనఃపూర్వకముగా భగవంతుని ప్రార్థింపవలెను. ఇదియే మైత్రికి మూలాధారము. దీనినే ఆంధ్రూసుగారును ఖేరుశాస్త్రిగారును యిమాంసాహెబుగారును గూడ ఇల్లడించిరి. ఆంధ్రూసుగారికి క్రైస్తవమతమునం దెట్టి ప్రేమగలదో హిందూమహమ్మదీయాది మతములందుగూడ నట్టి ప్రేమయేకలదని నేను బాగుగా నెరుగుదును. అందువలన ఆయ క్రైస్తవమతమును విశాలముగా నొనరించెను. ఇతరమతములనుగూడ నేను ప్రేమించుటవలన హిందూమతమును విశాలముగా నొనరింపగలిగితిని. ఎదో యొకమతమే సత్యమగును గాని అన్నిమతములు మిథ్యలు కావు అనను సంశయము మీమనస్సులలో నున్నచో యీమైత్రిసిద్ధాంతమును మీరు తిరస్కరింపవలెను. అపుడు 'యెవరికివారే యమునాతీరే' అనునది యేర్పడును. ముఖ్యముగా సత్యనిరతియుండవలెను. కావున స్వమతమును ప్రేమించిన ట్లితరమతములనుగూడ మనఃపూర్వకముగ నెవరైన ప్రేమింపజాలనిచో నటుల స్పష్టముగ తెలుపవలెనుగాని మనసులోనమ్మకములేనపుడు వైకిప్రేమించుచున్నట్లు నటించగూడదు. అది కపటవర్తన మగును. అదియే అసత్యవర్తనము. సహనముగా తిప్పుకొనినవారినిక్షమించుటయనుయే నా అభిప్రాయము. కిప్పుపని సెన్నడును క్షమింపగూడదు. కావున అసత్యమగు మతమును మనము సహింపగూడదు. దుర్మార్గుల నందరిని మన సంఘమున చేరుడని కోరగూడదని ఒక మతము నవలంబించినవారికి మొత్తముమీద మేలుజేయగోరునట్టిమతము సత్యమగు మతము. తక్కినవి అసత్యములగు మతములు. హిందూ మతి సారాంశము సందువులకును ప్రపంచమునకునుగూడ హితకరమే యని మీకు తోచినచో ఆదిఅసత్యమతమని భావించి మీరు దానిని తిరస్కరింపవలెను. నేను యితరులను నామతమున కలుపుటకు ప్రయత్నింపకపోవుటయేగాక యితరులు నా మతమున చేరున ట్లనుగ్రహింపుమని రహస్యముగానైన భగవంతుని ప్రార్థింపను. ఇమాం సాహెబుగారు మహమ్మదీయ మతధర్మములను మిక్కిలి బాగుగా నెరవేర్చునట్లొనర్చుమనియే నేను నిరంతరమును భగవంతుని ప్రార్థించెదను. ప్రపంచమునందలి స్త్రీలందరిలోను నా భార్య అత్యంతసౌందర్యవతియనినే నెట్లు భావింతునో అటులే అహింసాధర్మమును బోధించునది హిందూమతమే శ్రేష్ఠతమమని గూడ నేను భావింతును. ఇతరులు తమ మతములనుగూడ నానలెనే ప్రేమింపవచ్చును. ఎవరైన తిమంతులమో తమ అభివృద్ధికొరకు యితరమతమును నవలంబింపగోరినచో అవలంబింపవచ్చును. అందులకు నా కెట్టి అభ్యంతరమును లేదు. నా మతమునుగూర్చి అనాగరకులకు సైతము నేను బోధింపజాలను. వినయముతో బోధింపవలెనని కొందరు వినయశీలులద్దనే అహంభావము నధికముగ చూచెదరు దురదృష్టము చాలసాక్షులు నాకు కలిగినవి. నేను నాయందు గల లోపముల నన్నిటిని తొలగించుకొనగలిగినచో నా భావములు యితరులను చేరగలవని నే నెరుగుదును. కావున అందులకే నేను నిరంతరమును చాల కృషి పజరుపుచుందును. అజ్ఞాగరకులకడ కేగిన అజ్ఞానమును పెల్లడింపవలెనే గాని నే నేమిబోధింపగలను. నా సంకీర్తనలోచేరుడని నేను వారి నడుగుటకంటె వారి సంకీర్తనలోనే నేనును చేరెదను. అనాగరకులు నాగరకులనను భేదములు భారతీయులకు నూతనములే యైనను పాలకులగు ఆంగ్లేయులనుబట్టి మేము వీనిని నేర్చుకొంటిమి. సేవచేయవలెనను కోరిక నాకు కలుగవలెను. అందువలన ప్రజలకు నాపై పక్షపాతము కలుగవలెను. మతములో కలుపుకొనుటకును సేవచేయుటకును పొత్తుకుదురదు అని గాంధి మహాత్ముడు నుడివెను.

మరునా డుదయమున మరల మిత్రులకును మహాత్మునకును యిష్టాగోష్ఠి జరిగినది. ఇతరులను తమ మతములో చేర్చుకొనగోరువారి సంఘమున సభ్యులుగా నుండగూడదు అనునిబంధనము మీ రేర్పరుపగోరుదురా? అని వారిలోకొందరు మహాత్మునడిగిరి. అదియే నా అభిప్రాయము. అట్టివా రిట్టిసంఘమున సభ్యులుగా నుండుట కర్హులుకారు. అంతర్జాతీయమతి విషయక పరస్పరసంబంధమున కిట్టి నిబంధన అవసరమనియే నేను తలచెదను అని మహాత్ముడనెను. ఇతరులను తనమతములో చేర్చుకొనవలెనను కోరిక భగవత్ప్రేరణవలన కలుగునదికాదా? అని మరియొక రడిగిరి. నేనటుల నమ్మజాలను. అన్నికోరికలును, భగవత్ప్రేరణవలననే కలుగును. హిందువులలో కొందరు నమ్మెదరుగాని భగవంతుడు మనకు వివేకమును గూడ నిచ్చియున్నాడు. నీకు నేను పలువిధములగు ప్రేరణలను చేయుదునుగాని చెడుప్రేరణలను తిరస్కరించుటకు నీకుగల సామర్థ్యమును పరీక్షించుటకై నేనటుల చేయుచుందునని భగవంతుడు చెప్పును" అని మహాత్ముడనెను.



ఆల్ఫ్రెడ్ యంగు అండు కో, లిమిటెడ్. 3
(ఇంగ్లాండులో ఇంకార్పొరేటు చేయబడినది.)
తపాలపెట్ట నెం. 40, మదరాసు. 8706

"ఆర్థికవిషయములను మీరు బోధింపరా?" అని ఒకరడిగిరి.

"ఆరోగ్యవిషయములను బోధించినటులే ఆర్థికవిషయములనుగూడ బోధించెదను" అని మహాత్ముడనెను.

"అటులే మతవిషయములనుగూడ నేల బోధింపగూడదు" అని ఒకరడిగిరి.

"అన్నిమతములును సత్యములే అని మనము మొదట నంగీకరించితిమి. ఇతరుల మతాచారములను మనము సహింపజాలనిచో అంతర్జాతీయమైత్రి యెన్నిటికిని కలుగదని నాకు గట్టి నమ్మకముకలదు. ఆరోగ్యనిబంధనలుగూడ దేశమును జాతిని బట్టి భిన్నములుగా నున్నయెడల నేను వానినిగూర్చియును బోధింపగడంగెదను. అదిగాక ఆధ్యాత్మికవిషయములకు భౌతికోపమానములు సరిగాకుదరవు. ప్రకృతిభగవదధీనము. భగవంతుడు ప్రకృతికతీతుడు. నేను మీకొక గులాబీపువ్వు నియ్యదలచినచో దానిని చేతితో తీసియిచ్చెదను. దాని సుగంధమును మీరాఘ్రాణించుటయే నా అభిమతమైనచో నేను దానిని ముట్టుకొనుటయే అనవసరము. తన పరిమళమును గులాబీయే మీకు సోకునట్లు చేయగలదు. అటులనే ఆధ్యాత్మికవిషయములకుగూడ స్వయముగా పనిచేయునట్టి శక్తికలదు. ఆధ్యాత్మిక సత్యము వ్యాపించుటకు దానికి మానవుని సహాయ మనవసరము. ఆధ్యాత్మికానందము ననుభవించుటలో నేనుగూడ చేరకుండజాలను అని మీరందురు. అది నిజమైనట్టియు అమితమైనట్టియు ఆనందమేయైనచో మాటలతో పనిలేకుండనే అది వ్యాపించగలదు. ఆధ్యాత్మికవిషయములలో మనము దారి తొలగియుండవలెను. భగవంతుడే తన పనిని సాగించును. మనము కలుగజేసుకొనిన హానికూడ కలుగవచ్చును. మంచికి స్వయముగా పని చేయగలశక్తికలదు. చెరుపు విధ్వంసకమగుటచే దానికట్టి శక్తిలేదు. కావున సాధువేషము వేసుకొనినసేగాని చెరుపు ముందున కరుగజాలదు." అని మహాత్ముడనెను.

"ఏసుక్రీస్తు బోధింపలేదా? అని యొకరడిగిరి.

ఇది చాల విషమమగుప్రశ్న. ఏసుక్రీస్తునుగూర్చి నా అభిప్రాయమును మీరు వినగోరినచో బైబిలులోనున్న ప్రతి వాక్యములు సత్యమని నేను నమ్ముదును. క్రీస్తు స్వజనముమధ్యనే పనిచేసెను. నేను నెరవేర్చుటకు వచ్చితిని గాని నశింపజేయుటకు రాలేదనిగూడ క్రీస్తుచెప్పెను. పర్వతసందేశము (సెర్మను ఆఫ్ది మౌంటు) నకును పౌలుగారి లేఖలకును చాల భేదముకలదనియే నేను తలంచెదను. ఈ లేఖలలో క్రీస్తు స్వంత అనుభవమునకు సంబంధింపనట్టి పౌలుగారి వ్యాఖ్యానములు గూడ కలవు అని మహాత్ముడు నుడివెను. (ఎంగ్లయిండియా 19-1-28)

మీ జీవితమును భీమా చేసుకొనక పూర్వము ఎక్కువసౌకర్యములను నివ్వగలిగి నట్టి

ఏషియాటిక్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, బెంగుళూరు

వారిని చూడుడు.

రాబోవుబాండులలాటరి 31-1-1928 తేదీ జరుగును ప్రాస్పెక్టస్, ఏజన్సీ షరత్తులు మొదలగు పూర్తి వివరములకు ఈదిగువ విలాసములను వ్రాయుడు.

V. Rangaswamy Esq, B.A.B.L.
Secretary,
Asiatic Bldgs., Bangalore City,
Messrs. P. K. RAU & Sons.
Chief Agents for Madras Presidency.
3, Mukar Nallamuthu St., G. T. Madras.

మీర్జాపురం జమీందారుపై ఎన్నికలదావా

మీర్జాపురం రాజాగారి సాక్ష్యము

(నిన్నటితరువాయి)

నిన్నటి ఫలహారానంతరము విచారణసంఘమువారు తిరిగి సమావేశమైనపుడు వాదితరపున రామదాసు పంతులుగారు సాక్షిసింకను క్రాసుపరీక్ష చేసిరి. సాక్షి ప్రత్యుత్తరమొసగుచు మరీదు గోపయ్యగారు ఇదివర కెప్పుడైనను ఏ బోర్డులోనైనను సభ్యుడుగ నుండెనో లేదో తనకు తెలియదని నుడివిరి. కలాలీలలో అంతకంటె సమర్థులు లభించెదరేమో తాను విచారింపలేదు.

ప్ర:—పరశా రామలింగంగారా రాతనిని మీకు శిఫార్సు చేసిరా?

సా:—చేసిరి.

ప్ర—రామలింగంగారు ఎన్నికలలో మీతరపున పనిచేసినారా?

సా:—అవును. కొంతవరకు.

"మరీదు గోపన్న నాకొరకు పనిచేసెనేమో చెప్పలేను. ఎవరెవరు నాకొరకు పనిచేసిరో తనకు జ్ఞాపములేదు. ఒక్కొక్క తాలూకాలో పనిచేయుట కొకరిద్దరిని నియమించితిని. అచ్చటి ఏర్పాటుల నన్నటిని వారే చూచుకొనెదరు. నాకు బాగా తెలియదు" అని సాక్షినుడివెను.

ప్ర:—మానేజరుగ నియమించుటకు పూర్వము అర్జా కృష్ణారావు నాయుడుగారిని మీ రెరుగుదురా?

సా:—నే నెరుగుదును.

సా:—"8-2-26 న కృష్ణారావుగారిని పంపవలసినదని బెజవాడనుండి, జగన్నాథరావుగారికి తంతినిచ్చిన విషయము నిజమే. అప్పటికి జగన్నాథరావుగారితో నా కంతపరిచయముగాని స్నేహముగాని లేదు."

ప్ర:—అంత పరిచయము లేకపోయిన వా రట్టి తంతి వార్తల నంపెదరా?

సా:—అనుత్రము పరిచయము చాలునను కొంటిని.

ప్ర:—మీరా తంతివార్త నపుడంపుటకు కారణమేమి?

సా:—అప్పుడు హెడ్ గుమాస్తాగా నున్న నరసింహశాస్త్రి చాల తప్పులుచేయుచుండెను. పొరబాటుచే ఆయవ్యయ పట్టికలో 2 లక్షల నిలువజూపుటకుబదులు లోటుజూపెను. ఆవిషయము ఫిబ్రవరి 8 తేదీన నాకు దెలియవచ్చెను. అందుచే మంచి మానేజరును వెంటనే వేయవలెనని యెంచి ఆ తంతి వార్త నంపితిని.

నరసింహశాస్త్రిగారు లెక్కలలో పొరబాటు చేసెనని చెప్పుట పట్టిసాకుగాని నిజముగాదని, జూపుటకు రామదాసుగారు కొన్నిప్రశ్నల నడిగిరి. బోర్డుపర్విషనం దిదివరకే పనిచేయుచున్నవారుగూడ కొందరీ పదవికి దరఖాస్తు పెట్టిరనియు అందొక పట్టభద్రుడుగూడ గలడనియు సాక్షినుడివెను.

ప్ర:—కృష్ణారావు నాయుడుగారి అర్హత లేమి?

సా:—మెట్రిక్యులేషను చదివెను. అతను అనుభవముగలవాడనియు, బాగావ్రాయగలడని దెలియుటచే అతనినే మానేజరుగ నియమించుటకు నిశ్చయించితిని.

ప్ర:—నరసింహశాస్త్రిగారిని హెడ్‌గుమాస్తాగా నియమించినపుడు (1925 జూన్) మానేజరును నియమింపవలెనను ఉద్దేశ్యము మీకు గలుగలేదా?

సా:—చెప్పలేను.

ప్ర:—మీ రిపుడతనిని హెడ్ గుమాస్తాగా ఖాయపరిచితిరా?

సా:—హెడ్‌గుమస్తాపదవి తొలగింపబడెను. ఆపదవిపుడు మానేజరుపదవిగ మార్చబడెను.

ప్ర:—అయితే ఇపుడు హెడ్‌గుమాస్తాపదవి లేదా?

సా:—ఇప్పుడున్నది మొదటిగుమాస్తా పదవి. మొదటిగుమస్తా అనుటకు బదులు హెడ్‌గుమాస్తా అని పిలచితిని.

రామదాసు పంతులుగారు:—నేను చెప్పునదేమనగా హెడ్ గుమాస్తాపదవి అట్లేయున్నదనియు, మానేజరుపదవి క్రొత్తగా ఏర్పరుపబడెననియును.

ప్ర:—25-2-26 తేదీన నరసింహశాస్త్రిగారి జీతమును హెచ్చించితిరా?

సా:—అవును. అపుడే బోర్డుఉద్యోగులకు టైముస్కేలు ప్రవేశపెట్టబడెనని నాజ్ఞాపకము.

ప్ర:—అతను చేసిన పెద్దతప్పును కనుగొంటిమని చెప్పి న 17 రోజులకు అతనిని శిక్షించి జరిమానా వేయుటకుబదులు 80 జీతమునుండి రు 125 ల జీతముమీద నొకయుద్యోగ మొసగితిరా.

సా:—అపదవి అతని కియ్యవలసినదైనను. లేకపోతే అతని కింకొక ఉద్యోగములేదు.

ప్ర:—శిక్షించుటకు బదులు ఈవిధముగ బహూకరించుటలో అర్థమేమి?

న్యా. జాక్సనుగారు:—ఉరిదీయుటకుముందు బాగా మంచిభోజనంపెట్టుట ఎట్లో ఇది అట్లేయున్నది (నవ్వు)

ప్ర:—ఒక సంస్థనుండి ఉద్యోగుల నింకొకసంస్థకు బదిలీచేయుటకు పూర్వము ఆ సంస్థలతో సంప్రదింపవలెను గదా. అట్లే మీరు బందరు పురపాలక సంఘమువారిని కృష్ణారావు నాయుడుగారిని మీకియ్యవలసినదని అడిగితిరా.

సా—లేదు. పురపాలక సంఘాధ్యక్షుడగు జగన్నాథరావుగారే ఆతని దరఖాస్తు శిఫార్సు చేయుటచే తిరిగి పురపాలకసంఘము వారి నడుగుట అవసర మనుకొనలేదు.

సాక్షి మరికొన్ని ప్రశ్నలకు ప్రత్యుత్తర మొసగుచు, కృష్ణారావునాయుడుగారిని మేనేజరుగ నియమించినపిదప, గూడూరులో వోట్లకొరకు జరిగిన సభకు జగన్నాథరావు నాయుడుగారుగూడ వచ్చిరనియు జగన్నాథరావునాయుడుగారు బహిరంగముగ తనకొరకు ప్రచారమొనర్చుటకదియే ప్రథమ మనియు నుడివెను. మానేజరు, హెడ్ గుమాస్తాలు జిల్లాబోర్డులో తమ అట్టెండెన్సు మార్కుచేసెదరో లేదో తనకు దెలియదనియు నుడివిరి. దివి బందరు తాలూకాలలో తానుఎన్నికలప్రచార మొనర్చుచున్నపుడు కృష్ణారావునాయుడుగారు బోర్డు ఫైల్సు తీసుకొని వచ్చిరనియు దివితాలూకాలో సాలెంపాలెం యాదర కాలువనుగురించియు అవనిగడ్డలో పాఠశాల నిర్మాణమునకు ప్రదేశమును జూచుటకు సహాయ మొనర్చుటకు ఫైల్సు తీసుకొనివచ్చె ననియు నుడివిరి.

ప్ర—వీనికి, ఇంజనీరుల సహాయ మవసరముగాని మానేజరెందుకు?

సా—రికార్డు చదివి విషయమంతయు చెప్పుటకు.

ప్ర—మీతో బోర్డు ఇంజనీరుల నెవరినైన తీసుకొనిపోతిరా?

సా—లేదు.

కాజస్లూయిసుల నిర్మాణమును గురించి రామదాసు పంతులుగారడిగిన ప్రశ్నలకు సాక్షిప్రత్యుత్తర మొసగుచు, తాను కాజనుండి తిరిగి వచ్చినతరువాత, స్లూయిసుల నిర్మాణమును గురించి ఏమిజరిగెనో తనకు దెలియదనియు బందరు తాలూకాబోర్డు అధ్యక్షుడగు మందల రామస్వామిగారేమిచేసిరో తాను కనుగొనలేదనియు, బోర్డు ఇంజనీరు, ఇనుప పైపులను కాజకు పంపిన సంగతి తనకు తెలియదనియు నుడివెను.

అంత కోర్టువారాడిసమునకు లేచిరి.

నిన్నటివిచారణ

కృష్ణాజిల్లా ఎన్నికల జాసా విచారణ సంఘమువారి యెదుట నీ దినము మీర్జాపురం జమీందారుగారిని రామదాసు పంతులుగారింకను క్రాసుపరీక్ష చేసిముగించిరి. పిమ్మట మదరాసులోని కాస్మపాలిటన్ క్లబ్బు గుమాస్తా సాక్ష్యమొసగుచు 12-4-26 తేదీన మీర్జాపురం జమీందారుగారు కాస్మపాలిటన్ క్లబ్బులో బసచేసినట్లు రిజిస్టరు దాఖలుచేయ రామదాసు పంతులుగా రాతని క్రాసుపరీక్ష జేయుచు మీర్జాపురం జమీందారుగారి పేరనున్న లెఖ్ఖలను దిద్దినట్లు గుర్తులు గలవనియు పెనుక ముందునున్న తేదులతో అసంబద్ధముగనున్నదనియు జూపిరి. అంతటితో సాక్ష్యవిచారణ ముగిసెను. న్యూజెంటు గ్రాంటుగారు ప్రతివాదితరపున ఆర్గ్యుమెంటును ప్రారంభించి ఫలహారానంతరము ముగించిరి. పిమ్మట పిటిషనరు తరపున గౌ॥ రామదాసు పంతులుగారు ప్రత్యుత్తరమొసగిరి.

శ్రీ గుంటూరు అన్నదాన సమాజము

ది 14-1-28 న మహారాజ శ్రీ నల్లపనేని శేషయ్యగారు (గొర్లవారిపాలెము గుంటూరు తాలూకా) సంక్రాంతి పండుగపందర్భమున 100 మందికి మొదటి తరగతి సంతర్పణయును, మహారాజశ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారు తమ అల్లుడు కేశరాజు వెంకట్రామయ్యగారి ఆబ్దికపందర్భమున భూతతృప్తికొరకు ది 22-1-28 న 118 మందికి, 2 వ తరగతి సంతర్పణయును జరిపించిరి.

న్యాపతి హనుమంతరావు,
కార్యదర్శి.



Air Bubbles Cannot Soften Your Beard—



BUT SHAVEX DOES!

సామాన్యమైన సబ్బుతో క్షౌరము చేసుకొనిన. అందులోగాలి బుడగలు చేరుటవల్ల శుభ్రముగా వెంట్రుకలను మొదలుబట్టి నీవేయనీయరు. షేవెక్సుఅవ్విధములైన బుడగలుగా చేరకధర్మముయొక్క

NO BRUSH—NO SOAP

అందువలననే క్షౌరముచేసుకొను విధములలో కెల్ల షేవెక్సు ప్రథానస్థాన మాక్రమించినది. అదియును నాల్గవవంతు కాలములోనే చేసుకొనవీలగును చర్మమును పట్టుకుచున్నవలె మెత్తనిదిగా చేయును ముఖసౌందర్యమునకు వాడదగిన మొగడను బోలిచర్మమునకు



ప్రత్యేకముగా దుండకు వెంట్రుకల కనుగుణముగా కూడ తీసివేయును.

SHAVEX

Obtainable everywhere in two sizes—the large **costs 60 %** more than the small but **contains twice** as much.

SEND THIS COUPON FOR FREE SAMPLE.
Cut this coupon out, attach it to a piece of paper on which your name and address are written plainly and send with a three anna stamp to cover packing and postage to H. J. Foster & Co Ltd. (Dept. No 19) P O. Box No. 202. Bombay

మృదుత్వమును, సౌందర్యమును కలిగించును

Local whole sale Distributors :—ALFRED YOUNG & Co. LTD.,
(Incorporated in England)
3684 Post Box 40 MADRAS.

ఘనసారచందిని 6

శెగరోగములకును, స్త్రీల కుసుమవ్యాధులకును శ్రేష్ఠమయినది. ఎరుపు, తెలుపు, పసుపు, మొదలగు అంటు శెగరోగములను, స్త్రీలకుసంభవించు కుసుమరోగములను నిర్మూలము గావించును. సీసా రు 1-8-0

దీనికి అనుపానముకై చందిని ఆత్తరు నుపయోగించుట ముఖ్యము. చందినిఆత్తరు సీసా 1-8 రు 1-4-0 వి. పి. ఖర్చులు ప్రత్యేకము.

ప్రి.ఏ. అండుకో, ఆయుర్వేదసమాజం—పెరిదేవి, నెల్లూరుజిల్లా

గాంధి దైవజ్ఞుడు

భవిష్యత్తునుగురించిన 5 ప్రశ్నలకు బదులువ్రాయుటకు రు 1-0-0. పైప్రతిప్రశ్నకు 0-4-0 అవును. ప్రశ్నవ్రాయుకాలమును తెలుపవలెను. సర్వకార్యములయందును జయము పొందుటకు "జయవరకరజట్టి" తాయతు 1 కి రు 2-0-0. వి. పి. ఖర్చులు. 0-4-0 2598

వి. కే. శతకోపాచార్యులు, తిరుత్తణి, చిత్తూరుజిల్లా

కేంద్రశాసనసభల కార్యక్రమము

సైమనుకమిటి బహిష్కరణ తీర్మానములు

కలకత్తా, జనవరి 24:— కేంద్రశాసనసభలు సమావేశమగు కాలము సమీపింపకొలది రాజప్రతినిధిగారి ప్రసంగమును గురించి ఉపన్యసించెదరో అని సభ్యులలో ఆతురత అధికమగుచున్నది. సైమనుకమిషనుగురించియు రిజర్వు బాంకి బిల్లుగురించియు స్కీనుకమిటి నివేదికగురించియు రాజప్రతినిధి ఉపన్యాసమున ప్రస్తావన గావింపబడును. శాసనసభా సమావేశము ముగియునప్పుడు ఉభయలకమిషనువారిలో సంప్రదింప జాయింటుకమిటిని సభవారు ఎన్నికొనవలయునని ప్రభుత్వమువారు ఉపాదించెదరు. ప్రభుత్వమువారు ప్రజాభిప్రాయమునకు లొంగిపోయిన జయకరుగారి తీర్మానము ఆమోదింపబడవచ్చునని ఇంగ్లీషుమెయిలుపత్రిక ఢిల్లీవిలేఖకుడు వ్రాయుచున్నాడు.

సైమనుకమిషనుపై విశ్వాసరాహిత్య తీర్మానములు

సైమను కమిషనుపై విశ్వాసరాహిత్యమును ప్రకటించు భారతశాసన భలో ఆమోదింపబడిన తీర్మానములుడిమాండును బలపరుచు లోకనాథ ముఖర్జీగారు స్టేటుకౌన్సిలుసభలో ఫిబ్రవరి 7 వ తేది ఒకతీర్మాన ముపపాదించెదరు. రాయలకమిషను నియామకము విషయమై ఇండియామంత్రికిని ఇండియాప్రభుత్వమువారికిని జరిగిన ఉత్తరప్రత్యుత్తరములను ప్రకటింపవలయునని సర్ ఫీరోజసెత్నాగారొక తీర్మాన ముపపాదించెదరు. సైమనుకమిషనుపై అవిశ్వాసమును సూచించు నేతు గోవిందదాసుగారుకూడ ఒకతీర్మాన ముపపాదించెదరు.

రిజర్వుబాంకిబిల్లు

రిజర్వుబ్యాంకిబిల్లును పరిశీలింప సెలక్టుకమిటిని నియమింపవలయునని బి. దాసుగారొక సవరణ ఉపపాదింప నోటీసు ఇచ్చియున్నారు. (ఆ. ప్రె.)

వినాయకుని పెండ్లికి వెయ్యివిఘ్నాలు

ఇందూరు మహారాజు వివాహమునకు ఆటంకములు

బొంబాయి, జనవరి 23:— తుకాజిరావు మహారాజునకు ఇల్లరు కన్యకను వివాహము జరుగుటకు ఎన్నియో ఆటంకములేర్పడుచున్నవి. ఇందూరునందు మహారాణీలు ఇతరులు వివాహమును సమ్మతించునట్లు ప్రయత్నింప అబ్దులురషీదు కాప్తను బోరేడుగార్లు ఇండోరునకు వెళ్లియుండిరి. వీరిరువురు మహారాణీలను సందర్శించిరి. కాని మహారాణీ లిరువురు మహారాజుగారి మూడవవివాహమును అంగీకరించుటలేదు. రాష్ట్రపుమంత్రిని ఇతరప్రముఖులను వీరు సందర్శించిరి గాని ఎవ్వరు ఆవివాహమును ఆమోదించుటలేదు. ఆక్షుభ్ధుడనందున్న యశ్వంతరావు మహారాజుగారుకూడ తండ్రి వివాహమును ఆక్షేపించుచు తంతిద్వారా తనఅభిప్రాయమును పంపినట్లు తెలియుచున్నది. (ఫ్రీ ప్రెస్.)

డాక్టరు పరంజపిగారి రాజీనామా

ఇండియను డెయిలీ మెయిలుపత్రిక సూచనలు

బొంబాయి, జనవరి 24:— డాక్టరు పరంజపిగారు ఇండియామంత్రి కార్యాలయపుసభ్యత్వమునకు రాజీనామా ఇచ్చిరనువార్తను విమర్శించుచు డెయిలీ మెయిలుపత్రిక ఇట్లు వ్రాయుచున్నది:— సైమనుకమిషనును బహిష్కరింపవలయునని మితవాదులు తీర్మానించుటచే డాక్టరు పరంజపిగారు తమ ఉద్యోగమునకు రాజీనామా ఇచ్చిరను సత్యములేదు. లేక బొంగాయిప్రభుత్వ కార్యనిర్వాహకవర్గమున త్వరలో ఖాళీలు ఏర్పడుననియు ఆస్థానమున వీరు నియమింపబడుదురను వదంతియు సత్యమైనవార్తకాదు. త్వరలో సర్ టి. విజయరాఘవాచారిగారు బట్లరు కమిషను సభ్యులుగ నైనను లేక భరతపూరు సంస్థానపు దివానుగ నైనను నియమింపబడెదరనియు వారి స్థానమున పబ్లికుసర్వీసు కమిషనుసభ్యులుగ డాక్టరు పరంజపిగారు నియమింపబడెదరనియు వ్యాపించిన వదంతి కొంతవరకు సత్యమైనది. ఇదియే వారి రాజీనామాకు కారణమని ఊహించుచున్నారు. (అ. ప్రె.)

ఢిల్లీ, జనవరి 24:— సేలంనుండి వృద్ధాచలమునకు 33 మైళ్లు మీటరుగేజిలైనును నిర్మింప దక్షిణఇండియా రైల్వేకంపెనివారికి రైల్వేబోర్డువారు అనుమతియొసగిరి. (అ. ప్రె.)

ప్రసిద్ధికెక్కిన విల్సన్ క్రూడాయిలు యింజనులు

సులభమైన మెకానిజమ్. వేపరైజరులేదు త్వరలో స్టార్టగును.



యీ యింజనులు కెమిడికల్ టైపులోను, కోల్డు స్టార్టింగు టైపులోను 7 గుర్రములు హార్సు పవరుమొదలు 56 గుర్రముల హార్సు పవరుఖరకు యెల్లప్పుడున్ను స్టార్టుకాబడ్డముగా నుండును. అన్ని సామానులు చాలా బలముగాను, టెంపరు గలవిగాను వుండును. క్రూడాయిలు ఖర్చు అతిస్వల్పము. యెంత మడ్డి చమురుతోనైనను అతి తృప్తికరముగా పనిచేయును. ధరలు అతి సరసము.

మద్రాసు రాజధానికి సోలు ఏజంట్లు

యెంపైరు యింజనీరింగు కంపెనీ, 308, లింగిచెట్టివీధి, మద్రాసు.

బ్రాంచిఆఫీసు, నిడదవోలు, పడమర గోదావరిజిల్లా.

వీటియొక్క సుగుణములను గుఱించి యిదివరకే అందరికిని బాగుగా ఎల్లచోట్లయందును తెలిసియున్నది

అట్లు తెలియనివారు ఆలసింపకతక్షణమే

మా లోకామయహర కస్తూరిమాత్రలను

Regd TradreMark

తెప్పించి, ఒకదఫా వాడిన మీరు మిక్కిలి తృప్తిచెందెదరని మా నిశ్చితాభిప్రాయము. ప్రతిదినము అడుగకయే మాకు వచ్చుచున్న ప్రశంసాపత్రములే ఇందుకు ప్రబలనిదర్శనము.

ఇవి మేలైనకస్తూరి, కుంకుమపువ్వు, అపూర్వమైనఓషధులు మొదలగునవి చేర్చి, శాస్త్రోక్తముగా తయారు చేయబడినవి. తాంబూలముతో గాని, విడిగా గాని ఉపయోగించవచ్చును. పలువిధజ్వరములు, దగ్గులు, శీతలము అజీర్ణము, ప్లేగు, కడుపుబ్బరము, కడుపునొప్పి పిల్లలు పడిసెము, ప్రక్కల ఈడ్పు, అగ్నిమాంద్యము, మలబద్ధము జలహీనత మొదలగువాటికి వజ్రాయుధమువలె పనిచేయును. స్త్రీలు పసిపిల్లలకు ముపలివారు మొదలగువారికి అమృతసమానము. 250-800 మాత్రలు గల బుడ్డి 1 కి ధర రూ 0-4-0 6 పోస్టు ఖర్చు 0-4-0 జి. పోస్టుఖర్చుతో సహా రూ. 1-8-0, 12 కి రూ. 2-8-0, 25 కి రూ 5-8-0. 594

భిషగ్రత్న పాళ్యపు వెంకటాచల పండితులు, ప్రొప్రైటరు.

శ్రీసీతారాఘవవైద్యశాల, మైసూరు.

సైమను కమిషను బహిష్కారము

కొనసాగింపుడు

నిన్న (24-1-28) సాయంకాలము జార్జిటవునులో కచాలేశ్వర దేవాలయమువద్ద శ్రీయుత సి. ఎస్. గోవిందరాజ ముదలియారుగారి యధ్యక్షతను మద్రాసు కాంగ్రెసు నాయకుల బహిరంగసభ జరిగెను.

అధ్యక్షులు ప్రారంభోపన్యాసము నొసగుచు, సైమను కమిషను భారతదేశములో సంచారము చేయునపుడు దేశమంతయు నొక కురుక్షేత్రమువలె వారికి గన్పించునట్లుగా మనము చేయవలయునని నుడివిరి. ఆర్కెను హెడ్డుప్రభువు ధృతరాష్ట్రుని బోలియున్నాడు ఆంగ్లో యిండియను వార్తాపత్రికల యసత్యప్రకటనలే యాతనికి వేదవాక్యములయి యున్నవి. ఇప్పుడు బ్రిటీషు పార్లమెంటు వేసిన పందెమునకు భారతీయులు నిలువబడవలసిన సమయ మాసన్నమైనది.

శ్రీయుత భక్తవత్సలనాయుడుగారు ఉపన్యసించుచు కమిషనుకు సిగ్గువచ్చునట్లుగా మద్రాసు పౌరులు బహిష్కారమును కొనసాగించవలయు నని నుడివిరి.

పిమ్మట శ్రీయుత కె. నాగేశ్వరరావుపంతులుగారు ఉపన్యసించుచు నిట్లనిరి. మద్రాసు కాంగ్రెసు చేసినతీర్మానములలో కెల్ల జాతీయస్వాతంత్ర్యతీర్మానము ముఖ్యముగా గమనింపదగినది. బ్రిటీషు ప్రజల పరిపాలన యిక నెంతమాత్రము భరింప శక్యముగాదనియు కాబట్టి మనలను మనమే పరిపాలించుకొన నిశ్చయించినామనియు, నిష్కర్షగా మనము యీ సమావేశములో చాటితిమి. ఇట్టిస్థితిలో బ్రిటీషు పార్లమెంటు భారత రాజకీయ పక్షములన్నిటిచేతను గర్హింపబడుచున్న సైమను కమిషనును మనవద్దకు బంపుచున్నది. ప్రస్తుతకమిషనునియామకము భారతీయులస్వపరిపాలనార్హతకు ప్రత్యక్షవిరుద్ధముగా నున్నది. పూర్వకాలములో ధర్మపరిపాలనకు ఖ్యాతిగాంచిన భారతభూమిలో మరల నేడు స్వధర్మప్రతిష్ఠాపన చేయుటకు మనము దృఢసంకల్పులమైయున్నాము. ఇప్పుడు బ్రిటీషునిరంకుశవర్గమునకు తగిన ప్రత్యుత్తర మిచ్చుటకు సైమను బహిష్కారమే మనకు మార్గమయియున్నది. "దుస్సంగత్యము విడువవలయు"నను ఆర్యోక్తిని మన మిప్పుడు జ్ఞప్తికి దెచ్చుకొని యీ సైమను కమిషనును బహిష్కరించవలయును.

పిమ్మట శ్రీయుతులు ఓ కందస్వామిచెట్టి, సత్యమూర్తి, ఎం. ఎస్. సుబ్రహ్మణ్యయ్యరు, రత్నసభాపతి ముదలియారు, వి ఎల్. శాస్త్రిగార్లు ఉపన్యసించిరి. సభానంతరమున అధ్యక్షుని స్థానము ఖాలీయగుటచే శ్రీయుత బులుసు సాంబమూర్తిగారు అధ్యక్షతవహించి అంత్యోపన్యాస మొసగినపిమ్మట సభముగిసెను.

మరియొకసభ

ఆ సాయంకాలమునసే మరియొకసభ పుదుప్పేటలో పాతపోస్టాఫీసువద్ద డా॥ ఎ. లక్ష్మీపతిగారి యధ్యక్షతను జరిగెను. ప్రారంభమున డి. కొలందైగారు ఉపన్యసించిరి. బహుతక్కువ వైశాల్యముగల యింగ్లాండుదేశము తనకంటె సెన్నియోమడుంగులు వైశాల్యముగల భారతదేశముయొక్క పరిపాలనాభారమును వహించుట విచిత్రముగానున్నది.

భారతీయుల స్వపరిపాలనార్హతను విచారించుటకు నేడు బ్రిటీషుపార్లమెంటు సైమనుకమిషనును పంపుచున్నది.

మన స్వపరిపాలనార్హతను విచారించుటకు వారెవరు? వన్యమృగములనలె ఆడవులలో తాము తిరుగుచుండిన కాలములో మనము నంనాగరికులమై యుంటిమను సంగతి వారికిప్పుడు జ్ఞప్తికిరాకున్నది గాబోలు. వారు బంపుచున్న సైమనుకమిషను సిగ్గుపడవలసియున్నది. ఏ భారతీయుడును సాక్ష్యమిచ్చుటకు కమిషను యెదుటకు బోగూడదు. ఈ జిప్టుదేశీయులు మిల్నరుకమిషనుకు జూపిన యాదరణయే మనమిప్పుడు సైమను కమిషనుకు జూపవలెను. బహిష్కారము జయప్రదముగా కొనసాగుటకు మద్రాసు పౌరులెల్లరును తోడ్పడెదరు గాక అని తులందైగారు నుడివిరి.

శ్రీయుత సత్యమూర్తిగారు ఉపన్యసించిన తరువాత అధ్యక్షులు అంత్యోపన్యాసము నొసగి సభను ముగించిరి.

ఇటలీలో భూస్వాములు తమ స్వాధీనములో సుస్థభూములన్నిటిని తక్షణము సాగుచేయనిచో ప్రవాసమున కంపెదనని ముస్సోలినీగారు భయపెట్టుచున్నారు. ప్లారెన్సులో ప్రముఖుడగు ఒక భూస్వామిని అరెస్టు దేయించి విచారించుచున్నారు.

బ్రాహ్మణ బ్రాహ్మణేతర సమస్య

ఉభయపక్ష నాయకుల సమావేశము

మనసువిప్పి మాటలాడుకొనుట

బ్రాహ్మణులకును బ్రాహ్మణేతరులకున్న ద్వేషభావము తొలగించు సత్యత కుదుర్చుటకు తగు విధాన మాలోచింప గోఖలే హాలులో సోమవారము సాయంకాలము యిష్టాగోష్ఠిసభ జరిగెను. ఈ సభను 14 గురు నాయకులు ఉభయసంఘములవారు కలసి సమావేశపరచిరి. చూనంపేట జమీందారుగారు సమావేశపరచుటయందు ముఖ్యపాత్రను వహించిరి. సుమారు 50 మంది వచ్చియుండిరి. శ్రీనివాసయ్యంగారు, గౌ॥ డా॥ పి. సుబ్బరాయను, గౌ॥ ఎ రంగనాథముదల్యారు, గౌ॥ ఆరోగ్యస్వామి ముదల్యారు, కొల్లెంగోడు రాజు, సామివెంకటాచలంచెట్టి, కె. నాగేశ్వరరావు, చూనంపేట జమీందారు, పి. ఎస్. మార్తాండంపిళ్లై, సత్యమూర్తి, ముత్తయ్యముదల్యారుగారు, బషీరు అహమ్మదు, సర్ కె. వి. రెడ్డినాయుడు, డా॥ సి. నటేశముదల్యారు, టి. వి. ముద్దుకృష్ణయ్యరు, చావడి సుబ్రహ్మణ్యంపిళ్లై, సీతారామరెడ్డి, ఎ. రంగస్వామి అయ్యంగారు, ఎం. కె. ఆచార్యా: భాష్యం అయ్యంగారు, జార్జిజోసెఫ్ భో, కె. వి. ఆర్ స్వామినాయుడు, ఎ. శివరామమీనను, సి. వి. వెంకటరమణయ్యంగారు, గా. హరిసర్వోత్తమరావు మున్నగువారు గలరు. ఆహ్వానము లంపబడిన నాయకులు మరికొందరు రాజాలకబోయిరి. కొల్లెంగోడురాజాగారు అధ్యక్షులుగ ఎన్నుకొనబడిరి.

శ్రీనివాసయ్యంగారు ప్రథమమున ఉపన్యసించుచు, ఉద్యోగముల విభాగముగూర్చి దేవాలయముల ప్రవేశము గూర్చి యితరసాంఘిక విషయములందు బ్రాహ్మణులకు బ్రాహ్మణేతరులకు గల వివాదాంశములపై స్పష్టముగ ముచ్చటించిరి. హిందూమహమ్మదీయ వివాదముల గూర్చిగూడ దెలిపిరి. తాను సూచించిన ఒడంబడిక విధానము యిదివరకే ప్రకటించితి నని జెప్పిరి.

సర్ కె. వి. రెడ్డినాయుడుగారు అయ్యంగారు దెల్పిన అభిప్రాయము లన్నిటిని ప్రశంసించుచు హిందూమహమ్మదీయ సత్యతకయి వారు జేయుచున్న దేశసేవను మిగుల కొనియాడిరి. అయ్యంగారు దెలిపిన అన్ని సూచనల నంగీకరించుచు యెట్టి ఒడంబడిక స్థిరపడినను మన స్ఫూర్తిగ కొనసాగించుట కంగీకరించినందులకు సంతసము దెలిపిరి దేవాలయములందు పంచమలనుగూడ ప్రవేశింపజేయుటకు తా నంగీకరింతుననిరి.

గౌ॥ ఎ. రంగనాథం ముదల్యారు యేవిషయమైన మాట్లాడుకొనుటకు పదిమంది సమావేశమయినపుడు అంసెరు అనే కవిషయములం దేకీభవించినట్లగపడుననిరి. ఈ సభ జరిపినందుకు సంతసముదెలిపి, దీనివలన స్థిరమగు సత్యత కుదురగలదని ఆశించుచున్నాననిరి. ఒక ఉపసంఘమును నియమించి వారు కొన్ని సూచనల జేసినచో వాటిని వివిధసంఘముల నాయకులు గల వేరొక పెద్ద సంఘమువారి విచారణకు పంపవలెననిరి. జార్జిజోసపుగారు అట్టి సంఘము చిన్నదిగ నుండవలెననిరి.

అర్బుదస్వామి ఒడయారుగారు కొందరిపేర్లను సూచించిరి. వారిలో పానగలు రాజాగారి పేరు గలదు (వీరు సభకురాలేదు)

సభకురాని వారి అనుమతి బడయనిది వారిపేర్లను చేర్చవచ్చునా యని ఒకరు ప్రశ్నించిరి. అట్టివారి నీఉపసంఘములోనుండి పనిజేయ వేడుకొందుమని శ్రీనివాసయ్యంగారనిరి. అందరంగీకరించిరి. ఈ క్రిందివసభ్యులుగల ఉపసంఘ మేర్పడెను.

అధ్యక్షుడు—కొల్లెంగోడు రాజాగారు.

కార్యదర్శులు—కె. భాష్యం, పి. ఎస్. మార్తాండంపిళ్లై.

సంఘసభ్యులు— ఎస్. శ్రీనివాసయ్యంగారు, సర్ కె. వి. రెడ్డినాయుడు, డా॥ సి. నటేశను, రా॥ బి. బి. మునుస్వామినాయుడు, ఎస్. సత్యమూర్తి, ఎస్. ముత్తయ్యమొదలియారు, కె. సీతారామరెడ్డి, ఉప్పిసాహెబు, ఆర్. శ్రీనివాసను.

"నైమను సప్తక బహిష్కారము"

చెన్నపురి శాసనసభయందు దీర్ఘచర్చ

కాంగ్రెసు పక్షనాయకుని సవరణ - 64 అనుకూలురు, 28 ప్రతికూలురతో ఆమోదింపబడుట

ప్రేక్షకస్థానములు క్రిక్కిరిసియుండుట

మద్రాసు శాసనసభ నేడు ఉదయము 11-గంటలకు ఫోర్టుసెంటు జార్జియందున్న శాసనసభామంటపమునందు సమావేశమాయెను. శ్రీయుత గౌ॥ సి వి. యస్. నరసింహరాజుగారు అధ్యక్షులుగ నుండిరి.

కాంగ్రెసు తీర్మానము ననుసరించి నేడు కాంగ్రెసు సభ్యులెవరును మొదట సభకురాలేదు. ప్రశ్నోత్తరములు స్టాండింగు ఆర్డర్లు 37, (1) (2) 38, (1) (2) 39, 53, 66, 67, ఎ. బి. సి. డి. ప్యాసు కాబడినతరువాత అధ్యక్షులు టి. సి. శ్రీనివాసఅయ్యంగారి తీర్మానముమీద చర్చించవలసినదని తెలియజేయుటతోడనే కాంగ్రెసు సభ్యులందరును సభ కేగుదెంచిరి. ఈ తీర్మానములమీద జరుగుచర్చను జూచుటకై అతికుతూహలముతో ప్రేక్షకులు వచ్చియుండిరి. సుప్రసిద్ధప్రేక్షకుల స్థానమును, ప్రేక్షకుల స్థానము నిండిపోవుటయేగాక ఒకమీద నొకటి కరు నిలువబడి తీర్మాన చర్చకై నిరీక్షించుచుండిరి. కాని యెచ్చటను శబ్దమే లేదు. కమిషను బహిష్కారతీర్మానము ఆ సాంతముగను ఇట్లేయున్నది.

ఏ. బి. షెట్టిగారు టి. సి. శ్రీనివాసఅయ్యంగారిసవరణ బిల్లుమీద ప్రసంగించుచు ప్రభుత్వమువారు రాయలుకమిషను యేర్పరుచునపుడు భారతదేశ నాయకు లెవరితోను సంప్రతింపకుండగనే యేర్పరచిరి. నేడు అన్నిపక్షములకు చెందిన భారత దేశనాయకులు జిన్నాగారు మౌలానా షౌకతాలీమాలవ్యగారు మోతీలాలు నెహ్రూగారు సర్ పి. యస్. శివస్వామి అయ్యరుగారు సప్రూగారివంటి మితవాదులునుఅందరును ఏకమై కమిషనును బహిష్కరించవలసినదని చెప్పుచున్నారు.

ప్రెసిడెంటుగారు—సభ్యులు ఈసవరణమీదనే ముచ్చటించవలసినదిగాని సాధారణముగ ముచ్చటించరాదు.

ఎ. బి. షెట్టిగారు మరల ప్రసంగించుచు బర్కెనుహెడ్డు ప్రభువుగారు జయకరుగారు నుడివినట్లైనను జేయవలెను. లేక జస్టిసుపక్షమువారు ఆమోదించిన తీర్మానముప్రకారమున నైన జేసినసేగాని భారతీయులలో కొందరికైనను ఈకమిషను నందు పాల్గొనుటకు వీలులేదు

శ్రీయుత ఆర్. శ్రీనివాస అయ్యంగారు ప్రసంగించుచు, సామి వెంకటాచెలం చెట్టిగారిసవరణయందు అన్నిపార్టీల వారికిని ఆమోదించుటకు తగియున్నదనియు భారతీయులకు ఒక కమిషను భారతీయుల స్వయంనిర్ణయసిద్ధాంతమును వ్యతిరేకముగ నున్నదని అందరు గ్రహించవలసియున్నదనియు, ఆ బ్రిటిషు ప్రభుత్వమువారు భారతీయులను బహిష్కరియుటచే భారతీయులును బ్రిటిషు ప్రభుత్వముచే నియమింపబడిన కమిషను బహిష్కరించి దేశముయొక్క ఆత్మగౌరవమును నిలుపవెట్టుడని సభ్యుల హెచ్చరించిరి. టి. సి. శ్రీనివాస అయ్యంగారి సవరణను ఉపసంహరించుకొనవలసినదని ప్రార్థించిరి.

ఓటునకు బెట్టగా 44 అనుకూలురుగను 24 ప్రతికూలురుగను ఓటు చేయుటచే తీర్మానము ఆమోదింపబడెను.

రావు బహదూరు యం. కృష్ణన్ నాయరుగారు ఈతీర్మానమును ఉపపాదించిరి.

"సయిమను కమిషను విచారించు ముఖ్యవిషయములందు సెలక్టు కమిటీవారికిగూడ పూర్తి హక్కు ఇచ్చిరని ప్రభుత్వమువారు జవాబుదారిగ తెలియజేయునంతవరకు రాయలు కమిషనుకు సహాయము చేయుటకు ఈ సభవారు అంగీకరింపరు."

కృష్ణన్ నాయరుగారు ఈ తీర్మానముమీద ప్రసంగించుచు శాసనసభలయందు యేర్పరుపబడక సెలెక్టు కమిటీలకు యేవిధమైన అధికారమును లేదు. ఇంచుమించుగ వారు ఈ కమిషను యెదుట సాక్షులుగనే యుందురు. అందువలననే కమిషనును బహిష్కరించుటయే మంచిదని అన్నిపార్టీలవారును నిశ్చయించినారు. కాని నాకుమాత్రము కమిషను ఎట్టిపందర్భములోను బహిష్కరించవలెనని వ్యవహారలలో నొకడను కాను. కొన్ని సందర్భములలో నేనును నాపార్టీయును కమిషనుతో కలసి వారిలు చేయుపనికి సహాయముచేయుదుము. సెలెక్టు కమిటీలకు యెక్కువ అధికారము లియ్యవలెను. అందువలన కమిషనునందుగల సభ్యులను చాలవరకు ప్రోత్సహించగలరు. సెలక్టు కమిటీలకు కమిషనునందుగల సభ్యులతో పరిసమానముగగూర్చుని కమిషనుయెదుటకు వచ్చి సాక్ష్యము నిచ్చువారిని కమిషనరులతోపాటు విచారించుటకును, కమిషనరులు మాచు వ్రాతమూలకమగు సాక్ష్యమును ఇంకనితర వ్రాతమూలకమగు ప్రత్యక్ష రహస్యపత్రములను చూచుటకును, సాక్షులను విచారించు సమయమునందు సెలెక్టకమిటీ సభ్యులుకూడ సాక్షులను ప్రశ్న వేయుటకును, కమిషనరులతో సాక్ష్యము దాఖలా మాట్లాడి తర్కించుటకును బ్రిటిషు పార్లమెంటునకు సలహానిచ్చుటకును, అధికారమిచ్చిన యెడల కమిషనుతో కలసి సహాయము చేయవచ్చును. కమిషనరులతో సెలక్టు కమిటీ సభ్యులు కలసి సంప్రతించుటలో కమిషనరులను త్రిప్పుటకు చాల సహాయకారిగా నుండును. లేని యెడల కమిషనరుల రిపోర్టును, సెలెక్టు కమిటీ సభ్యుల రిపోర్టును వేరువేరుగా ప్రచురించబడును. ఈ రెండు రిపోర్టులను పార్లమెంటు సభ్యులకు కొంతవరకు సహాయపడును.

ఇంతేగాక ఈ తీర్మానమును ఆమోదించుటవలన బ్రిటిషు ప్రభుత్వమువారు మూర్ఖత్వము వదలుటకు ఇంకొక తరుణమివ్వబడును. మనము చేయుచున్న ఈ సలహాను వారు విని ప్రజల ఇష్టమును నెరవేర్చవలసినది.

అర్బుదస్వామి ఒడయారుగారు ఇంకొక సవరణను ఉపపాదించిరి. "ఈ సభవారు తమ అసమ్మతిని తెలుపుచు ఇంకను ఈ విధముగ సిఫార్సు చేయుచున్నారు." ఈ సవరణపై ముచ్చటించుచు ఈ కమిషనునందు భారతీయు లెవరును సభ్యులుగ లేకపోవుటచేతను ఆంగ్లేయులనే సభ్యులుగనుంచుట చేతను ఈ కమిషనును బహిష్కరించవలసియున్నది. లేనియెడల ఆమోదించవచ్చును. కనుక ప్రభుత్వమువారికి ఈ సంగతి తెలుపగలందులకై ఈ సవరణ నుపపాదించవలసివచ్చినదని చెప్పిరి.

ఓటునకు బెట్టగా తీర్మానము ఓడిపోయినది. 31 అనుకూలముగను, 59 వ్యతిరేకముగను ఓటు జేసిరి.

శ్రీ యస్. సత్యమూర్తిగారు

శ్రీ కృష్ణన్ నాయుడుగారి సవరణపై మాట్లాడుచు రాయలుకమిషను నియామకమునుగూర్చి ఇండియాకార్యదర్శి యొక్కయు, రాజప్రతినిధి యొక్కయు, ప్రసంగములును, సర్ జాను సైమనుగారిశేఖలను తిలకించినపిమ్మటను రాజ్యాంగవేత్తయు, సుప్రసిద్ధన్యాయవాదియు, ప్రజాపక్షనాయకులు నగు క్రిష్ణన్ నాయరుగారు ప్రజాశేయము లీడేరుట కేమాత్రమైన అవకాశముగలదని నమ్ముట కాధారముండునా యని ప్రశ్నించిరి. రాజ్యాంగవిధాననిర్మాణమునందు శాసనసభలనుండి నియోజింపబడు సంఘములకు ఎక్కువ అధికారములు గావలయునని ఉపపాదకులు గోరుచున్నారు. రాజప్రతినిధిగారియొక్కయు, బర్కెన్‌హెడు ప్రభువుయొక్కయు ప్రసంగముల గాంచిన ఇందలినిజము బయల్పడగలదు. ప్రభువులసభలో బర్కెన్‌హెడుప్రభువు మాట్లాడుచు పార్లమెంటు నకు ప్రత్యేక బాధ్యత యుండుగలదనియు, ఆ బాధ్యత యితరుల కెవ్వరికిని మార్చుచేయబడజాలదనియు నుడివెను. పార్లమెంటు తన బాధ్యత దీనివిషయములో వర్తింపజేయకుండ జాలదనియు వారు నుడివిరి. శాసనసభలనుండి ఏర్పరుపబడు కమిటీలనుగూర్చి ముచ్చటించుచు ఈకమిటీలు గావించెడి సూచనలు, శిఫార్సులు పార్లమెంటువారిచే విమర్శింపబడి అంగీకరింపబడవచ్చును. లేదా నిరాకరింపబడవచ్చును. అని నుడివిరి. ఒలివియరు ప్రభువుగారనేక విషయములను వాంఛించిరిగాని వానినెల్ల నుపపాదించుటకు గల ధైర్యము వారికి లేకపోయెను. ఒలివియరుగారి సూచనలనుగూర్చి బర్కెనుహెడు ప్రభువుగారొక్క పలుకైనను బలుకలేదు. రామ్సే మెక్డొనాల్డుగారు గావించిన ఉపపాదనలన్నియు ప్రభుత్వమువారిచే నిరాకరింపబడెను. మాక్డొనాల్డుగారు భారతశాసనసభ్యులను బడిపిల్లలుగ భావించెను.

ఈ కమిటీలు భారత శాసనసభకు మాత్రమే రిపోర్టు జేయనగునుగాని పార్లమెంటునకు రిపోర్టు నివేదింపజాలవని పల్కెను. రాయల్ ప్రకటనయందుగూడ కమిషనుయొక్క విధానమును నిర్మించుటయం దీకమిటీలకు ఎట్టి యధికారముగాని స్పష్టమగుచున్నది. అందుచే ఆత్మగౌరవమును సంరక్షింపగోరితిమేని ఏ విషయమును స్పష్టముగా తెలుపని కృష్ణనునాయరుగారి సవరణను నిరాకరించి కాంగ్రెసు పక్షనాయకుని సవరణ నంగీకరింపవలసినదిగ గౌ॥ సభ్యులను ప్రార్థించుచున్నాను. ఈ కమిటీలనియామకములో మార్పులుగలిగినను కాంగ్రెసు పక్షమువారి దృక్పథము తెలిసియేయున్నది. రాండు టేబిలు సమావేశమునకు తప్ప అంతకు స్వల్పముగ కాంగ్రెసువారు ఏ కమిషను గాని ఆమోదింపజాలరు. ఇతరపక్షములవారు తమ యాత్మగౌరవమునకు లోపము లేనట్లు అ

పుడు ప్రవర్తింపవచ్చును. కావున అఖిలభారత కాంగ్రెసు ముస్లిములీగు .లిబరల్ ఫెడరేషను మధ్యరాష్ట్ర శాసనసభల వారి ఉత్తమసుగుణ ఆదర్శములననుసరించి ఉపపాదన నా మోదింపలసినదిగ గోరుచున్నాను" అని పల్కిరి.

శ్రీ విశ్వనాథదాసు మహాశయోగారు తీర్మానముపై మాట్లాడుచు కమిషను బహిష్కరణము విషయమునందు సభయందలి వివిధపక్షముల కంగీకారయోగ్యముగనుండు తీర్మానమును గానించు నుద్దేశముతో శ్రీ టి. సి. శ్రీనివాసయ్యంగారి సవరణను కాంగ్రెసుపక్షమువార మగు నా మామోపించితిమని యు, భారతీయుల యాశయములకును, భారతీయుల స్వయం నిర్ణయసూత్రమునకును ప్రతికూలమగు నీకమిషను ఆత్మగౌరవము గల భారతీయుల కెంతమాత్రమును అంగీకారయోగ్యము గాజాలదనియు, కమిషనును బహిష్కరించుటకంటెను మార్గాంతరములేదనియు, సయిమను కమిషను నియామకము దేశమునందు జాతీయభావమును ప్రజ్వరిల్లజేసెననియు పల్కిరి.

డి॥ బి॥ యస్. కుమారసామి రెడ్డియారుగారు యమ్. కృష్ణన్ నాయరుగారి సవరణను బలపరచుచు కమిషను నియామకము ప్రకటింపబడిన సమయమునందు ఇంగ్లండులోను, ఇతరచోట్ల గానింపబడిన ప్రసంగములు చాలా ఆశాభంగకరముగ నుండెననియు, అందు ముఖ్యముగ భారతదేశ రాజప్రతినిధిగారొనర్చి ప్రసంగము కడు అసంతృప్తి కరముగను భారతీయుల ఆత్మగౌరవమునకు భంగకరముసై యుండెననియు, ఇటీవల బర్కెన్ హెడుప్రభువుగారు గానించిన యుపన్యాసము బ్రిటిషువారి దృక్పథ మొకింత మారినట్లు ఆశ జనింపజేయుచున్నదనియు, బర్కెన్ హెడుప్రభువు తన బాధ్యతనంతను సర్ జాను సైమను, వారి మిత్రులకు మార్పుజేసినందున సర్ సైమను గారి విషయములో మార్పు లేమైనను గానింపగలిగెదరని తలంచుట కవకాశము గలిగెననియు పల్కిరి. జాతీయాత్మగౌరవమును కాపాడువిషయములో జస్టిసుపక్షు మితరు లేరికిని తీసిపోవునదిగాదు. కాని కాంగ్రెసుపక్షమువా రంగీకరించిన శ్రీ టి.సి. శ్రీనివాసయ్యంగారి సవరణ విశదముగ లేదు. ఏదోయొక విధమున కమిషను బహిష్కరింపబడవలయునని నేను వాంఛించుచున్నాను గావున టి. సి. శ్రీనివాసయ్యంగారి సవరణ కనుకూలముగ వోటు నొసంగినవారిలో నే నొకడను. కాంగ్రెసుపక్షమువారి తీర్మానమునకును, శ్రీనివాసయ్యంగారి సవరణకు పెట్టి యంతరమును లేదు. అందుచే తీర్మానమును విస్పష్టముగ విశదమొనర్చుటకై మా పక్షమువారి సవరణనుపపాదించిరేగాని కమిషను నిర్మాణము పట్ల సంతృప్తిగలవారమైగాదు. నిజముగ నీరాయిల్ కమిషను నియామకమువలె నిటీవల నెన్నడును భారతీయ ప్రజాగ్రహమును రగల్కొల్పిన బ్రిటిషుకార్య మింకొకటి లేదు అని పల్కిరి.

పిమ్మట డి॥ బి॥ కృష్ణనునాయరుగారి సవరణ వోటుకు పెట్టబడి వీగిపోయెను. పోలు గైకొనగ 42 ప్రతికూలురు 20 అనుకూలురు 35 తటస్థులతో సవరణ ఓడింపబడెను. ముత్తయ్యముదలియారు పి. శివరావు సి. గోపాలమీనన్ గారలు అనుకూలురలో గలరు. జె ఏ. పల్లానా గొల్లపల్లి జమీందారు, ఏ. రత్నసభాపతి ముదలియారుగారలు కాంగ్రెసు సభ్యులందరితో గలసి ప్రతికూలముగ వోటుచేసిరి.

కాంగ్రెసుపక్షనాయకుని సవరణ

శ్రీ టి. సి. శ్రీనివాసయ్యంగారి సవరణ జేర్చబడిన సామి వెంకటాచలంశెట్టిగారి సవరణపై పిమ్మట వోట్లు గైకొనబడెను ప్రస్తుతము నిర్మింపబడిన విధము గరాయ కమిషను వారియందవిశ్వాసమును ప్రకటించుచు, వారితో నెట్టిసంబంధమును ఈసభవారు కలుగజేసికొనరని తెలియజేయవలసినదిగ ప్రభుత్వమునకు శిఫార్సుగావించుట) పైసవరణపై పోలుగైకొనగ 64 అనుకూలురు, 28 ప్రతికూలురు 15 తటస్థులతో హర్షధ్వనులు, అత్యుత్సాహము చెలగ ఆమోదింపబడెను.

ఉపపాదనకు ప్రతికూలముగ వోటుజేసినవారిలో ప్రభుత్వకార్యనిర్వాహకసభ్యులు, కార్యదర్శులు, ప్రధానమంత్రి డాక్టరు సుబ్బరాయన్, వి.సి. జాన్, దొరరాజ్, ప్రేమయ్య, ఆర్. శ్రీనివాసనుగారలను, నల్వురు ఐరోపియను సభ్యులును గలరు.

కాంగ్రెసుసభ్యులందరును, స్వతంత్రనామినేటెడు సభ్యులలో శ్రీ టి. సి. శ్రీనివాసయ్యంగారు ఏ. బి. శెట్టి, డాక్టరు ముత్తులక్ష్మిరెడ్డి, డి॥ బి॥ పి. కేశవపిళ్లై, నాగన్నగౌడు, పార్థసారథి అయ్యంగారు జె. కుప్పుసామి, రామనాథ గోయింకా, నేతురత్నం అయ్యరు, పి. శివరావు, యస్. ముత్తయ్యముదలియారు, డి॥ బి॥ కుమారసామిరెడ్డి, సి. గోపాలమీనన్, జె. ఏ. పల్లానా, బి రామచంద్రారెడ్డి, ఎ. రత్నసభాపతి ముదలియారు, డి॥ బి॥ యం. క్రిష్ణన్ నాయరు, డి॥ బి॥ పి. సి. యతిరాజులునాయుడు, బి. మునిసామినాయుడుగార్లు గలరు.

తటస్థులందు ద్వితీయ తృతీయామాత్యులు ఏ. రంగనాథముదలియారు, ఆరోగ్యసామి ముదలియారుగార్లును, భీమయ్య, రావుబహదూరు రావు, సుంకర వెంకయ్య (నామినేటెడు) గొల్లపల్లి జమీందారు, అబ్దుల్ హై, రామచంద్రపడయాచి, సర్ ఏ.పి. పాత్రో, పానగలు రాజా, మోయిదు సాహెబుగార్లు గలరు.

అంతట సభ్యులు ఫలాహారములకై లేచిరి.

హిందూస్థాని భీమాకంపెనీ లిమిటెడ్, డెల్లి.

చేర్మెన్:—మిస్టర్ పండిత మోతీలాల్ నెహ్రూగారు, ఎం. ఎల్. ఏ.
లోకల్ డైరక్టరు:—మిస్టర్ కె. వి. రంగస్వామి అయ్యంగారు, ఎం. ఎల్. ఏ.
మేనేజింగు డైరక్టరు:—మిస్టర్ లాలా గిరిధరలాల్ (అమృతసరము)

ఆలస్యము లేక నేడే భీమా చేసుకొనుడు

అందరి పరిస్థితులకు, ఏ వయస్సులో నుండువారికైనను, ఎట్టి అపాయస్థితులలో నైనను తగినట్టి పాలసీలను మే మిచ్చుచున్నాము.

ఆదర్శనీయమైన మా కుటుంబ స్కీము (ఎన్‌డౌమెంటు, పూర్తిజీవితము రెండును మిశ్రమైనది) మిక్కిలి లాభకరమైనట్టియు, అమోఘమైన పెట్టుబడి.

ప్రీమియముకట్నము మిక్కిలి తక్కువ — స్త్రీజీవితములుకూడ అంగీకరించబడును

ఏజంట్లు కావలెను — పద్ధతులు చాల ధారాళమైనవి

Mr. Ch. L. NARASIMHA RAO, B.COM., F.I.A.C., Chief Agent, Nizam, Mysore, Travancore, Cochin States and Coorg. 308, Lingi chetty Street, MADRAS.

Mr. P. GOVINDARAJULU, Chief Agent, for all Tamil and Malayalam Districts, Chittoor and Nellore. 143/145, Mint Street, MADRAS.

సైమనుకమిషను బహిష్కారము అంగీకరింపబడుట

టి. సి. శ్రీనివాసయ్యంగారు ప్రతిపాదించిన సవరణతో గూడిన సైమను కమిషను బహిష్కార తీర్మానము నేడు సాయంకాలము శాసనసభలో 61 అనుకూలురు 28 ప్రతికూలురతో ఆమోదింపబడెను. తటస్థులు 12, అనుకూలురలో అన్నిపక్షములవారును గలరు. క్రొత్త సభ్యులగు డి॥ బి॥ కేశవపిళ్లైగారు డా॥ ముద్దులక్ష్మిరెడ్డిగారు గలరు. మంత్రులలో డా॥ సుబ్బరాయనుగారు వోటు దీసికొను సమయమునకు సభలో లేకుండిరి. తక్కిన యిరువురు మంత్రులును తటస్థులుగ నుండిరి. సామి వెంకటాచలం చెట్టిగారు సభ్యులందరకును ఫలాహారముల నొసంగిరి. వందేమాతర ధ్వనులతో నేటికి శాసనసభ ముగిసెను.

కలకత్తాలో బహిష్కారము ఏర్పాటులు

కలకత్తా, జన 25:—సైమను కమిషను బహిష్కారము ఏర్పాటులు కడు శ్రద్ధగ జరుగుచున్నవి. కమిషనువారు బొంబాయినచ్చునపుడు బంగరాష్ట్రమంతటను హర్తాలుజరుపుటకు ప్రయత్నించుచున్నారు ప్రతి జిల్లాయందును స్థానికసంఘము లేర్పరుపబడినవి.

సుభాసుచంద్రబోసుగారు డక్కా నెడలినప్పటినుండి అచ్చట బహిష్కారోద్యమము ఎక్కువ ప్రచారమగుచున్నది. కాని మహమ్మదీయులు కొందరు విరుద్ధముగ నున్నట్లు తెలియుచున్నది. బహిష్కారమునకు ప్రతికూలముగ సభ లేమియు నింకను జరుగలేదు. కలకత్తాలో ప్రతి సాయంకాలము బహిష్కారసభలు జరుగుచున్నవి. శ్రీమతి సరోజని దేవిగారు ఉపన్యసించుచున్నందున సభల కెక్కువమంది వచ్చుచున్నారు. ఇంటింట ప్రచారముగూడ ప్రారంభింతురు. సర్ అబ్దుర్ రహీమానుగారు హర్తాలునకు ప్రతికూలముగ ప్రకటించుట కొందరు మహమ్మదీయ నాయకులకు ఆశ్చర్యము కలిగించినది. (ఆ. ప్రె.)

మైసూరు జనవరి 26:—మైసూరు మహారాజుగారి అంతరంగిక కార్యదర్శి సర్ చార్లెస్‌టాడ్‌హంటరుగారు ఇటీవల మైసూరుజిల్లాకు మహాసభకు అధ్యక్షతవహించి న్యాయవాదవృత్తిని న్యాయవాదులను తిరస్కరించుచు, కొన్ని భావములను ప్రకటించిరి. సర్ టాడ్‌హంటరుగారి ప్రకటనను ఆక్షేపించుచు మైసూరునందలి న్యాయవాదిసంఘమువా రొక తీర్మానము గావించిరి. (ఫ్రీ ప్రెసు.)

మూలశంకకు తైలము

వెల డబ్బీ 1-కి రూ. 0-12-0

మూలశంకవలన ఆసనముదగ్గర చర్మము లావుబారి క్రమముగ చిన్నచిన్న మొలలు ఏర్పడును. ఇది పైత్యకోపపు మందతవలన గలుగును. అతికాక, బడలిక విశేషకాలము ఒకచోట కూర్చుండుట, మలానరోధనవలన బహిర్దేశమునకు పోయినపుడును ఇతరసమయములందును రక్తము పడును. దీనివలన బాధపడువారు కారము, ఆవ మొదలగు పదార్థములను తగ్గించి తినుటయు, విరేచనసాధకములగు కూరగాయల తినుటయు యుక్తము. ఈతైలమును మొలలపై రాచిన బాధ వెంటనేపోయి రక్తము పడుట మానును. జులాబీమాత్రల వలన సుఖవిరేచన మగును. ఈ రెండు మందులను విడువక కొంతకాలము వాడిన మూలశంకరోగము తగ్గగలదు.

అమృతాంజనం డిపో, బొంబాయి - మదరాసు.

నాసత్యాన్వేషణము

మహాత్ముని స్వీయచరిత్ర

నాల్గవభాగము — 35 వ ప్రకరణము

గోధుమలలో పొల్లుగింజలు

టాలస్టాయి ఫారములో కొందరు బాలురు చాల దుర్వినీతులుగా నుండిరి. వారిలో కొందరు పరమదౌర్భాగ్యులగు దేశద్రిమ్మరులు గూడ నుండిరి. నాకొడుకులు మాస్టరును యితర బాలురును ప్రతిదినమును వీరితో కలియవలసి వచ్చుచుండెను. కలెనుబకుగారి కిదియిష్టముగా నుండలేదు. నాకొడుకులను వీరితో కలిపియుంచుట చాల అనుచితమని ఆయన భావించెను.

మీరు మీబిడ్డల నిట్టి దుర్మార్గులతో కలిపియుంచుట నాకేమియును నచ్చలేదు. ఈదుస్సహవాసము వలన వారుగూడ పాడుకాగలరని నాకు భయము అని కాలెనుబేకుగారొకనాడు నాకెరిగించిరి.

వీరు నాబిడ్డలు. వీరు సోమరిపోతులు అని నేనెట్లు విడదీయగలను. అందరిబాధ్యతయును నాయందే కలదు. నేను పిలచినందుననే వీరందరును వచ్చిరి. వారికి కొంతధన మిచ్చి నేను పొమ్మనినచో వారు వెంటనే జోహాన్సుబర్గుకు పోయి అచట వెనుకటివలెనే మరల దుష్కార్యపరతంత్రు లయ్యెదరు. వారిచటికి వచ్చుట నాకేమో మహోపకారమనియే యీబాలురును వీరి సంరక్షకులునుగూడ భావించుచున్నారని నేనెరుగుదును. వారిచటికి వచ్చుటవలన వారికి చాలయిబ్బందులు కలుగుచున్నమాటయును నిజమే. కాని వారిచట నుండకతప్పదు. నాబిడ్డలు వారితో కలసియుండక తప్పదు. ఇదియే నాకర్తవ్యము. ఇతరబాలురకంటె మీరు చాలయోగ్యులని నాబిడ్డలతో నేను చెప్పదగునా? అటుల చెప్పినచో వారు తప్పక చెడిపోయెదరు. ఇతరబాలురతో కలియుటవలన వారికి క్రమపద్ధతి అలవడును. మంచిచెడ్డలను క్రమముగా వారే గ్రహింపగలుగుదురు. నాకొడుకులలో నిజముగా సుగుణము లేవైన నున్నచో వారి సహవాసమువలన నవి యితరులకు గూడ పట్టుబడునని మనమేల యూహింపగూడదు. ఎదుటయినసేమి వారిచట నుండకతప్పదు. అందువలన నష్టమేమైన కలిగినచో దాని ననుభవింపక తప్పదు అని నేను దెలిపితిని.

కాలెను బేకుగారికి తృప్తికలుగలేదు గాని అందువల నాబిడ్డల కెట్టి దుర్వర్తనమును పట్టుపడలేదు. వారి కమరకు కొద్దిగానయిన అహంభావ ముండియున్నచో యితరులతో కలియుటవలన నది పూర్తిగా వదలిపోయినది.

పెద్దపిల్లలను మంచి పిల్లలను కలిపి యుంచినపుడు పెనవారు జాగ్రత్తగా కనిపెట్టి చూచుచున్నచో యెట్టి నష్టము కలుగదని యిట్టిపరీక్షలవలన నేను గ్రహింప గలిగితిని. కాని సంరక్షకులకును ఉపాధ్యాయులకును బాధ్యతమాత్రము చాల అధికమగును. (మో. క. గాంధి, ఎంగయిండియా 19-1-28)

మద్రాసు వార్తలు

ప్రజాపక్షము:— ఫెడరేటెడ్ ఇండియా పత్రికా సంపాదకులు వావిళ్ల వెంకటేశ్వర శాస్త్రిగారు నూతనముగ ఏర్పడిన ప్రజాపక్షమునందు చేరియున్నారు. (ఫ్రీ ప్రెస్)

సవరణ:— నిన్నటి ఆంధ్రపత్రిక 11-వ పేజీలో శాసనసభ సమాచారమునందు ఆంధ్ర విశ్వవిద్యాలయ సవరణబిల్లు అపోదింపబడుట అని చిన్న శీర్షిక పడినది. అది తేనట్లుగ భావించవలెను. విశ్వవిద్యాలయ సవరణబిల్లు నిన్న శాసనసభలో ప్రవేశపెట్టనే లేదు. (ఆ. ప. సం)

సైమనుబహిష్కారసభ:— 26-1-28 తేది గురువారం సాయంకాలం 6 గంటలకు పరకువాకంలో గంగాధరేశ్వర దేవాలయమున కెదురుగానున్న కృష్ణభవనంవద్దను 7-15 గంటలకు పెద్దనాయకను పేటలో శివజ్ఞానం పార్కువద్దను బహిరంగ సభలు జరుగును.

మద్రాసురాష్ట్ర నిమ్నజాతుల మహాసభ:— ఈసభ జనవరి 29 వ తేదీని మద్రాసులో శ్రీయుత ఆర్. శ్రీనివాసను ఎం. ఎల్. సి గారి యధ్యక్షతను జరుగును. శ్రీయుత ఎస్. శివరాజు ఎం. ఎల్. సి. గారు ఆహ్వానసంఘాధ్యక్షులుగా నెన్నుకోబడిరి.

మద్రాసులో మరణసంఖ్య:— 21-1-28 తేదితో అంతమగు వారములో మశూచికము 9 మందికి తగిలి ముగ్గురు మరణించిరి. కలరా ఒక్కనికి తలిగియుండెను గాని మరణము గలుగలేదు. కోలా ఆజారువల్ల 1, ఎంటెరికు జ్వరమువల్ల 4, మలేరియావల్ల 80, యితరజ్వరములవల్ల 19 మరణములు గలిగెను.

రాకపోకలు:— గత రాత్రి మద్రాసువిడిచి డా॥ సుందరరాజుగారు కర్నూలు, సి. బి కాటరిలుగారు కలకత్తా, సర్ హాజీ యిస్మాయిలు సెయితుగారు కలకత్తా, ఎఫ్. వేరుగారు వాల్తేరు వెళ్లిరి.

సి. ఎ బి. వార్మాండు (అబ్జర్వేటరీను డైరెక్టరు జనరలు) గారు నేడువచ్చిరి.

లక్ష్మి ఇన్స్యూరెన్సు కంపెనీయొక్క మద్రాసు బ్రాంచి:— లాహోరు పట్నములో స్థాపితమయి యున్న లక్ష్మి ఇన్స్యూరెన్సు కంపెనియొక్క మద్రాసు బ్రాంచి జనరలు పీటర్సు రోడ్డులో హుడరను హిందూ హోటలువద్ద 27-1-28 తేది శుక్రవారం సాయంత్రం 5-15 గంటలకు శ్రీయుత సి. వి ఎస్. నరసింహరాజు శాసనసభాధ్యక్షులు గారిచే తెరువబడును.

మద్రాసు విశ్వవిద్యాలయము:— కేంద్రప్రభుత్వముయొక్కయు రాష్ట్రీయ ప్రభుత్వము యొక్కయు ఖజానా వ్యవహారములు గూర్చి మొదటి యుపన్యాసము ముందు ప్రకటింపబడిన ప్రకారము 27-వ తేదీని గాక 28-వ తేది శనివారం సాయంత్రం 5-30 గంటలకు సెనేటుమందిరమువద్ద మద్రాసు విశ్వవిద్యాలయ అర్థశాస్త్ర పండితులగు పి. జె. థామసుగారిచే నొసగబడును.

పోలీసు అసిస్టాంటు కమిషనరుగారి మోటారు బండి దొరికినది:— పోలీసువారు కొన్ని గంటల కాలము మోటారు బండికొరకు వెదుకగా నిన్న మధ్యాహ్నము క్వీన్ మేరీస్ కాలేజివద్దనున్న శ్మశానభూమి వద్ద రోడ్డుమీద ఆ బండి విడిచిపెట్టబడియుండుట కనుగొనబడెను. మోటారు బండికి నష్టమేమియు గలుగక యెప్పటి యట్లేయున్నది. ఎవరో పెంకెతనమునకు యీ కార్యము చేసియుండవచ్చునని యూహింపబడినది ఇంతవరకును అరెస్టు కాబడలేదు.

విజ్ఞప్తి

స్వధర్మప్రకాశిని పత్రికాసంపాదకులగు మార్కండేయ శర్మగారు కృష్ణాజిల్లాయందు గుడివాడ, కైకలూరు, బెజవాడ తాలూకాలలో సంచార మొనర్చుచున్న శ్రీపరమహంస మౌనస్వాములవారికడ ఈమాఘశుద్ధపూర్ణిమవఱకు ఉందురు. కనుక యీమాఘమాస పత్రికను గూర్చియు ఇతరవిషయములను గూర్చియు మార్కండేయశర్మగారికి వ్రాసినయెడల వారిదగ్గఱనుండి సమాధానము రాజాలదని విన్నవించుకొనుచున్నాను.

మానేజరు స్వధర్మప్రకాశిని



జిల్లా విద్యాశాఖాధికారుల మహాసభ

మొన్న నుంగంబాకంలో మద్రాసు రాష్ట్రమునందలి జిల్లా విద్యాశాఖాధికారుల మహాసభ జరిగెను. ఈచాయా పటమున జిల్లా విద్యాశాఖాధికారులు, వారిమధ్య పబ్లికు ఇన్స్ట్రక్షను డైరెక్టరు ఆర్. జీ. గ్రీవుగారు ఉన్నారు. (ఫ్రె. ప్రో. బీ.)

ప్లీడరుషిప్పు పరీక్షను రద్దుజేయుట:— బి. రామచంద్రారెడ్డిగారి ప్రశ్నకు జవాబుచెప్పుచు ప్లీడరుషిప్పు పరీక్షను 1928 సంవత్సరము జులై నెలనుండియు రద్దుచేయుటకు హైకోర్టువారు నిశ్చయించి రని నేటిదినము శాసనసభలో లా మెంబరుగారు జవాబుచెప్పిరి.

సేలములో హిందూమహమ్మదీయ మనఃస్పర్ధలు

నిన్నటియుదయము సేలమునుండి వచ్చిన డా॥ వరదరాజులు నాయుడుగారిని ఫ్రీ ప్రెస్సు ప్రతినిధి సందర్శించగా, ఈయల్లరి ఒక్కమాసముక్రిందటనే పుట్టిన దనియు, యిది కుటుంబారు వీధికిమాత్రమే సంబంధించినదనియు, ఈ తగాదా యంతయును నేటిదినము ఒక కమిటీచే పరిష్కరింపబడు ననియు పట్టణమునందు మనఃస్పర్ధలు చాల తీవ్రముగా నుండుటచేత పోలీసువారు జాగ్రత్తపడుచున్నారనియు డా॥ వరదరాజులు నాయుడుగారు చెప్పిరి.

పోలీసు అసిస్టాంటుకమిషనరుగారి మోటారు బండి దొంగిలింపబడుట:— ప్రస్తుతము సెలవులో నున్న మద్రాసునగర పోలీసు అసిస్టాంటుకమిషనరగు షెఫ్ఫీల్డుగారు మొన్నరాత్రి (23-1-28) రాయపురములోనున్న తమ గృహావరణలో తమ మోటారుబండిని విడిచిపెట్టియుంచిరి. మరునాటి యుదయము లేచిచూడగా మోటారుబండి అచ్చటలేనందున వెంటనే రాయపురం పోలీసువారికి రిపోర్టుచేసిరి. పోలీసు యిన్స్పెక్టరు హాంకిన్సుగారు మోటారుబండిని వెదకి కనుగొనుటకు పోలీసువారిని నానాప్రాంతములకు పంపియున్నారు దొంగిలింపబడినది ఫోర్డు మోటారుబండి. పోలీసు రిజస్ట్రేషను నెంబరు ఎం. సి. 7804 గలిగియున్నది.

నౌకావిమానముల ప్రాచ్యేతర సంచారము

కాకినాడ, జనవరి 23:— నాలుగు నౌకావాయువిమానములు శుక్రవారం 20 వ తేది ఉదయం 11-45 గంటలకు కాకినాడ చేరినవి. 23 వ తేది ఉదయమువరకు కాకినాడ రేవు నందేయుండి ఆ తేదిన కాకినాడనుండి వైమానికులు ప్రయాణమైరి. ప్రయాణమగుటకు పూర్వము వైమానికులు నగరమంతటు విమానములపై తిరిగిరి.

రంభ, జనవరి 23:— నేటిదినము ఉదయం 10-30 గంటలకు నౌకా వాయువైమానికులు రంభచేరిరి. చిల్కాసరస్సువద్ద వారికి అన్నిసౌకర్యములను కల్లికోట రాజుగారు ఏర్పరచిరి. విమానములను చూడవచ్చినవారి సంఖ్య అత్యధికముగ నుండెను. కాకినాడలో సముద్రమునందు వలలంగరువేసి యుండుటచే అలలువల్ల విమానములు కదలుచుండెను. అందుచే వారికి నిద్ర లేకుండెను. ఉదయం 7 గంటలకు కాకినాడనుండి బయలుదేరి 300 మైళ్లు 3 గంటలలో ప్రయాణమొనర్చిరి. 27 వ తేది ఉదయం వీరు రంభనుండి కలకత్తాకు ప్రయాణమయ్యెదరు. (అ. ప్రె.)

తమిళనాడు కాంగ్రెసు సంఘమువారి

తీర్మానములు

మొన్నటిదినమున (23-1-28) జరిగిన తమిళనాడు కాంగ్రెసు కార్యనిర్వాహక సంఘసమావేశములో యీక్రింది తీర్మానములు చేయబడెను.

కాంగ్రెసు మహాసభ గావించిన సైమనుకమిషను బహిష్కారతీర్మానమును కొనసాగింపవలయుననియు, సంపూర్ణ బహిష్కారమును సూచింపని యెట్టి తీర్మానమునయినను, ప్రతిపాదించుటగాని బలపరుచుటగాని కూడదనియు కాంగ్రెసు కాన్సిలు పార్టీలోని తమిళనాడు సభ్యులను యీసంఘమువారు కోరుచున్నారు. కాంగ్రెసు మహాసభ గావించిన తీర్మానములను కొనసాగింపవలయుననియు, తమకిమ జిల్లాలలో అఖిలభారత హరతాళమును రాష్ట్రీయ హరతాళమును జరిపించవలయుననియు, కాంగ్రెసు కౌన్సిలు పార్టీ సభ్యుల నందరిని యీసంఘమువారు గోరుచున్నారు.

ఫిబ్రవరి 8 వ తేదీ నాటికండి సైమనుకమిషనుచే దర్శింపబడు ప్రతి పట్టణములోను ఆయాదినములయందు బహిష్కార హరతాళమును జయప్రదముగా జరుపు యేర్పాట్లు చేయవలయునని తాలూకా కాంగ్రెసు సంఘములను, జిల్లా కాంగ్రెసు సంఘములను, రాష్ట్రీయ కాంగ్రెసు సంఘమును యీ సంఘమువారు గోరుచున్నారు.

తమిళనాడు కాంగ్రెసు సంఘములలో గల మనఃస్పర్ధలను బోగొట్టి స్నేహభావముదయింప జేయుటకై శ్రీయుతులు శ్రీనివాసయ్యంగారు, వరదరాజులునాయుడు, కందస్వామిచెట్టి మొదలగువారలను ఒకకమిటీగా యీసంఘమువారు నియమించుచున్నారు.

పీపిల్సుపార్టీ:— ఈ పార్టికి 1928 సం॥ నకు యీక్రింది కార్యనిర్వాహక సభ్యులెన్నుకోబడిరి.

లీడరు:— గౌ॥ ఎస్. ఎం. పాష్షాగారు స్టేటుకౌన్సిలు సభ్యులు

డిప్యూటీ లీడర్లు:— పి. ఎస్. టి. శాయి బారిష్టర్లు ఖా॥ బ॥ అబ్దురు రజక్ సాహెబు ఎం. ఎల్. సి. సైదాపేట మునిసిపలు కౌన్సిలు చైర్మెన్, కె. కె. పోకరు హైకోర్టువకీలు, వి. వెంకటేశ్వరశాస్త్రులు, ఫెడరేటెడు యిండియా సంపాదకులుగార్లు

సెక్రటరీలు:— అబ్దులతీఫు ఫెరూకీసాహెబు ఎం. ఎల్. ఏ. అజదుహిందు సంపాదకులు, గరిమెళ్ల సత్యనారాయణ బి. ఏ. గార్లు.

ఈ పార్టీయొక్క ఆశయము శాంతి యుతముగునట్టియు న్యాయబద్ధమగునట్టియు అన్నిమార్గములమూలమునను భారతదేశప్రజలు రాజకీయ, సాంఘిక, ఆర్థికస్వాతంత్ర్యమును సంపాదించుట.

సైమను కమిషను బహిష్కారము

చెన్నపురి శాసనసభయందు చర్చ

ఇతర తీర్మానములపై ప్రభుత్వమువారి అపజయము

(నిన్నటి పలహారానంతరము)

ఫలహారానంతరము సభవారు సమావేశమైనపుడు గొల్లపల్లి రాజాగారు తమ తీర్మానము మీద ఉపన్యసించుచు బుడమేటి టిని ఆపుదలచేసిన అనేకవేల యెకరముల భూమి సాగుబడి కాగలదని జెప్పిరి.

లామెంబరుగారు ప్రత్యుత్తరమిచ్చుచు ఈతీర్మానము ఉన్నది ఉన్నట్లు ఆమోదించుటకు వీలు లేదనియు, ఈ తీర్మానమ్రకారము ఆచరించవలెనన్న ఇంజినీరింగు కష్టములు, ఇంకనసేక కష్టములు కలవు. ఇంతేగాక 12 సంవత్సరములక్రింద బుడమేరును ఆపుదలచేసి వ్యవసాయమునకు ఉపయోగించునట్లు చేయుటకు సర్వప్రయత్నములును సలుపబడెనుగాని అట్లుచేయుట దుర్భరమనియు, కష్టమనియు తెలిసికొనుటచే అవి మానివేయబడినవి. కాని ఈవిషయమై మరల ఇంజనీయరులోను తదితరులతోను ఈవిషయమై మరల హెచ్చరించి తగుప్రయత్నము సలుపుట ప్రయత్నముపలిపెద మని వాగ్దానము చేయుచున్నారు గావున ఈ తీర్మానమును ఉపసంహరించుకొనవలె నదని ఉపాదకులకు హెచ్చరించిరి. కాని గొల్లపల్లి రాజాగారు ఓటుకు పెట్టవలసిన దని కోరగా 19 సభ్యులు తీర్మానమున కనుకూలముగను 13 ప్రతికూలురుగను ఓటుచేసిరి. తీర్మానము నెగ్గెను.

స్త్రీలగృహము మైలాపూరు

డా॥ ముత్తులక్ష్మి అమ్మాళ్ గారు ఈ క్రిందితీర్మానమును ఉపపాదించిరి. దేశీయ ఆచారములననుసరించి మైలాపూరు నందున్న స్త్రీల గృహమునందు రాష్ట్రమందు గల యౌవనవంతులగు బీద స్త్రీలకును అనాథలకు తమంతతాము జీవించగలిగినట్టి విద్య నేర్పబడుచున్నది. కాన పదరు గృహమునకు ప్రత్యేకముగ ఉదారమగు గ్రాంటును ప్రసాదించవలసిన దని ప్రభుత్వమువారిని ఈ సభవారు కోరుచున్నారు.

ఈ గృహమునం దనేకులకు ఉచితముగ విద్య నేర్పబడుచున్నదనియు, ఇందు చేతపని నూలువడుకుట మొదలగు చేతిపనులు విస్తారముగ నేర్పుటచేత విద్యార్థులు స్వతంత్రముగజీవించుటకు చాల అవకాశము కలదనియు, ఇందున్న విద్యార్థులేకాక ప్రక్కలనున్న స్త్రీలు గూడ వచ్చి విద్య నేర్చికొని వృద్ధియగుచున్నారనియు జెప్పిరి. ఇట్టి మహాత్కార్యమును అభివృద్ధి జేయుటకై మద్రాసు కార్పరేషనువారు రు. 1500 ఇచ్చిరనియు, ప్రభుత్వమువారును స్త్రీ విద్యాభివృద్ధికై ఉదారమగు గ్రాంటును దయచేయించి కృతకృత్యులగుదురు గాక అని నుడివిరి.

శ్రీయుత ఎ. బి. పెట్టిగారు పై తీర్మానమును బలపర్చుచు శ్రీమతి ముత్తులక్ష్మి అమ్మాళ్ గారు జెప్పినవిషయము లన్నియు సత్యమనిరి. స్త్రీలగృహము చాలమంది స్త్రీలకు ఉపయోగముగ నుండుటచే ప్రభుత్వమువారు తప్పక సహాయము జేయవలసియుండు ననిరి.

డా॥ పి. సుబ్బరాయనుగారు ప్రసంగించుచు ప్రభుత్వమువారు పరిశ్రమలను నేర్పునట్టిపాఠశాలలకు గ్రాంటులను ప్రభుత్వమువారు ఇచ్చుచున్నారు. అంతకంటె అధికముగను నూతనముగను ప్రభుత్వమువారు ఇవ్వజాలరని తెలుపుచు ప్రభుత్వమువారి సహాయము తప్పక కావలెనని ముత్తులక్ష్మి అమ్మాళ్ గారి ఉద్దేశ్యమే అయినచో డైరెక్టరు ఆఫ్ పబ్లికు ఇన్స్ట్రక్షను గారికి ఒక దరఖాస్తుపెట్టుకొనిన లాభ ముండునని జెప్పిరి.

జె. యె. సలడానాగారు పై తీర్మానమును బలపర్చుచు ఈ గృహము బోర్డింగు హౌసుక్రింద వచ్చునుగాన ప్రభుత్వమువారు తప్పక సహాయముచేయవలె ననిరి. శ్రీమతి డా॥ ముత్తులక్ష్మి అమ్మాళు గారు ప్రత్యుత్తరమిచ్చుచు స్త్రీ విద్య ముఖ్యమైన దగుటచేతను వారలను వృద్ధి జేయుటకై నెలకొల్పబడిన ఈ గృహమునకు ప్రత్యేకముగ గ్రాంటునివ్వవలసినదనియు, ఇట్టి గృహములకు బొంబాయి కలకత్తా మొదలగు ఇతరరాష్ట్రములయందు ధనసహాయము చేయుచుండ చెన్నరాష్ట్రమువారు మాత్రము యెందువల్ల అట్లుచేయకూడదో తమకు బోధపడుటలేదనిరి.

డా॥ పి. సుబ్బరాయనుగారు మరల సమాధానము నొసంగుచు తమకు స్త్రీవిద్యయం దెక్కువ అభిమానమే యున్నదనిరి. కాని అట్టి పాఠశాలను ప్రభుత్వమువారు అంగీకరించనిడి గ్రాంటు నిచ్చుటకు వీలు లేదు. కనుక ముందు పాఠశాలను రిక్గైజు చేయవలసినదని డైరెక్టరుగారికి ఒక అర్జీ నివ్రాసి పాఠశాలను రికగ్నైజు చేయించవలెను. అట్లు అయినపిదప గ్రాంటునకు దరఖాస్తుపెట్టిన గ్రాంటు ఇవ్వబడును గాన తీర్మానమును ఇంతటితో విరమించుట మంచినదని. కాని ముత్తులక్ష్మి అమ్మాళు గారు ఓటునకు పెట్టవలసినదని కోరగా తీర్మానమునకు 44 గురు అనుకూలముగను, 16 గురు ప్రతికూలముగను ఓటుజేసిరి. తీర్మానము నెగ్గెను.

దత్తమండలములయందు బాటలు

బల్లారి, కడప, అనంతపురము, కర్నూలు జిల్లాలయందు రెండవతరగతి బాటలను వేయించుటకును, మరమత్తుచేయించి కాపాడుటకును జిల్లాబోర్డువారు ఖర్చుపెటుటకు నియమించినమొత్తమునకు సమానముగ ప్రభుత్వమువారు గ్రాంటునియ్యవలసినదని ప్రభుత్వమువారికి ఈ సభవారు సిఫారసుచేయుచున్నారు.

శ్రీయుత నంజప్పగారు పై తీర్మానమును ఉపపాదించుచు చెన్నరాష్ట్రమందున్న ఇతర జిల్లాలో కల్ల ఈ జిల్లాలు ఆర్థికస్థితి కడు హీనముగనున్నదని కనుపర్చి ఇట్టి జిల్లాలయందున్న జిల్లాబోర్డులు కష్టముమీద పని నెగ్గించుచున్న సందర్భమున తమకు గల ధనముతో అధికముగ బాటలను వేయించుటకు గాని ఉన్నవానిని పరిగ కాపాడుటకు అవకాశములేదు కనుక ప్రభుత్వమువారు అధికముగ గ్రాంటును ఇందు నిమిత్తము ఇయ్యవలసినదని తెలిపిరి.

శ్రీయుత పి. శివరావుగారు పై తీర్మానమును బలపర్చుచు ఈ జిల్లాలు రాజధానియందుగల జిల్లాలలోకల్ల బీదవగుటచే ప్రభుత్వమువారు పూర్వము ప్రత్యేకముగ ఈ జిల్లాకు బాటలనిమిత్తము అధికముగ గ్రాంటులనిచ్చుచుండెడివారు. కాని దురదృష్టవశాత్తు ఫైనాన్సియలు కమిటీవారు విచారణ తదుపరి ఈ ప్రత్యేక సదుపాయములు తీసివేసిరి. అందువల్ల బాటలు చాల పాడగుచుండుటచే ప్రభుత్వమువారు మరల సదరు ప్రత్యేకగ్రాంటులను ఇప్పించవలసినదని జెప్పిరి.

డా॥ పి. సుబ్బరాయనుగారు ప్రభుత్వము తరపున జవాబు జెప్పుచు ఇందుకొరకై ప్రభుత్వమువారు ప్రత్యేకముగ నొక ఉపసంఘము నేర్పరచిరనియు, ఆ ఉపసంఘముయొక్క సలహా నింక ప్రభుత్వమువారియొద్ద రాలేదనియు జెప్పి అని వచ్చిన తదుపరి ఈ జిల్లాలయందుగల బాటల నభివృద్ధిజేయుటకు అన్నివిధముల సహాయము జేయుదురని అభయహస్తము నిచ్చిరి. ఇందువలన తీర్మానము ఉపసంహరించుకొనబడెను

ఈ తీర్మానము అయినవెంటనే గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారు కౌన్సిలుసభలోనికి వచ్చియుండిరి. ప్రెసిడెంటుగారు పేరుబెట్టి బిలిచి లేరని జెప్పబోవుచుండగనే "ఇచ్చటనేగలను" అని జవాబు జెప్పగ సభివారందరును ఆహ్లాదము నొందిరి.

సైమను కమిషను బహిష్కారము

శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు క్రింది తీర్మానము నుపపాదించిరి:—"స్టాట్యూటరీ రాయల్ కమిషను నియామకమునకై ఈ సభవారి విచారమును రాజప్రతినిధిగారికిని, చక్రవర్తిగారికిని, వారి ప్రభుత్వమునకును తెలియజేయవలసినదనియు, ప్రస్తుతము నియమింపబడిన కమిషను రద్దుజేసి భారతదేశమునం దుండెడి అన్నిశాసనసభలయందలి ప్రజాప్రతినిధి సభ్యులచే ఎన్నుకొనబడిన ప్రతినిధులతో నేర్పరుపబడు రౌండు టేబిలు సమావేశమును స్థాపింపవలెనని చక్రవర్తిగారికి సలహా నొసంగవలసినదనియు ఈ ప్రభుత్వమువారికి సభవారు శిఫార్సుగావించుచున్నారు.

హరిసర్వోత్తమరావుగారు పై తీర్మానమును ఉపపాదించుచు ఇట్లు ఉపన్యసించిరి. "స్వరాజ్యము నా జన్మహక్కు" అని లోకమాన్య బాలగంగాధరతిలకుగారు నుడివిరి. ఆశబ్దమే నేడు భారతవర్షమునం దంతటను ప్రతిధ్వనించుచున్నది. అట్టి హక్కునే బ్రిటిషు ప్రభుత్వమువారికిని, ఆంగ్లేయులకును మరల తెలుపుటకే నిచ్చటికి వచ్చియుంటిని. ప్రపంచకచారిత్రమునందు ఇదియొక నూతనవిషయముకాదు. ఐరోపామహాసంగ్రామమువల్ల స్వయంనిర్ణయపు హక్కు ప్రతివానికిని కలదను ఉత్కృష్ట సూత్రమును పాశ్చాత్యులు, స్థిరపరచియున్నారు. ఎంత చిన్నదేశమైనను ఆదేశానుగుణ్యముగ నుండునట్టి రాజ్యాంగవిధానమును యేర్పరచుకొనునట్టి హక్కు ఆదేశమునకే కలదుగాని అన్యులకు లేదని చాటిరి. ప్రపంచమం దేదేశముగాని అన్యదేశముయొక్క రాజ్యాంగవిధానమును యేర్పరచెనని వినికని యుండలేదు. పోలెండు దేశములేమి, జుగిస్లావియను లేమి, ఇంక తదితర చిన్నదేశములన్నియు యుద్ధానంతరము తమ రాజ్యాంగవిధానమును తామే స్థిరపర్చుకున్నవి. బ్రిటిషు సామ్రాజ్యములోనున్న ఐర్లాండు కెనడా ఆస్ట్రేలియా దేశములును తమ స్వరాజ్య విధానమును తామే స్థిరపర్చునని బ్రిటిషు ప్రభుత్వముయొక్క సమ్మతికి పంపగా దానిని వారామోదించిరి. ఆదేశములతోపాటిదికాదా హిందూదేశము. ఆస్ట్రేలియా మొదలగు దేశములవలెనే ఈ దేశమునకును స్వయంనిర్ణయ సిద్ధాంతము నేల నిరాకరింపవలెను, పండితి మోతీలాల్ నెహ్రూగారు ఎసెంబ్లీయందు అన్నిపార్టీలవారిచేతను ఆమోదించి రెండుపరియాయములు దేశమునందుగల్గిలోపములను తొలగజేయుటకై రౌండుటేబిలు కాన్ఫరెన్సును సమావేశపర్చవలసిన దిగ కోరినప్పుడు నిరాకరించిరి. ఐరోపామహాసంగ్రామానంతరము స్వరాజ్యము నిచ్చెదమా? స్వరాజ్యమని చ్చెదమని ద్వంద్వప్రభుత్వమునిచ్చిరి. తరువాత రెండుపరియాయములు మోతీలాల్ నెహ్రూగారు ఎసెంబ్లీయందు ఉపపాదించి ప్యానుకాబడిన తీర్మానములను దిగద్రోసి హిందూదేశమునుగూర్చి యేమియు తెలియని 7 గురు ఆంగ్లేయులు గల కమిషనును పంపిరి.

జి. హరిసర్వోత్తమరావు

బర్కెన్ హెడుప్రభువు భారతీయులకు హితమొనర్చు నుద్దేశముగలవాడైనచో భారతశాసనసభవారుకోరినట్లు రౌండు టేబిలు సమావేశమున కంగీకరించియుండవచ్చును. భారతశాసనసభవారిని రాజ్యాంగవిధానమును తయారుజేయవలసినదిగ గోరి అవిధానమును పార్లమెంటువారియెదుట ప్రవేశపెట్టియుండవచ్చును. అట్టిపద్ధతి ఈ దేశమునకును, బ్రిటిషుపార్లమెంటునకును తనకును (బర్కెన్ హెడ్డుప్రభువునకును) ప్రతిష్ఠకు లోపములేకుండ నుండెడిది. కాని దురదృష్టవశమున బర్కెన్ హెడ్డు ప్రభువు గొప్పసామ్రాజ్యవాది ఈ సామ్రాజ్యతత్వదృష్టిప్రపంచమందంతటను త్వరలో మారిపోగలసూచనలు గన్పించుచున్నవి. భారతీయులు తమరాజ్యాంగవిధానమును నిర్ణయించుకొనజాలురని బర్కెన్ హెడుప్రభు వెరుంగను. అదుచే వారీవిషయములో అసమర్థులని వాదించుటలేదు. భారతీయులు తమవిభేదములను సమయజేసికొనజాలరనుదుష్టవాదనను సాగగొనివచ్చుచున్నారు ఈప్రపంచమం దేదేశముగాని ఏమాత్రము భిన్నాభిప్రాయములు, విభేదములు, పోరాటములు లేక తమ రాజ్యాంగ విధానమును తయారుజేసిన దేశమొక్కటియైన గలదాయని బర్కెన్ హెడు ప్రభువును, వారితరగతి జెందినవారిని ప్రశ్నించుచున్నాను. ఆస్ట్రేలియాయందును, రాజ్యాంగవిధానముల తయారుజేసికొనిన తదితరదేశములందును తీవ్రమగువాద ప్రతివాదములు, పోరాటములు, రక్తప్రవాహములు లేక యుండెనా? బ్రిటనుదేశమైనను శాంతముగ తనరాజ్యాంగవిధానమును నిర్ణయించుకొనెనా? స్వల్పభిన్నాభిప్రాయము లుండినను బర్కెన్ హెడు ప్రభువు గావించిన యీ కమిషను నియామకము భారతీయులెల్లరయొక్క ఖండనకు గురియైనది. నేను పరాధీనజాతికి జెందియున్నను, బ్రిటిషుప్రభుత్వమిపుడు నన్ను నులిమివేయశక్తిగలిగియున్నను ఈ కమిషను నియామకమువలన ప్రపంచరాజకీయములకు గొప్ప అన్యాయము గలుగజేయుచున్నారని బ్రిటిషువారిని మందలింపుచున్నాను. ఏమనగా భారతదేశము వివిధజాతులు, వివిధమతములు, వివిధాశయములు, గలిగి ఒకప్రత్యేకమగు ప్రపంచముగ నిర్మితమైయున్నది. అందుచే బ్రిటిషువా రేవిధానముచేనైనను ఇట్టిభారతజాతియొక్క స్వయం నిర్ణయ హక్కు నణగద్రొక్కిన ప్రపంచమందలి స్వయంనిర్ణయాధికారమునే అణచివేయువారగుచున్నారని హెచ్చరిక గావించుచున్నాను. గాంధి మహాత్ముడు దేశమునకు నాయకత్వము వహించిన నాటనుండియు ఏ దేశమునగాని, కనివిని యెరుంగని విధమున భారతీయులలో వివిధసంఘములకును సంక్షోభము గుదుర్చుటకు భగీరథ ప్రయత్నములు జరిగియుండలేదా? బ్రిటిషువారి ప్రతికూల ప్రయత్నములను లెక్కజేయక స్వపరిపాలనకై, వివిధ సంఘటకమత్యమునకై హృదయపూర్వకముగ కృషి సలిపియుండలేదా? ప్రపంచచరిత్రను బాగుగ పఠించినచో ఇంత యల్పకాలములో ముప్పదిమూడుకోట్ల ప్రజలయం దైకమత్యము సమకూర్చుటకై ఇంతటి దృఢసంకల్పము, ఇట్టి ఆనల్పత్యాగమెచ్చటను జరుపబడి యుండలేదని తెలిసికొనజాలుదురు. ఇతరదేశములతో పోల్చిచూచిన పక్షమున నాన దేశమందలి విభేదములు, కక్షలొక లెక్కలోనికి రావు. అట్టిస్థితిలో బర్కెన్ హెడుప్రభు ఇట్టి ప్రసంగమును గావించుటయుక్తముగ భావించెను. న్యాయబుద్ధిగల ఆంగ్లేయులు తమ హృదయములందైనను భారతీయుల స్థితి సక్రమమని తలంపకపోరు అని పల్కిరి.

శ్రీ బషీరు అహమ్మదుగారు:— శ్రీ హరిసర్వోత్తమరావుగారి తీర్మానమును బలపరచుచు భారతదేశమందితరపక్షములవా రేయేకారణములచే నీ కమిషనును బహిష్కరించుచున్నను. కాంగ్రెసు వారి యభిప్రాయము విస్పష్టముగను విశదముగనున్నదని పల్కిరి. ఈ కమిషను నియామకమునకై ఈ తరుణమును తలపెట్టుట ఆత్మగౌరవము గాని, మాన

సంరక్షణాభిలాషగలయెట్టి దేశమైనను అతిదుష్టమగు నీ పరిభవమును సహించి యూరుకొనజాలదు. ఈ కమిషను నియామకము కొంతకాలము నిలపియుంచబడుట అసాధ్యమగు పనిగాదు. కాని హిందూమహమ్మదీయులందు వైమనస్యములు జనించి, పరస్పర పోరాటములందు నిమగ్నులైయుండు సమయమును గనిపెట్టి ఈ కమిషను నీదేశమున కంపుట యుక్తియుక్తమని పార్లమెంటువారు తలంచిరి.

పిరికివా రెవరు?

పార్లమెంటువారీ విధమగు పన్నుగడ బన్నుటకు కారణమేమి? కేవలము పిరికివారు గావున హిందూమహమ్మదీయులైకమత్యము గలవారై యుండినపుడు పార్లమెంటువా రిట్టి పని జేయ సాహసించిరా? హిందూమహమ్మదీయులు అన్యోన్యాంతఃకలహములలో నిమగ్నులై యుండు తఱి కమిషను భారతదేశమున కంపబడినవారి ఎదుట సాక్ష్యము సంగుటకు పరతంత్రులు కొందరు కొన్ని యుపగ్రహములు తయారుగ నుండునని వారూహించిరి. భారతీయు లొకరితో నొకరు కలహించుచుండుచు గావున స్వరాజ్యమున కనర్హులని ప్రకటింపగలమని యూహించిరి. కాని భగవదనుగ్రహమువలన మిత్రవాయువు యొక్కయు జస్టిసుపక్షమువారి యొక్కయు సహకారబుద్ధివలన దేశ మంతయు ఏకీభవించి ప్రభుత్వమును పతిఘటించుచున్నది. (వినుచువినుడు) ఈ కమిషను దేశమంతటికిని సంబంధించినదేగాని ఏయొక్క సంఘమునకో వర్తించునట్టిదిగాదు. అందుచే ఈ బహిష్కరణము జాతీయోద్యమము గాని సాంఘికము గాదని మనవి జేయుచున్నాను. ఈదేశమునందు హిందువు లధికసంఖ్యాకులుగను మహమ్మదీయు లల్పసంఖ్యాకులుగ నుండవచ్చును. కాని మహమ్మదీయులు అధికసంఖ్యాకులగు హిందువుల బోనాడి తమకు హక్కులను సంపాదించుకొనజాలుదురా? బ్రిటిషుప్రభుత్వ మెన్నడైనను అధికసంఖ్యాకులగు హిందువుల నుపేక్షించి అల్పసంఖ్యాకులకు హక్కు లొసంగెనా? ఎన్నటికిని జరుగలేదు. అల్పసంఖ్యాకు లధికసంఖ్యాకులతో జేరి విదేశీయ ప్రభుత్వము నెదుర్కొనవలెను. జాతీయాశయముల సాధింపవలెననిన సర్వసంఘములును గలసి పనిజేయవలసి యున్నది. ఈ కమిషనుతో సహకారము సలుపుటవలన తమకు లాభము గలుగుననియు బహిష్కరించుటచే నష్టము ప్రాప్తించుననియు భ్రమించు మహమ్మదీయ సోదరు లెంతెత్త్వరలో నా భ్రమను విడిన నంతమంచిది.

కమిషనుతో సహకారము గావింపుడని కోరు మహమ్మదీయులైనను ప్రభుత్వోద్యోగములందు పనిచేసినవారును బిరుదావళులను పెన్షనుల ననుభవించువారేగాని ఇతరు లధికముగ లేరు. మహమ్మదీయులు కాంగ్రెసునకు దూరముగ తొలగి యున్నంతకాలమును ఏవియో కొలదిమందికి వేతనములతో నుద్యోగములు లభించుట తప్ప సిపాయిలు పోలీసు డిఫేదారులు మొదలగు నుద్యోగములందు కొందరు మహమ్మదీయులను నింపుట తప్ప వేరెట్టి లాభమును బడయలేదు. మహమ్మదీయులు కాంగ్రెసులో జేరి దేశ స్వాతంత్ర్యమునకై పోరాడినపుడే మహమ్మదీయులకు ఉన్నతోద్యోగములయినను లభించినని. సర్ మహమ్మదు షఫీగారు ప్రభుత్వముతో తీవ్రముగ పోరాడినవారు అని పల్కిరి. ఇంతలో సమయము ముగియుటవలన అంతటితో గౌ॥ సభ్యుడు ప్రసంగమును ముగించెను.

"కమిషనుతో సంబంధములేదు"

శ్రీ సామివెంకటాచలం చెట్టిగారు: హరిసర్వోత్తమరావుగారి తీర్మానమున కీక్రింద నుదహరించిన సవరణ నుపపాదించిరి.

రాయల్ కమిషను పట్ల ఈశాసన సభవారి కెట్టి విశ్వాసమును లేదనియు, సదరు కమిషనుతో నెట్టి సంబంధము గలుగజేసికొనజాలదనియు రాజప్రతినిధిగారికిని, చక్రవర్తిగారి ప్రభుత్వమునకును తెలుపవలసిన దని విజ్ఞప్తిపూర్వకముగ ఈసభవారు ప్రభుత్వమువారికి శిఫార్సుగావించు చున్నారు.

శ్రీ సామివెంకటాచలం చెట్టిగారు పైసవరణ నుపపాదించుచు కాంగ్రెసుపక్షము తరపున తాము నాడా విషయముపై మాటాడుచున్నను సభయందలి ఐరోపియను సంఘసభ్యులును నిమ్నజాతులకు జెందినవారమని తలంచు సభ్యులును తప్ప సభయందలి తక్కిన ప్రధానపక్షము లన్నిటియొక్క అభిప్రాయమునుగూడ తాము తెలుపజాలినందులకు సంతోషించుచున్నామనిరి. భారతవర్షమందలి వివిధరాజకీయపక్షసమ్మేళనము జాతీయైకమత్యము. అధికారగర్వముగల వారి అవివేకమగు కార్యములవల్లనే సంభవించుచుండుట భారతదేశచరిత్ర యందు ప్రసిద్ధవిషయమై యున్నది. తా నుద్దేశింపకుండినను కర్జను ప్రభువుగారివలన ఈదేశమందు జాతీయభావము వికసించుట గలిగెను. మరల అమృతసర ఘోరకృత్యములు జలియన్‌వాలాబాగు పాత్యలవలన దేశమందు జాతీయభావ ముత్పన్నమై, నిదివిగ దేశమునం దెల్లెడల వ్యాపించెను. నేటికిని బర్కెన్‌హెడు ప్రభువు పార్లమెంటునందు ప్రభువుల సభయం దొసంగిన అతిశయ ప్రసంగమే భారతదేశమందలి నానాపక్షసమ్మేళనమునకు కారణమైనది. ఈదేశమందున్న సాంఘిక రాజకీయ విభేదములు బ్రిటిషుప్రభుత్వ మవకాశముగ గయికొన దలచెను కాని బర్కెన్‌హెడు ప్రభువు ప్రసంగము దేశము నంతను ప్రజ్వరిల్లజేసి ఏకముఖముగ నొనర్చెను. దేశక్షేమము నాశించువారెల్లరును దేశమం దిపుడు నెలకొనియున్న వివిధపక్ష సమ్మేళనముయొక్క ప్రాధాన్యమును గమనింపవలె నని కోరుచున్నాను. వివరములందు మనలో మనకల్పభేదము లుండవచ్చును. భారతీయులయొక్క హక్కులు భారతీయులచేతనే తప్ప విదేశీయులచేత సంరక్షింపబడిన విషయమింతవరకును ఎచ్చట నెరుంగము. నేను రాబోవు రాయలకమిషనైననుయీ సామాన్యసూత్రమునకు భిన్నముగ నుండునని నమ్మజాలను. బర్కెన్‌హెడ్డుప్రభువు ప్రసంగమును గాంచిన భారతీయుల నిజాశయములను కనుగొని వారిని సంతృప్తిపరుపవలెనను భావమున కెందును అవకాశమే లేదు. భారతప్రభుత్వచట్టము నిబంధనల ననుసరించి పార్లమెంటువారు సాక్ష్యమును గైకొనవలెనంచి నచో వారిదేశమునం దుండియే దానిని బడసియుండెడివారు. ఈదేశమున కింతదూర మరుదెంచి సాక్ష్యమును ప్రాపుచేయవలసిన యవసరమే లేదు. భారతరాజ్యాంగవిధానమును నిర్మించుటకు భారతీయులకుతప్ప ఇతరులెవరికిని హక్కులేదని కాంగ్రెసుపక్షమువారమగు మేము వాదించుచున్నాము. విభేదములు లేని దేశము ప్రపంచమం దెచటనైన గలదా? ఈవిషయములో భారతవర్షమును ఇంగ్లండుతో పోల్చుట అసమంజసము. ఏమనిన భారతదేశముతో పోల్చినచో ఇంగ్లండుయొక్క వైశాల్యముగాని, జనసంఖ్య గాని ఎంతయుండును? చిన్నమడుగునం దలలు లేవు గావున సముద్రమునందును తరంగము లుండరాదని వాదించిన నెట్లుండునో ఈవాదనము అటులే యుండును. భారతదేశము వివిధమతములు, సంఘములు గల 33 కోట్ల జనసంఖ్యతో మహాసముద్రమువంటిది. ఈదృష్టితో బరికించిన ప్రపంచమం దనేకదేశములకంటెను భారతవర్షము చాల అభివృద్ధిగల దేశమని చెప్పవలెను.

బ్రిటిషు పరిపాలనకు పిమ్మట తప్ప నీదేశమం దెన్నడు గాని మతము రాజకీయములకు ప్రతిబంధకముగ నుండినది లేదు. నేటికి హిందూమహమ్మదీయనాయకు లొండొరులతో నేకీభవించి రాయలుకమిషనును ఖండించుచుండుట చూచుచున్నాము. సర్ అబ్దుల్ రహీముగారికంటెను ముస్లిముసంఘపక్షపాతి వేకొకరిని బేర్కొనజాలను. అట్టి అబ్దుల్ రహీముగారు గూడ హిందువులతో గలసి కమిషను బహిష్కారమును ప్రబోధించుచున్నారు. అందుచే మతసాంఘికవిషయములను సాకుబెట్టి బ్రిటిషువారు తమపరిపాలనను శాశ్వతమొనర్చుటకై ప్రయత్నించుచున్నారని చెప్పుట కెన్నియో ప్రజలాధారములు గలవు.

నిమ్నజాతులకు జెందినవారమని తలంచుసభ్యులు తమ దేశసోదరులకంటె పరప్రభుత్వమునుండి తమ హక్కులను సంపాదింతుమని తలంచుట ప్రమాదము. భారతీయులు స్వయంనిర్ణయాధికారమును వాంఛించుచున్నారనిన నిమ్నజాతులవారును అట్టి రాజ్యాంగవిధాననిర్మాణమందు ఎక్కుడుపాత్రకార్యములు, హక్కులు నుండగలవు. రెంటిలో నే పద్ధతి సురక్షితము, ఆత్మగౌరవకర మైనది? విదేశీయపరిపాలన క్రిందనుండి నూటయేబదిసంవత్సరములును నిమ్నజాతులవా రేమి గడించిరి? బ్రిటిషువారు పరిపాలితాభివృద్ధియందు నిస్పాక్షికముగనుండి ఏసంఘమును గాని అభివృద్ధికి దెచ్చియుండలేదు. నిమ్నజాతులవారు తక్కిన హిందువులనుండి భిన్నమగుత్రోవల ద్రొక్కి, వారు చేయు కార్యముల నాక్షేపించుచుండునంతవరకు ప్రభుత్వమువారు భుజముపై తట్టుచుండుదురు. నిమ్నజాతులవారును ఇక నెంతమాత్రము మోసగింపబడజాలరని తెలిసిన మరుక్షణమే ఇతరులవలెనే వారిని ప్రభుత్వమువారు త్రోసిపుచ్చెదరు. జస్టిసుపక్షమువా రారుసంవత్సరముల అధికారవర్గముతో ఏకీభవించి పనిజేసియుండలేదా? నేడు కాంగ్రెసువారితో నైక్యమా గాలేదా? ప్రభుత్వవిధానమును తెలుపుట కింతకంటెను ప్రబలనిదర్శన మేమి గావలెను? నిమ్నసంఘములవారు ప్రభుత్వవిధానమును బాగుగ గుర్తించి మోసగింపబడకుందురని ప్రార్థించుచున్నారు.

భారతీయు లందరతో బాటు ఒకదేశమునందు వసించి, వారి కష్టసుఖములను సమముగ విభజించుకొనదలంచిన పక్షమున భారతీయులందరతో గలసి స్వరాజ్యమునకు ప్రయత్నించుట తప్ప వేరుమార్గము లేదు. ఏసంఘమునకైనను మోక్షమార్గమునే గద్దు. సభయం దన్నిపక్షములవారి సహకారమును ఐకమత్యమును బొందుటకై కాంగ్రెసుపక్షమువారికి క్షమాపణ తెల్పుచు తీర్మానమునకు సవరణ నుపపాదించుచున్నాను" అని పల్కిరి.

శ్రీ సి. వి. వెంకటరమణయ్యంగారు:— శ్రీ వెంకటాచలంశెట్టిగారి సవరణను బలపరచుచు ఐరోపియనుసభ్యులైనను ఈవిషయమునం దేకీభవింతురని యాశింపదగు ననియు, భారతవర్షము నేడుగానిచో రేపైనను స్వరాజ్యమును సాధింపగలదనియు, పాశ్చాత్యులు భారతీయులతో నీదేశమందు మైత్రితో పరస్పరసహకారముతో మెలంగవలసియుండు రనియు, ఆంగ్లేయులు తాము గావించినవాగ్దానములను చెల్లించి తమప్రఖ్యాతిని గాపాడుకొనవలె ననియు, భారతీయులస్వయంనిర్ణయాధికారమునకు నిజమగు పాశ్చాత్యు లెవరు గాని ఆక్షేపింపజాలరనియు పల్కిరి. ఆదిద్రావిడమిత్రులు పరప్రభుత్వ వరప్రసాదములపై ఆసలను త్యజించి తమసోదరదేశీయులపై నాధారపడిన గాని వారి సంఘమునకైనను మేలుకలుగజాలదనిరి. సైమను కమిషనువారు భారతదేశమున కరుదెంచుటతోడనే పంజాబు, మదరాసురాష్ట్రములందే సంచారముజేయుటకు కారణ మేమి? ఈ రెండురాష్ట్రములందును ప్రజలు అధికారవర్గముచే నులభముగ లాలింపబడెదరని తలంచుటవలననే, ఇతరరాష్ట్రములందు తగినయాదరణ యుండ దని వారు భీతిలుచున్నారు. కావున

Skin Sufferers

D. D. D. PRESCRIPTION

చర్మవ్యాధులచే బాధపడువారలకు

డి. డి. డి. ఔషధయోగము



బోడెకాళ్లకు, యగ్జిమా, ప్సోరియాసిస్, నిక్కాక, తామర, తీటగజ్జి, విషకురుపులు మొదలగు చర్మవ్యాధుల నిర్మూలించుటకు డి. డి. డి. నిర్ణయము పరమౌషధము. పైపూతలవల్ల ఎట్టి లాభము కనిపింపదు. రోమ రంధ్రముల పూడ్చివేయును. డి. డి. డి. వాసనగలిగిన జిగటవంటి మందు కాదు. రోమరంధ్రములలో నెల్ల యింకి విష పురుగులను తొలగించి, దుష్పదార్థముల నెల్ల వెడలగొట్టి స్వచ్ఛమైన చర్మము పెరుగుటకు తావొసంగగల బంగారువన్నెగల ద్రవము. ఐరోపాయందలి డి. డి. డి. భువైద్య శిఖామణులందరిచేతను ఒప్పుదల గాబడెను. యగ్జిమా మొదలగు చర్మవ్యాధుల కెల్ల డి.డి.డి. ని ప్రయోగించుచున్నారు. వెంటనే బాధ నుపశమించును. పూర్తిగా నివారణ చేయును. నేడే దీనిని పరీక్షింపుడు.

డి. డి. డి. ఔషధము కెమిస్టు లందరివద్దను, అంగళ్లయందును దొరకును.

వెల 1-కి.రూ 1—0—0. నేడే ఒక సీసాను కొని చికిత్స ఆరంభింపుడు.

డి. డి. డి. సోపును కూడ పరీక్షింపుడు.

వెల రు 0—12—0.

Stocked by Spencer & Co., Ltd., and W. E. Smith & Co., Kardyl Buildings, Mount Road, Madras.

పన్నరాష్ట్రమునారును తదితరరాష్ట్రవాసులకు వెనుకబడరని తెలియజేయవలెను.

శాసనసభలనుండి నేర్పరుపబడు సంఘములకు సమానాధికారముల నొసంగవలసినదిగ ఇండియా కార్యదర్శిగారికి కార్మికపక్షమునారు విన్నవించుకొనిరి. కాని ఆశాభంగమునందిరి. కార్మికపక్షనాయకుడు కమిటీలకు సమానహక్కు లొసంగవలసినదిగ సవరణ యుపపాదించినపుడు బ్రిటిషుమంత్రి బాల్డ్విను గారు ఎట్టిమార్పులు జేయబడజాలవని ప్రత్యుత్తర మొసంగిరి. అందుచే నీకమిటీలకు సమానాధికారము లొసంగబడునని కలం చుటయు కేవల భ్రమతప్ప వేరుగాదు. ఈతీర్మానమైనను సర్వకాలములకు నిర్బంధముగ నుండదు. కమిషను విషయమునందు మున్ముందు మార్పులు గలిగిన అపుడే పునః ఆలోచింపవచ్చును. కావున మిగతసవరణ లన్నియు ఉపసంహరించుకొనవలసినదిగ గోరుచున్నాను అని పల్కిరి.

మరియొకసవరణ

"ప్రస్తుతము నిర్మింపబడినరీతిని" కమిషనుపట్ల విశ్వాసములేదనియు కమిషనుతో సభవారి కెట్టి సంబంధము లేదను చు" శ్రీ టి. సి. శ్రీనివాసయ్యంగారు కాంగ్రెసు పక్షమువారు సవరింపబడిన యుపపాదనకు మరొకసవరణ నుపపాదించిరి.

బహిష్కారమునకు సభయం దనేకపక్షములవా రంగీకరించుచున్నను వేర్వేరు కారణములచే ఆమోదించుచున్నారనియు, శాసన సభోపసంఘములకు సమానాధికారము లొసంగిన భారతీయులు కమిషనువారితో సహకారము గావించుటకు సాధ్యము గావచ్చునని అందుచే సభ్యులందరును ఆమోదించుట కనుకూలముగ నుండుటకయి తీర్మాన మీవిధముగ సవరణచేయబడవలె నని పల్కిరి. శ్రీ నారాయణసామిపిళ్లైగారు సవరణను బలపరచిరి.

శ్రీ సి. రామసోమయాజులుగారు కాంగ్రెసు పక్షమువారి యుపపాదనకు బలపరచుచు భారతదేశముయొక్క స్వయంనిర్ణయసూత్రమునకు భిన్నముగ నియమింపబడినందున ఆ సిద్ధాంతముపై కమిషనును బహిష్కరింపవలయునని సభయందు అధికసంఖ్యాకులు అభిప్రాయముతో నున్నారనియు, యితరులు ఇతరకారణములపై ఆక్షేపించుచున్నారనియు, కమిషనును నిర్మాణ విధానమునందు మార్పు జరుగునటులతోచదనియు, సామివెంకటాచలం చెట్టిగారి తీర్మానము అన్నిపక్షములవారికి అంగీకారయోగ్యముగ నున్నదనియు, కావున తమ సవరణ నుపసంహరించుకొనవలసినదిగ టి. సి. శ్రీనివాసయ్యంగారిని కోరిరి.

రామనాథగోయింకాగారు (నామినేటెడు సభ్యులు) టి. సి. శ్రీనివాసయ్యంగారి సవరణను బలపరచుచు సైమనుకమిషనుపట్ల భారతీయు లెంతమాత్రమును విశ్వాసమును నిలుపజాలరనియు, ఐరోపీయును లేనాడుగాని భారతీయుల పక్షమువలంబించి యుండలేదనియు, మాంటేగ్యూ ఛెల్మ్స్ఫర్డు సంస్కరణములకు ముందు ఐరోపీయులు మాంటేగ్యూ గారికి స్వాగత మొసంగుటను నిరాకరించి నేడు సైమను కమిషనును అహ్వానించుటకు కారణము గలదనియు, పాశ్చాత్యులయొక్కయు భారతీయుల యొక్క ఆశయములు భిన్నమైనవనియు, పాశ్చాత్యుల యభిప్రాయములను లక్ష్యపెట్ట బనిలేదనియు, వారిని ఉపేక్షింపవచ్చునియు, సంస్కరణములు భారతీయులకనర్హములుగాని సంస్కరణములకు భారతీయు లనర్హులు గారనియు పల్కిరి.

పిమ్మట సభవారు విన్నటికి సమావేశము ముగించిరి.

రాయలుటానిక్‌మాత్రలు.

అన్ని విధములైన బలహీనము, నరముల బలహీనము, ఇంద్రియనష్టము, వీటికి వాడవచ్చును.

Per Bottle Rs. 1-4-0.

లాక్సటీవు మీరాటిక్

యేలాటి నొప్పిగాని సంకటముగాని లేక మలబద్ధకమును నివారించును.

1 Tin of 40 Pills as 6/.

విలాసం:—పురుషోత్తందాసు హార్డ్ అండు సన్.

4099

Princess Street Bombay 2. } నెం 11 నయినియప్ గాయకన్ వీధి పి. టి. మదరాసు.

ఇదివరలో మాతో లావాదేవీచేసిన వారందరును పూర్తిగా సంతృప్తిని జెందియున్నారను విషయమును ముఖ్యముగా గమనించుడు.

నిపుణులైన పనివారిచే అందమైన బంగారు, వెండి, సీమకమలములు, కెంపులు, పుష్యరాగములు మొదలగు వాటిచే తయారు చేయబడిన నగలు పలురకములలో వివిధసైజులందు తయారు చేయించి అమ్మకమునకు సిద్ధముగా నుంచియున్నాము. మఱియు పూజకు అర్హమైన వెండి దేవతాపటములు, నూతన రకము బహుమతి గిన్నెలుకూడ గలవు.

కోటామునిరత్నంచెట్టి అండు సన్సు.

సీమకమలములు, బంగారు వెండినగలవర్తకులు,

217, చైనాబజారురోడ్డు. మద్రాసు.

తరుణముమించి పోవకమునుపే మీతల వెంట్రుకల గురించి తగుశ్రద్ధ వహింపుడు.

వెంట్రుకలు దువ్వినతో పూడివచ్చునంతవరకు ఆలసింపకుము. వెంట్రుకలు చెడిపోవుటకు అదిఅంత్యదశ యనిగ్రహింపుడు

కామినియాఆయిల్ రిజిష్టర్డు

ను నేటి నుండియే వాడుటారంభించుడు.

తలవెంట్రుకల బాధలన్నింటికి

దివ్యామృతము

వెంట్రుకలను కాంతిమంతముగాను, చిట్లిపోవుట విరుసుగానుండుటనుండి రక్షించి పట్టుపుచ్చులై, తుమ్మెద రెక్కలవలె నిగనిగలాడించును. ఈనులభధనమిచ్చి నేడే పరీక్షింపుడు. మీవెంట్రుకలెంత త్వరలో అందముగా పెరుగునో, తలకు చల్లదనమును గలిగించునో గమనింపుడు. కామినియాఆయిల్ మీ వెంట్రుకలకు నాలు అధిక్యతగలంగ చేయునో నుర్రించుడు. ప్రతిపట్టణములోను, పల్లెలోను, దుకాణదారులందరివద్ద, పరిమళద్రవ్యము లమ్మువారలందరివద్దను దొరకును. మీపూటి వర్తకులయొద్ద కొనునప్పుడు, కామినియాఆయిల్ యే అని చూచి మరికొనుడు.

సీసా 1-కి వెల రు 1-0-0 పోస్టేజి 0-6-0 ప్రత్యేకం, సీసాల 3 కి రు 2-12-0 పోస్టేజి అ 0-12-0

ఓటోదిల్ బహారు (రిజిష్టర్డు)

కొనుట మరువకుడు.

మీఆస్తువులమీదగాని, కేబు రుమాలమీదగాని రెండుమూడు చుక్కలు ఆటోదిల్ బహారు చల్లిన వెంటనే మిక్కిలి మనోహరమైనట్టి మల్లె, జెజీపుష్పముల పరిమళములను, వెదజల్లినట్లొనర్చును. పెండ్లిసమయములందు బంధువులందరిని సంతోషపరచుటకు, ఆటోదిల్ బహారు తప్ప మరెద్దియు కానరాదు. నేడే ఒకసీసానుకొని, దాని అద్భుతపరిమళము లనుభవింపుడు.

½ ఔన్సు ఓటోదిల్ బహారు	రు.	2-0-0
¼ ,,	,,	1-4-0
1 డ్రాము ,,	,,	0-12-0

నమూనా సీసా రెండణాల పోస్టు స్టాంపులు పంపిన పంపబడును.

సువాసన కార్డు 1-కి అణా 1

ఆంగ్లో ఇండియన్ డ్రగ్గ్ అండు కెమికలు కంపెనీ.

126 285, జుమ్మామశీదు మార్కెటు, బొంబాయి. నెం 2.

సైమనుకమీషను బహిష్కరణము,

పశ్చిమగోదావరిజిల్లాబోర్డు

ఈవిషయమైన తీర్మానమును నాసోదర మెంబరగు శ్రీ కలిదిండి గంగరాజుగారు జిల్లాబోర్డునకు పంపిరి. ఈజిల్లాబోర్డులో యీతీర్మానమును రాబోవు మీటింగులో పెట్టవలసినదిగను, అవసరమున్న స్పెషలుమీటింగు పెట్టవలసినదిగను నేను ఈ తీర్మానమును పంపితిని. శ్రీ అధ్యక్షులగు పెద్దిరాజుగారిని కోరియుంటిని. మిగత సోదరమెంబర్లందరు యీ తీర్మానమును బలపరచ కోరుచున్నాను. ఆంధ్రదేశములోని మిగతా జిల్లాబోర్డులనుకూడ యీరీతిగ బహిష్కరణమునకు తోడ్పడవలసినదిగ కోరుచున్నాను.

తుమ్మశెట్టి వీరన్న,

మాధవరం, జిల్లాబోర్డుమెంబరు, ప. గోదావరిజిల్లా.

శ్రీమానస్వాములవారి ఆంధ్రదేశ సంచారక్రమము

అయ్యవారి రుద్రవరము

శ్రీ మానస్వాములవారు అయ్యవారి రుద్రవరమునందు ఒకరోజుమాత్రమే ఉండవలచి వచ్చినను, ఆగ్రామము నందుండు ఆస్తికశిరోమణులగు స్వధర్మాచరణ పరాయణుల ప్రార్థనము నంగీకరించి 18 మొదలు 22 వఱకు యీగ్రామమునందే యుండిరి. గ్రామస్థుల సంప్రార్థనము వలన 25-1-28 తేది శ్రీమదాంజనేయాలయ ప్రతిష్ఠను దగ్గిర ఉండి జరిపించెదమని అభయహస్త మిచ్చిరి. 23, 24 తేదీలు కైకలూరు వెళ్ళి 25-1-28 తేది ఆంజనేయ ప్రతిష్ఠార్థము మఱల యీగ్రామము వచ్చెదమని స్వాములవారు సెలవిచ్చియున్నారుగాని గ్రామవాసులు పై రెండురోజులు కూడ ఇచ్చటనే యుండవలయునని శ్రీవారిని ప్రార్థించుచున్నారు.

క. మా. శర్మ.

శాసనసభా ప్రశ్నోత్తరములు

28-1-28

మచిలీపట్నం సబుకోర్టు గుడివాడకు తీసివేయబడుట

ఎ. కాళేశ్వరరావుగారు

ప్రశ్న:—(ఎ) మచిలీపట్నం సబుకోర్టు గుడివాడతాలూకాలోని మాత్రమే అధికారము గలిగియున్నదా?

(బి) సదరు సబుకోర్టును మచిలీపట్నంనుండి గుడివాడకు తీసివేయవలయునని గుడివాడ తాలూకా ప్రజలు ప్రభుత్వమువారిని కోరియుండిరా?

(సి) సబుకోర్టును గుడివాడకు తీసివేయుటకు ప్రభుత్వమువారు నిశ్చయించిరా?

జవాబు (ఎ) మచిలీపట్నం సబుకోర్టు గుడివాడ మున్సిఫ్ మీదను అధికారము గలిగియున్నది. (బి) (సి) లేదు.

స్టాట్యూటరీ కమిషను

శ్రీమాన్ విశ్వనాథదాసు వహోళియు గారు

ప్రశ్న:—(ఎ) ఇండియా గవర్నమెంటు చట్టము 1919 ప్రకారమునియమింపబడిన స్టాట్యూటరీ కమిషనుయొక్క సభ్యులను గూర్చియు పనినిగూర్చియు మద్రాసు ప్రభుత్వమునకును కేంద్ర ప్రభుత్వమునకును ఉత్తరప్రత్యుత్తరములు జరిగియుండెనా?

(బి) అట్లయినచో, అద్దానినంతయును గాని, లేక "రహస్యము" అనుగురుతుపెట్టబడని భాగమునయినను సభవారి యెదుట బెట్టెదరా?

(సి) కమిషనులో భారతీయులను చేర్చుకొనుటకు మద్రాసు ప్రభుత్వమువారు అభ్యంతరపరచిరా?

జవాబు:—(ఎ) లేదు.

హైకోర్టుకు లోబడియున్న ఉద్యోగస్థుల అప్పీళ్లు

జి. ఆర్. ప్రేమయ్యగారు.

ప్రశ్న—(ఎ) మద్రాసు హైకోర్టుయొక్క సర్క్యులరు నెం 2882(24-11-1921)గూర్చి ప్రభుత్వమువారికి తెలియునా?

(బి) ఈ సర్క్యులరు ప్రకారము హైకోర్టుకు లోబడియున్న ఉద్యోగస్థుల అప్పీళ్లు కొట్టివేయబడినవని ప్రభుత్వమువారికి ఫిర్యాదులు చేరియున్నవా?

జవాబు- (ఎ) అవును (బి) లేదు.

నీలుపిగ్రహమును ముట్టడించుట

కె. వి. ఆర్. స్వామిగారు

ప్రశ్న:—(ఎ.) ఏయే. తేదీలయందు విగ్రహము ముట్టడింపబడెను.

బి. ముట్టడించినవారి పేరు, వయస్సు, వర్ణము, స్థలము లేవి?

సి. ముట్టడించినవా రెట్లు శిక్షింపబడిరి.

డి. ఏవిధమగు శిక్ష విధింపవలయునో ప్రభుత్వమువారు సూచించియున్నారా?

జవాబు:—(ఏ. బి. సి) 11-8-27 తేదీని ముట్టడించినవారు 1. సుబ్బారాయులు, వయస్సు 35, హిందువుడు, నాయుడు, తిరునల్వేలి కాపురస్థలము.

2. సాలయ్యరావుట్టార్, వయస్సు 22, మహమ్మదీయుడు, రావుట్టార్, తిరునల్వేలి కాపురము. వారిద్దరికి విధింపబడిన శిక్ష మూడుమాసముల కఠినజైలు, రు 300 జరిమానా, జరిమానా చెల్లించనిపక్షమున మరి మూడుమాసముల కఠినజైలు.

18-8-27 తేదీన ముట్టడించినవారు 1. తిరుమలస్వామి, హిందువు, నాయుడు. 1 రంగనాథరావు, 3. కేణుగోపాలనాయుడు, 4 ఎస్. సోమయాజులు. వీరి నలుగురి కాపు స్థలము మధుర.

వీరి నలుగురికి విధింపబడిన శిక్ష ఒక సంవత్సరము కఠినజైలు, రూ 50 జరిమానా, చెల్లించని పక్షమున మరి మూడు మాసముల కఠినజైలు.

19-8-27 తేదీని ముట్టడించినవారు (1) తిరువేంగడం, వయస్సు 25, హిందువుడు, నాయకరు, రామనాయకనువీధి, రాయపురం. (2) కె. అరుణాచలరావు, వయస్సు 28, మధురకాపురము. (3) ఎస్. స్వామినాథయ్యరు, బ్రాహ్మణుడు, శియాలి, తంజావూరు కాపురము. వీరి ముగ్గురికి విధింపబడిన శిక్ష రెండు సంవత్సరముల కఠినజైలు.

22-8-27 తేదిని ముట్టడించినవారు—(1) లక్ష్మయ్యనాయుడు వయస్సు 21, కుప్పయరువీధి. (2) కాంతిమతినాథంపిళ్లై, వయస్సు 18, నిరుద్యోగి, తిరునల్వేలి.

వీరిలో మొదటి సత్యాగ్రహి విడుదలకాబడెను. రెండవ సత్యాగ్రహి నాలుగుసంవత్సరములు శిక్షణపొందుటకు సీనియరు కెర్టిఫైడు స్కూలుకు పంపబడెను.

30-8-27 తేదీని ముట్టడించినవారు—(1) శ్రీనివాసభారతి, వైద్యలింగంపిళ్లై కుమారుడు, వయస్సు 26, కుంభకోణం కాపురం.

(2) ఎ. ఆర్. రత్నసభాపతి వయస్సు21, తిరువళిక్కేణి.

ఈ చిహ్నము



శక్తిని ఆడంబరమును

గౌరవమును నెఱవేర్చుటను

సంపూర్ణతను సూచించును. ఈ మిళితమైన సుగుణములు ఈరకము కారునందే గలవు:—

నూతన

Vauxhall 20-60

స్పెషల్ ఇండియన్ మాడలులో ఈ దేశమునందు గిరాకీలకు తగిన మోస్తరులందు సరాసరి ప్రపంచమునందు నిపుణులైన శిల్పులచే నిర్మించబడినవి. ప్రస్తుతము మాప్రదర్శన గదులందు పరిశీలనార్థమై ఉంచబడియున్నవి.

ఒలింపియా ప్రథమ ప్రదర్శనమునందు గొప్ప జయమొందినట్టి ఈ నూతన కారును వచ్చి చూచి, పరిశీలింపుడు, తరువాత ఇదివరలో లేనట్టి ఒక ప్రమాణమైన శ్రేష్ఠతను నూతన వాక్సుహాల్ ఏర్పఱచినట్లు మీరే శ్లాఘింతురు.

వాక్సుహాల్ కర్మాగారము ప్రతినిధి ఈకారులలో నొకటిని బొంబాయి మీదుగా నడుపుకొనుచు త్వరలోనే మద్రాసుకువచ్చి మాప్రదర్శన గదులందు రాబోవు 10 దినములవరకును యుండును.

ధర రూ 7,770 లు

SIMPSON & Co., Ltd.,

MADRAS and OOTACAMUND.

వీరిద్దరికి విధింపబడిన శిక్ష 15 దినముల విడిఖైదు. రూ. 50 జరిమానా, చెల్లించనియెడల మరియొక వారము విడిఖైదు. ఒక సంవత్సరము సత్ప్రవర్తనకు పూచీకత్తు.

29-8-27 తేదీన ముట్టడించినవాని పేరు కె. వి. గణపతిఅయ్యరు, వయస్సు 26, బ్రాహ్మణుడు, రాయపురం, ఇతనికి విధింపబడిన శిక్ష 15 దినముల విడిఖైదు. ఒక సంవత్సరము సత్ప్రవర్తనకు పూచీకత్తు.

(డి) లేదు.

నీలుసత్యాగ్రహులకు శిక్షలు

కె. వి. ఆర్. స్వామిగారు

ప్రశ్న:—(ఎ) ఒక సత్యాగ్రహికి రెండుసంవత్సరములును మరియొకని 18 మాసములును జైలు శిక్షను విధించిన మాజిస్ట్రేటుగారి పేరేమి?

(బి) ఈ మాజిస్ట్రేటు పొందియుండిన ఉద్యోగానుభవము యెంత?

(సి) అంత కఠిన శిక్షలను విధింపవలయునని ప్రాసిక్యూషనుతరపున సూచింపబడియుండెనా?

జవాబు:—(ఎ) నీలుసత్యాగ్రహమునకు సంబంధించిన యేకేసునకును 18 మాసముల జైలుశిక్ష విధింపబడియుండలేదు. ఒక్కకేసులో మాత్రము రూ 50 జరిమానా గలిగించినందుకు రెండు సంవత్సరముల కఠిన జైలుశిక్ష విధింపబడెను.

ఈ కేసు ఛీఫ్ ప్రెసిడెన్సీమాజిస్ట్రేటగు రా॥సా॥ పి. పంబంగం మొనలియారుగారిచే విచారణ చేయబడెను.

(బి) సుమారు మూడు సంవత్సరముల ఆరుమాసములు కాలము.

(సి) రెండు సంవత్సరముల జైలుశిక్ష విధింపవలయునని ప్రాసిక్యూషను తరపున యెట్టిసూచనయు గావింపబడలేదు. కాని మరల నేరము చేయకుండునట్లుగా శిక్ష విధింపబడవలయునని ప్రాసిక్యూషను యినస్పెక్టరు కోరియుండెను.

దంతచూర్ణము

డబ్బీ 1-కి వెల రూ. 02-0; 12-కి రూ. 1-4-0.

ఈ దంతచూర్ణముతో పండ్లుతోముటవలన చిగుళ్లు గట్టిపడును. చిగుళ్లనుండి రక్తము కారకుండును. నోట దుర్గంధము లేక యుండును. పండ్లు ముత్యములవలె తెల్లగా నుండును.

అమృతాంజనం డిపో బొంబాయి - మదరాసు.

బందరు హిందూస్కూలు పూర్వ విద్యార్థిసంఘ వార్షికోత్సవము

దేశోద్ధారకుని అధ్యక్షతక్రింద జరుగుట

హైస్కూలును కళాశాలగా చేయువిషయమున

విజ్ఞప్తి

(స్వకీయవిలేఖరి)

బందరు హిందూస్కూలు స్థాపించినది 1856 సంవత్సరము జనవరినెల 1 వ తారీఖున, స్థాపకునిపవిత్రనామము అమరావతి శేషయశాస్త్రి. వారి జయంత్యుత్సవమునకై 20-వ తేదీ శుక్రవారము హైస్కూలునకు సెలవునిచ్చిరి. ఏతరగతి దేశికులా తరగతులకు తత్ పవిత్రదినప్రాముఖ్యమునుగూర్చి యుపన్యసించిరి. మరుసటిరోజు పూర్వవిద్యార్థిసంఘదినము. మూడవ శనివారమగుటచే పెక్కుమంది ప్రాతవిద్యార్థు లరుదెంచిరి. 21 తేది శనివారం ఉదయం 7 గంటలకు సరస్వతీపూజతో ఉత్సవ మారంభించిరి. సన్నాయిమేళములతో శ్రీయుత దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి నాహ్వానించి స్వాగత మొసంగిరి. ప్రాతవిద్యార్థిసంఘమువారి సాధారణసభ జరిగినది. దానికి సంఘాధ్యక్షులు శ్రీయుత కోకా అహోబలరావునాయుడు డాక్టర్ గారు రానందున దేశోద్ధారకులే అధ్యక్షతవహించిరి. సంఘకార్యనివేదిక, జమాఖర్చులు, కార్యదర్శిగారగు శ్రీయుత వెంపటి రామయ్య బి ఎ. ఎల్. టి. గారు సభ్యులకు విశదపరచిరి. మరల క్రొత్తపాలకవర్గము నెన్నుకొనిరి. అహోబలరావునాయుడుగారినే అధ్యక్షులుగను ఆదివంకు ఉపాధ్యక్ష కార్యదర్శులనే మరల నెన్నుకొని వారియందు తమకున్న సంపూర్ణవిశ్వాసమును సభ్యులు వెల్లడించిరి. పరిపాలకసంఘసభ్యు లెన్నుకొనబడిరి. వీరిలో నిడివరకున్నవారు క్రొత్తవారుగూడ గలరు. కార్యదర్శిగారి జమాఖర్చునివేదిక నంగీకరించిరి. ఈసంఘమును రిజిస్టరుచేయుటకు ఏర్పాట్లు జరుపుటకు పూర్వవిద్యార్థిసంఘమతరఫున కొన్నాళ్లు పనిచేయుట కొకరిని జేతముమీద నియమించుటకు తీర్మానించిరి. 11 గంటలకు విద్యార్థిసంఘమువారు విందునుడిచిరి. భోజనానంతరము వాగ్గేయకారక హరి నాగభూషణంపంతులుగారిశిష్యులు గానసభ జరిపిరి. 3 గంటలకు ప్రాతప్రస్తుతవిద్యార్థులకు ఫుట్ బాల్ టెన్నిసు, బ్యాడ్ మింటన్ ఆటలందు పోటీలుజరిగినవి. బాల్ కప్పు సహజదార్ఢ్యనంతు లగు ప్రస్తుతవిద్యార్థులు గెల్చుటలో నాశ్చర్యములేదు. వారు గెలుచుట పూర్వవిద్యార్థులను గౌరవించుటకే. టెన్నిసు, బ్యాడ్ మింటన్ కప్పులు పూర్వవిద్యార్థులు గెల్చిరి. వీరు గెల్చినందులకు ప్రస్తుతవిద్యార్థులు వీరి నాదర్శములుగా తీసుకొని తాము పెద్దలయిగూడ ఆన్నివిషయములందును గెలుచుటకే ప్రయత్నింతురుగాక. తరువాత విద్యార్థిసంఘమువారు ఫోటోదీయించుకొనిరి.

మరల నాలుగున్నర గంటలకు బహిరంగసభ జరిగినది. దీనికి ప్రాతప్రస్తుతవిద్యార్థులు సుమారు 600 మందివరకు విచ్చేసియుండిరి. కార్యదర్శిగారిచే సుపపాదింపబడి దేశోద్ధారకు లధ్యక్షత వహించిరి. సంగీతసాహిత్యవిశారద బిరుదాంకితు లగు శ్రీ హరినాగభూషణంగారు ప్రార్థన గావించిరి. తరువాత కార్యదర్శి రామయ్యపంతులుగారు నాగేశ్వరరాయునకు స్వాగత మిచ్చుచు, వారు 1000 రూపాయిలు కాలేజీ చేయుటకును, ప్రాతవిద్యార్థిసంఘమునకు 100 రూప్యముల నిచ్చునట్లును ప్రకటించి తమ సంతసమును వెలిపుచ్చి ప్రాతప్రస్తుతవిద్యార్థులకు ప్రేక్షకులకు స్వాగత మొసంగిరి.

తదనంతరము బ్రహ్మశ్రీ శతావధాని చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారు, కీ॥ శే॥ శతావధాని వడ్లమన్నాటి నృసింహంగారు, శతావధాని పింగళి లక్ష్మీకాంతం బి. ఎ. గారు, కాటూరి వెంకటేశ్వరరావుగారు, కొడాలి వెంకటసుబ్బారావు బి. ఏ., కామరాజుగడ్డ శివయోగానందరావుగార్లు రచించినట్టివి, హిందూస్కూలు పూర్వాధునిక చరిత్రమునుగూర్చినవి, పద్యములను కొడాలి వెంకటసుబ్బారావు బి. ఏ. గారు చదివి సభ్యుల కానందము గల్గించిరి.

దేశోద్ధారకుని యుపన్యాసము

కొడాలి వెంకటసుబ్బారావుగారు నాతో ఎక్కువ సంబంధము గలవారగుటచే నన్ను ఒకటికి రెండుగల్పి ప్రశంసించుటలో వింతలేదు. వారు చెప్పిన గొప్ప గుణములు నాయందు లేవు. ప్రస్తుతవిద్యావిధానము మంచిదైనను కాకున్నను, వాటినిగూర్చి భేదాభిప్రాయములున్నను విద్యార్థిదశేమాత్రము సుబ్బారావుగారు పద్యములలో సూచించినట్లు సర్వదా శుభదాయకము. నావిద్యార్థిదశలో సుబ్బారావుగారిని మించి కోతికొమ్మచ్చులను ఆడియున్నాను. ఆస్వేచ్ఛ పెద్దల కుండనిమాట నిజమే. బాల్యమునందు వెనుకముందు ఆలోచనలులేవు. పెద్దతనమున అనుభవముచే అన్నిటియందును వెనుకంజవేయుచుండుట మానవస్వభావము. అట్టి వెనుకముందు లేక సర్వదా మానవసేవకు అక్కరకువచ్చువారు గురుకులవాసములందు పఠించు విద్యార్థులే. వారు బ్రహ్మచారులు. బ్రహ్మచారులన మనోవాక్కాయకర్మలందు జితేంద్రియులు. జితేంద్రియులకు దేహపాటవము స్వభావసిద్ధము. ప్రస్తుత కాలపరిస్థితులను దేశపరిస్థితులను గమనించిన వారు ఇప్పటికాలపు యువకులు దేహపాటవ విషయమున ఎంతయోశ్రమ తీసికొనవలసి యున్నది. అట్టి శ్రమకనువైనదశ విద్యార్థి దశయే. దేహదార్ఢ్యమున్నవారలే దేశసేవ కర్హులు. దేశసేవకులే ప్రపంచశాంతికి స్థాపకులు కాగలరు ఏపని చేయవలయునన్నను త్యాగము అవసరము. త్యాగములేనిదే ఏ కార్యమును కొనసాగదు. త్యాగము ప్రజాసేవ మొదలగు సదాశయములుగల విద్యావిధానము వాంఛనీయము. ఇట్టి వన్నియు గల విశ్వవిద్యాలయము మనకు కావలయును. పెద్దలు కష్టపడిసాధించిన విశ్వవిద్యాలయము మదరాసు విశ్వవిద్యాలయపు ప్రతిమాలెనున్నది. ఉపాధ్యక్షులగు రామలింగారెడ్డిగారి ఏకకేంద్రీకరణవిధానమున కంగీకారము వచ్చుట దుర్లభము. ఏది ఎట్లున్నను పూర్వవిద్యార్థులు క్రొత్తవిద్యార్థుల కలసికొని వారి కష్టనిష్ఠురముల నరసి తమ యనుభవము వారికి జెప్పి వారిని వృద్ధిలోనికి తేవలెను. కృష్ణమాచార్యులగారి శిక్షణ ప్రశంసాపాత్రము. తరుపయోగము లనేకములు. పైకి రాదలచుకొనిన విద్యార్థి ఉపాధ్యాయుడు చెప్పినదే చేయవలెను శ్వేతకేతు చరిత్ర యిందులకు నిదర్శనము. ఉపాధ్యాయులతో హేతువాదములు కూడవు. లక్ష్యమే ప్రధానము. అందుచేతనే ఏకలవ్యుడు అర్జునునిమించినవాడు కాగల్గెను. అట్టిలక్ష్యముల నలవరచు క్రమశిక్షగల విద్యావిధానమును ప్రవేశపెట్టుటకు యత్నింపుడు. భిన్నాభిప్రాయములవిడచి ప్రాత క్రొత్తవిద్యార్థులు యిట్లానందపూర్వకముగా సమ్మేళనమై యీస్కూలును కళాశాలనుగా చేయుడు. కళాశాలోపయోగానుపయోగములు నేను చర్చింప బూనుకొనను. కళాశాలల నిర్మ్రయోజకత్వము సర్వవిదితమే. సార్థకములేని చదువు వ్యర్థము. గాంధిమహాత్ముడు గుజరాతు విద్యాపీఠమున నుపన్యసించుచు ఎవరులేనిచో కోతిని పెట్టి పాఠములు చెప్పి క్రమువిడుకుకు కూర్చుండెదను. కాని విద్యాపీఠముమాత్రము జోనీయనని చెప్పియున్నాడు. సహాయ నిరాకరణ దినములలో పాఠశాలలు బహిష్కరించుటలో విద్యార్థులు ఎంత ఉత్సాహము జూపిరో దానికి వేయిరెట్లు ఉత్సాహముతో యిప్పుడు పాఠశాలలలో చేరుచున్నారు. ఇది శోచనీయము. రెండవగతిలేదు. సామాన్యజనులు మార్పుల నొల్లరు. అట్టి యీస్థితిగతులు వారికిలేవు. జాతీయవిద్యావిధానము వారికి సరిపడవు. ప్రస్తుతవిద్య కొంతవరకు చదివినతరువాతగాని దానిలాభములు తెలియవు. అనుభవానంతరముగాని విరక్తిరాదు. విద్య మారోజులలో చౌక. ఇప్పుడు ప్రియము. వందమంది పరీక్షకు పోవుచుండ ఏనలుగురోమాత్రము పైకి వచ్చుచుండుట వింతగ తోచకపోవు. ఇది విద్యావిధానము నందలి లోపమా! విద్యార్థుల లోపమా! ప్రాజ్ఞు లూహించుకొనుడు. ఏదైనను పదిమంది అభిప్రాయప్రకారము యిచట కళాశాల నేర్పాటుచేయుట ధర్మము. అందు దోషములేదు. ప్రయోజనముమాత్రము లేకపోవచ్చును. కళాశాలను నిర్మించుటకు ప్రాతవిద్యార్థులు యీసంఘము హైస్కూలు పరిపాలకసంఘమువారికి సహాయమొనర్చి కాలేజీ సృష్టింతురుగాక. ముఖ్యముగా కాలేజీ పెట్టుబాధ్యత బందరుపౌరులది. వారి కిది అత్యంతావసరము. కావున వారందరును కళాశాలోద్యమమునకు తోడ్పడ ప్రార్థించెదను. నన్నాహ్వానించి గౌరవించినందులకు మీకు కృతజ్ఞుడను.

తరువాత రావుబహద్దరు శ్రీ శెడింబి హనుమంతరావు పంతులుగారు హైస్కూలు పరిపాలకసంఘాధ్యక్షులు 1 వ ఫిబ్రవరినాటికి రు 45000 లు వసూలు చేయవలసినదని విశ్వవిద్యాలయమువారు చెప్పినట్లును, ఇప్పటికి రు 38000 లు వాగ్దానమైనట్లును, రు 20000 లు పైన వసూలు అయినట్లును నియమితకాలమున ధనము వసూలుకానిచో సిండికేటువారు కాలేజీ అవసరానవసరముల పునర్విచారణగావింతు మని వ్రాసినట్లు తెలుపుమ కాలేజీ ఆవశ్యకతను నిరూపించుచు ఎవరికిదోచినది వారు దాన మీయవలయునని విజ్ఞాపన మొనర్చిరి.

తదనంతరము కోకా కృష్ణారావునాయుడు బి. ఏ. డివిశాలూకా తహసీల్దారువారు ప్రస్తుత విద్యార్థులకు స్వస్తి చెప్పుచు తమకాలమునాటి అనుభవముల నివేదించిరి. పిమ్మట రామచంద్రయ్య అను విద్యార్థి ఆంగ్లమునందును వెంకటసుబ్బారావను విద్యార్థి తెలుగునందును చక్కగ నుపన్యసించి ఇపుడు హైస్కూలునందున్న స్థితిని విశదపరచి పూర్వవిద్యార్థులు తమకన్న మిన్నలుగా నుండుటకు అంగీకరింపమని నుడివి కాలేజీకాగలందులకు తమబాధ్యతను నిర్వర్తించుకొనవలయునని పూర్వవిద్యార్థుల ప్రార్థించిరి.

తదనంతరము జగర్లపూడి రామజాధశర్మ బి. ఏ. బి. యల్. బుద్ధిరాజు రామచంద్రరావు ఎం. ఏ. అన్నావఝుల వెంకటాచలం బి. ఏ. బి యల్. పాక్కనూరు దక్షిణామూర్తి బి. ఏ. యల్. టి, కొడాలి శివరామకృష్ణారావుగారు మొదలగు ప్రముఖులు పంపినసందేశములను సభ్యులకు కొడాలి వెంకటసుబ్బారావుగారు ఎరుకపరచిరి. పిమ్మట పుచ్చా శివరామకృష్ణశాస్త్రి బి. ఏ. ఎల్. టి. గారు గ్రాంథిక ఆంధ్రమున స్వస్తితో శ్లోకపాదములతో పేరుపేరు వరసన అధ్యక్షులకు ప్రేక్షకులకు విద్యార్థులకు పరిపాలకవర్గమునకు సమస్తమైన వారికి కృతజ్ఞతావందనముల నర్పించిరి. మంగళాచరణములతో సభ జయప్రదముగా ముగింపబడెను.

రాత్రి 9-30 గంటలకు బందరు మత్స్యపురీదేశీయనాటకసమాజమువారు కాళిదాసనాటకము ప్రదర్శించి కాలేజినిధికి నికరాదాయము రు 300 ల నొసంగిరి. ఇట్లే బందరునందలి యితరనాటకసంఘములుగూడ సహాయముచేయుటకై ప్రయత్నింతురుగాక. వీరి నాటకమున కాళిదాస, విద్యాధరపాత్రలు ప్రశంసాపాత్రములు. మిగతావారు అభినందనమునకు పాత్రులు.

మంచి తరగతికి చేరిన రత్నములు, బంగారు వస్తువులు.

వెండి, ఎలెక్ట్రోప్లేటెడ్ వస్తువులు, అందమైన బహుమతు లివ్వదగిన వస్తువులు

అమిత తక్కువ ధరలకు దొరకును. 3556

బాపాలాల్ అండ్ కో,

216, చైనాబజారురోడ్డు, మదరాసు.

టెలిగ్రాంస్ నెక్‌లేస్ టెలిఫోను 2696

షరా:—వస్తువులు వాపసు వచ్చినప్పుడు, సవరన్, చ్చాదీవెండి ధరల ప్రకారం డబ్బుతిరిగి యివ్వబడును.

అమితమైన సువాసన

విడువక ఈటాయిలెట్ సబ్బును వాడుటచే మీచర్మమునందుగల వెల్‌వెట్‌వంటి మృదుత్వము అట్లనేయుండును.

Made by GOODWIN'S, Manchester

Agents: P. HOLT & Co., Ltd.

P. O. BOX 237 3433

MADRAS.

ఆంధ్రపత్రిక
1928-వ సం॥ జనవరి 25-వ తేది
బుధవారము

రిసెటిల్‌మెంటు

కృష్ణా గోదావరి జిల్లాల రిసెటిల్‌మెంటు రిపోర్టు, అతిశయోక్తులతో నిండియున్నది. ప్రజల భాగ్యదశ, హోల్డ్సువర్తు గారి ఊహాప్రపంచమున గనుపించునేమో గాని, వాస్తవప్రపంచమునందు గనుపట్టదు. జనసంఖ్య హెచ్చినంత మాత్రాన, వారి భాగ్యదశ హెచ్చినటుల గాజాలదు. రయితుల ఋణబాధలు నానాటికి హెచ్చుచున్నవి. కారణమేమి? చేత ధన ముండియు వీరు అప్పులపాలగుచున్నారని చెప్పుటకు వీలుండునా? సెటిల్‌మెంటు ఆఫీసరుగారు ఇతరనాయకులతో గలసి విచారించినచో, ప్రజలనిజస్థితి గోచరించెడిది. వైద్యపుఖర్చులు హెచ్చిన వనియు, జీవితవ్యయము భూములరాబడి పెరుగుదల కన్నను చాల అతిశయించెననియు, బాలు డయినను గ్రహింపగలడు. రయితుల అక్కరలు వెనుకటివలె సులభముగ తీరుటలేదు. జీవితావసరపు వస్తువులను రయితులు హెచ్చుధరలకు కొనవలసి వచ్చుచున్నది. చిన్న రయితులకు పలువురకు జీవితము గడచుటయే దుర్లభముగ నున్నది. పెద్ద రయితుల కయినను మిగిలెడి లాభము మృగ్యము. భూములరాబడి కొన్ని తావుల హెచ్చినంతమాత్రాన, పన్నులను హెచ్చుచేయవలయు నని చెప్పుటకన్నను వైపరీత్యము వేరుండదు. ఇతర విషయముల నన్నిటిని గుర్తింపవలయును. రయితులరాబడి, వారిఖర్చులకు సరిపోవుచున్నదా లేదా యని అంచనా వేయవలెను. తంజావూరు తిరుచునాపల్లి లలోవలె, కృష్ణాగోదావరి మండలములందును, 100 కి 18¾ చొప్పున పన్నులను వృద్ధిజేయవలయు నని, హోల్డ్సువర్తుగారు సూచించిరి. గరిష్ఠపు మొత్తమును ప్రభుత్వమువా రిదివరకు నిర్ణయింపనిచో, ఇంతకన్నను గూడ వీరు హెచ్చుపన్నులను సూచించెడివారే. ఇప్పటి మెరకభూముల రేట్లుగూడ చాల తక్కువ యనియే వీరితలంపు. తక్కువతరములవిషయమున నయినను వీరు కనికరము జూపదలంపలేదు. డెల్టాలోని మెరకభూములకు వర్షము లేకపోయినను ఇబ్బంది లేదని వీరు కనుగొనిరి. వీరి కీ సంగతి నెవరు చెలిపిరో తెలియదు. ఈ భూములకు చాలా తక్కువపన్ను విధింపబడు చున్నదట. ఇంతియ గాక, కపులుమరతులను నమ్ముటకు వీలు లేదట. వీనిలో సూచింపబడినవానికన్నను ఎక్కువ సొమ్మే వసూలగుచున్నదట. హోల్డ్సువర్తుగారి దివ్యజ్ఞానము గాంచిన ఆశ్చర్యము గలుగకమానదు. వీరియూహాలు ప్రత్యక్షప్రమాణమును మించిపోవుచున్నవి. సముద్రపు రేవులయొద్దను, కాలువల చివరను ఉండు మెరకభూములుమాత్రము చవుడుచేత నష్టపడుచున్న వనియు, ఇట్టిభూములు ఇర్రిగేషను క్రిందికివచ్చుచో చవుడు తగ్గిపోవుననియు, హోల్డ్సువర్తుగారు కనుగొనిరి. బందరు రేవునను, కయికలూరు తాలూకాలో కలదిండియొద్దను, అమలాపురం తాలూకాలోను ఇట్టిభూములు గలవట. వీనిలో మొదటి ఎనిమిది తరములకును 100 కి 18¾ వంతున పన్నులను హెచ్చుజేయుట యవసరమయినను తక్కువతరములకుమాత్రము 100కి 12½ వంతున హెచ్చుజేయవలయునని, సిఫార్సుజేసి, వీరు కొంతకనికరముజూపిరి. ఇవితప్ప మిగిలినవాని కన్నిటికిని, ప్రభుత్వమువారు విధించిన సరిహద్దువరకు పన్నులను హెచ్చుజేయగోరిరి. గోదావరి డెల్టాలో, పల్లపుభూముల విషయమున ఎట్టి సౌకర్యము జూప వీలులేదనిరి. కృష్ణాజిల్లా భూములు గోదావరి భూములకన్నను ఫలవంతము లగుటచే 100 కి 18¾ వంతున అన్నిభూములకును పన్నులను హెచ్చుజేయవలయు ననిరి. దివితాలూకాలో తక్కువ తరములకు మాత్రము, కృష్ణా డెల్టాకు సూచించిన మెరకరేట్ల సౌకర్యముల నీయవచ్చు ననిరి. కృష్ణా, పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి జిల్లాలకు కలిపి, రిసెటిలుమెంటుకు పిమ్మట 65 లక్షల రివిన్యూ చేకూరునని, హోల్డ్సువర్తుగారు అంచనావైచుచున్నారు. రాబడి నీతీరున పెంచినందుకు, ప్రభుత్వమువారు వీరికి కృతజ్ఞత జూపకమానరు. కాని పన్నుల భారముచే క్రుంగికృశించుచున్న బీదరయితులు మాత్రము నిరాశ జెందకమానరు. భూముల పన్నులను హెచ్చుచేయుట కొకదారి తెన్ను గనుపింపదు. రయితులు తమ భూములను ఫలవంతము గావించుకొనుచో, పన్ను లధికమగు ననుభయము వారిని వేధించుచుండును. అందుచేవారు శ్రద్ధవహించుటకు ప్రోత్సాహము గలుగుటలేదు. రిసెటిల్‌మెంటు జరిగినజిల్లాలలో నెక్కడను, పన్నులను బెంచగూడదని గాని, రయితులు భాగ్యదశ జెందలేదనిగాని, చెప్పిన నిదర్శనము గానరాదు. సంతతక్షామబాధితమగు పశ్చిమాంధ్రదేశమునగూడ రయితులు డబ్బుదాచుకొనుచు, వెలువల నికృష్టజీవనము గడపుచుందు రనియు, వారిపై హెచ్చుపన్నులను విధించుట యవసరమనియు, సెటిల్మెంటు ఆఫీసరులు రిపోర్టులలో వ్రాసియుండిరి. అట్టితరి, పైకి పచ్చగ గనుపించు డెల్టా భూములపై పన్నులను హెచ్చుచేయవలయు నని కోరుట వింతయా? సెటిల్‌మెంటు ఆఫీసరుగా రేమి చెప్పిన నదియే ప్రమాణ మగుచున్నది. విచారణసంఘము నేర్పరచి, అందు ప్రజాప్రముఖులను సభ్యులుగ నేర్పరచిన, సత్యము వెల్లడియగును. శాసనసభవారి యనుమతిలేకుండ, పన్నులను హెచ్చు చేయగూడదను భావము సర్వత్ర ప్రబలియున్నను, ఒక్కరాష్ట్రమం దయినను సరియగు ల్యాండు రివిన్యూచట్టమును నిర్మించినటుల గానరాదు. తొమ్మిదిసంవత్సరముల క్రిందట, సంస్కరణముల జాయింటుకమిటీవారు తమ రిపోర్టులో నిటుల వ్రాసిరి.

"కార్యనిర్వాహక ప్రభుత్వమువారు హిందూదేశ ప్రజలపై పన్నులను విధించుపద్ధతి గూర్చి సాక్షులు పలువురు చెప్పిన ఆక్షేపణలు కమిటీవారికి నచ్చెను. కొన్ని సందర్భములలో పన్నులరేట్లకు సరిహద్దుగూడ కనుపింపదు. ఇతర సందర్భములలో పన్నులను విధించు పద్ధతుల కెట్టి శాసనపు ఏర్పాటు గనుపింపదు. క్రొత్తపన్నులను విధించు ఏర్పాటును శాసనసభవారి అధికారము క్రిందికి క్రమముగ తీసికొనిరావలయు నని, కమిటీవా రభిప్రాయపడుచున్నారు. లాండు రివిన్యూ అద్దెయా, లేక పన్నా అను ప్రశ్నను గూర్చి ఇదమిత్థమను నభిప్రాయమును తెలుపకుండ, లాండు రివిన్యూ రివిజనులను, సాధ్య మగునంతత్వరలో చట్టములద్వారా నిర్ణయింపవలయు నని, కమిటీవా రభిప్రాయపడుచున్నారు. ప్రస్తుతసమయమున, భూములపై పన్నులను విధించుపద్ధతి వివిధరాష్ట్రములలో వేర్వేరు విధముగ నున్నది. కాని కొన్ని రాష్ట్రములలో పన్నుల విషయము కేవలము కార్యనిర్వాహక ప్రభుత్వమువారి ఇచ్ఛపై నాధారపడియున్నది. ఏ పరిపాలనశాఖను ఇంతజాగరూకతతో నిర్వహించుటలేదు. అయినను పన్నులను మోయవలసినవారికి ఈపద్ధతిని నిర్ణయించుటకు హక్కు లేకున్నది. దీనికి సంబంధించిన నియమములు అగమ్యగోచరముగ నున్నవి. పన్నులను చెల్లించువారు వీనిని గ్రహింపజాలకున్నారు. భూముల రివిన్యూ నిర్ణయము, అంచనాపద్ధతులు, పన్నుల మితి, పన్నులను మార్చవలసిన కాలము, పన్నులను పెంచు క్రమము, ఇవిగాక రివిన్యూ చెల్లించువారికి సంబంధించిన ఇతర సూత్రములను చట్టములో పొందుపరుపవలసిన సమయము ఆసన్నమయినదని, కమిటీవారు అభిప్రాయపడుచున్నారు. నియోజకవర్గసంబంధ భూస్వాములు రయితులు మున్నగు గ్రామప్రజలకు సరియగు ప్రాతినిధ్యము లభింపనంతవరకు, ఈశాఖను మంత్రులకు బహుశః స్వాధీనపరుపరు. ఇట్టిమార్పు గలుగులోపల, పన్నుల విధానమును స్పష్టమగు శాసనాధారముపై నిలుపవలయును."

జాయింటుకమిటీవా రిట్టిసలహా నిచ్చి ఎనిమిది సంవత్సరములు దాటి తొమ్మిదవ సంవత్సరము జరుగుచున్నను, పన్నుల నిర్ణయమునందు ప్రాతనిరంకుశపద్ధతులే యింకను అమలులో నున్నవి. అప్పుడు సాక్షులు దెలిపిన ఆక్షేపణ లిప్పటికిని నిలిచియేయున్నవి కార్యనిర్వాహకప్రభుత్వమువారి ఇచ్ఛయే ప్రబలుచున్నది. శాసనసభవారి నిర్ణయముతో నిమిత్తము లేదు. పన్నులరేట్ల నింతవరకు శాసనముద్వారా నిర్ణయింపలేదు. పన్నుల సరిహద్దు నిరూపింపబడినను, దానివరకు పన్నులు హెచ్చింపబడుచునే యున్నవి తొమ్మిదిసంవత్సరముల క్రిందటనే పన్నుల విధానమును శాసనరూపమున స్పష్టముగ నిర్ణయించుటకు సమయ మాసన్నమయినదని జాయంటుకమిటీవారు చెప్పినను, ఇప్పటికింకను వీరి సలహా ఫలింపలేదు. కృష్ణా గోదావరి మండలముల రిసెటిల్‌మెంటును, రివిన్యూ చట్టము గావింపబడువరకు ఆపివేయవలయు నని, ప్రజాప్రతినిధు లెంత మొరలిడినను, లాభముగలుగకపోయెను. క్రొత్తపన్నుల భారమును తొలగించుకొనుటకై రయితులును భూస్వాములును సలిపవలసినప్రయత్నములను సలుపుట ముఖ్య మయినను, స్వపరిపాలనము లభింపనిది ప్రజాభీష్టానుసారముగ పన్నులు విధింపబడుటగాని, ఆదాయవ్యయములు నిర్ణయింపబడుటగాని జరుగనేరవు. అందుచే అన్నియిబ్బందులు తీరుటకును మూలసాధనమగు స్వరాజ్యమును సంపాదించుటకై రయితులును తదితరులును యావచ్ఛక్తిని వినియోగించుటకు సమయమాసన్న మయినది. స్వరాజ్యము లేకుండ, పరులయనుగ్రహముపై నెంతకాల మాధారపడినను ప్రయోజన ముండదు.

మద్రాసు రేవులు

1926-27 సంవత్సరపు మద్రాసు రేవుల రిపోర్టు ప్రకారము, ఈరాజధాని రేవులనుండి ఇతర రేవులకు 556928 మంది దేశీయ నౌకలలో ప్రయాణము సలిపినటుల గనుపించుచున్నది. 2367 టన్నుల బరువు గల 51 నౌకలు, ఇండియన్ రిజిస్ట్రేషను చట్టముక్రింద రిజిష్టరయ్యెను. ఇంతకుపూర్వము 2073 టన్నుల బరువుగల 31 నౌకలు రిజిష్టరయ్యెను. 395 రూపాయిలు ఫీజుక్రింద వసూలయ్యెను. నివేదనసంవత్సరమునందు గాలివలన నెట్టి ప్రమాదము జరుగలేదు. 11 పడవలకు దెబ్బలు గలిగెను. పూర్వపు సంవత్సరమున 39 టికి నష్టము సంభవించెను. బోటుప్రమాదములు గోపాలపురమునందొకటియు, భీమునిపట్టణమునందు రెండును జరిగెను. గోపాలపురమునందు ఎట్టి ప్రాణనష్టము గలుగలేదు. కాని భీమునిపట్టణమునందు 12 మంది పెద్దవారును ఒక శిశువును మునిగిపోయెను. రేవులకు వచ్చినవారును అక్కడినుండి వెడలినవారును గలసి 642302 మంది గలరు. ఇంతకు పూర్వపు సంవత్సరపు సంఖ్య 576328. ధనుష్కోటిలోనే, ఎక్కుడు మంది ప్రయాణికులు ఎక్కుటయు దిగుటయు జరిగెను. ఈలెక్కలో తూత్తుకుడి ప్రయాణికుల సంఖ్య చేరలేదు. రేవుదీపములద్వారా చేకూరిన ధనము 2 లక్షల 98 వేల నుండి 2 లక్షల 95 వేలకు తగ్గిపోయెను.

తూత్తుకుడితప్ప మిగిలిన రేవులలో 6531,510 టన్నులబరువు గల 15302 నౌకలు ప్రవేశించెను. ఇంతకు పూర్వపు సంవత్సరమున 6279484 టన్నుల బరువు గల 16214 నౌకలు ప్రవేశించి యుండెను. రేవులలో ప్రవేశించిన నౌకలలో 100 కి 48 వంతున మాత్రమే పోర్టుసుంకములను చెల్లించెను. వసూలయిన పోర్టుసుంకములు 5 లక్షల 97 వేలనుండి 5 లక్షల 77 వేలకు తగ్గెను. తూత్తుకుడితప్ప మిగిలిన మైనరు రేవుల సముద్రవ్యాపారపు విలువ 40 కోట్ల 2 లక్షలనుండి 38 కోట్ల 38 లక్షలకు తగ్గెను. ఈ రేవులలో కొచ్చిను ప్రథమస్థానము, కల్లికోట ద్వితీయస్థానమును, కాకినాడ తృతీయస్థానమును ఆక్రమించుచున్నవి. వీనికి పిమ్మట వరుసస్థానములను మంగుళూరు, నాగపట్నం, కడ్డలూరు, కన్ననూరు, టెలిచ్చెరీ, విశాఖపట్టణము, పోర్టోనోవో, భీమునిపట్టణము, మచిలీపట్నము, పాంబన్, గోపాలపురము, కళింగపట్టణము, లాక్రమించుచున్నవి. కాకినాడ క్రమక్రమముగ బైకిబోవుచున్నది. విశాఖపట్టణము తొమ్మిదవ స్థానము నాక్రమించినను, హార్బరు నిర్మాణముతో, మేజరు పోర్టుక్రింద జేరి, ఆంధ్రదేశమున అత్యంతప్రాముఖ్యము వహింపకమానదు.

ఫిలిప్పైను దీవులు

ఫిలిప్పైను దీవులకు ప్రెసిడెంటు విల్సనుగారు సంపూర్ణస్వాతంత్ర్యమును వాగ్దానము జేసిరి. విల్సనుగారి విశాలభావమును ఆ సమయమునం దెల్లరును కొనియాడిరి. కాని, ప్రెసిడెంటు హార్డింజిగారేమి, కూలిడ్జిగారేమి, యీవాగ్దానములను మూలద్రోసి, ఫిలిప్పైను దీవులను శాశ్వతముగ నాక్రమించుటకు సంకల్పించుచున్నారు. ఫిలిప్పైను దీవుల కిటీవల నియమింపబడిన గవర్నరు జనరలు స్టిమ్సనుగారు నుడివిన వాక్యములలో, అమెరికావైఖరి వెల్లడియగును. ఫిలిప్పైను దీవులను అమెరికా విడనాడుచో, జపానుదేశము వీని నాక్రమించునను భయమును వీరు వెల్లడిజేసిరి. జపాను కట్టియుద్దేశ్యము లేదని ఎన్నిసార్లు వెల్లడిజేసినను వీరు నమ్మరు. జపానుతో నీవిషయమై అమెరికావారేల సంప్రతింపగూడదు? తగిన ఒడంబడిక నేల ఏర్పరచుకొనగూడదు? స్టిమ్సనుగారి హేతువాదము మామూలు ఇంపీరియలిస్టు వైఖరినే తెలుపుచున్నదిగాని, అంతకన్నను విశాలదృష్టి జూపుటలేదు. ఎప్పటికయినను ఫిలిప్పైను దీవులకు స్వపరిపాలనము నొసగవచ్చును గాని, సంపూర్ణస్వాతంత్ర్యము నొసగుటకు వీలు లేదని, గవర్నరుజనరలుగారు ఖండితముగ దెలుపుటచే, అక్కడి ప్రజలలో తీరని యాశాభంగము కలుగకమానదు. అమెరికా వైఖరి రానురాను మారిపోవుచున్నది. మరియొక యుద్ధమునకు అమెరికా తయారు గావలెనని, అమెరికను అడ్మిరల్ ప్లంకెట్టుగారు చెప్పిన సంగతులను సినేటరు బోరా గారేగాక, ఇతరదేశములవారును ఖండించుచున్నారు. డెయిలీ హెరాల్డు పత్రిక యీ సంగతినిగూర్చి వ్రాయుచు, బ్రిటీషు పాలకులకును, అమెరికా పాలకులకును రానురాను వైరుధ్యము ఏర్పడుచున్నదనియు, దీనిని తొలగింపనిచో, ప్రపంచమున కుపద్రవము గలుగుచున్నదనియు, మందలించుచున్నది. అమెరికను నౌకాదళ కార్యదర్శి ముచ్చటించుచు, ఉన్నచో గొప్ప నౌకాదళముండవలయు ననియు, లేనిచో అసలే లేకుండవలయు ననియు నుడివిరి. వీరికి మధ్యమార్గము కనుపింపదు. అందుచే గొప్ప నౌకాదళమును స్థాపించుటకే వీరు పూనికొనిరట. ఇట్టి విచిత్రపరిణామము ప్రపంచశ్రేయోభివృద్ధికి తోడ్పడజాలదు.

సామ్రాజ్యవాణిజ్యము : ఇండియా

మాంచెస్టరు వాణిజ్యసంఘమువారి రిపోర్టునందు సామ్రాజ్యవాణిజ్యస్థితి ఎటులున్నదో వివరింపబడెను. అధినివేశరాజ్యములు కొన్ని ఇంగ్లండుపట్ల నభిమానము జూపుటలేదని, నవేదిక దెలుపుచున్నది. ఆస్ట్రేలియా, ఇంగ్లండుపట్ల అభిమానము జూపుచున్నటుల గనుపించినను, అభిమానపు రేటును సయితము భరింపనలవి గాకున్నదట. హిందూదేశము మాత్రము యోగ్యముగ ప్రవర్తించుచున్నందులకు, నివేదిక కొనియాడుచున్నది. హిందూదేశమునందు మితి మీరిన రక్షణము గోరుటలేదట. బ్రిటీషు సరకులపై సహేతుకమగు పన్నులనే విధించుచున్నారట. కారణ మేమి? హిందూదేశమునకు స్వపరిపాలనము లేకుండుటయే. విదేశవస్త్రములపైన విధింపవలయునని టారిఫ్ బోర్డువారు సూచించిన పన్నులను, ఇండియాప్రభుత్వమువారు నిరాకరించిరి. వాణిజ్యవిధానమును తన కనుకూలమగు రీతిని నిర్ణయించుకొనుటకు, హిందూదేశమున కింకను శక్తి గలుగలేదు. అంతవరకును, బ్రిటీషుసరకుల కెట్టి యిబ్బంది యు గలుగదు.

అధికారవిభజనము

న్యాయశాఖను కార్యనిర్వాహక శాఖనుండి విభాగింపవలయు నని, కాంగ్రెసు పుట్టిన నాటినుండి యుగోరుచునే యుండెను. ఇండియా ప్రభుత్వమువారీ ఏర్పాటు కామోదమునుగూడ జూపియుండిరి. కాని ఇంతవర కీఏర్పాటు జరుగకుండుట, పరిపాలనావిధాన స్వభావమునకు ఫలితము. మధ్యరాష్ట్ర శాసనసభలో నీవిషయమునకు సంబంధించిన తీర్మానమామోదింపబడెను. హోంమెంబరుగారు దీనికి జవాబు చెప్పుచు, అన్నిరాష్ట్రములకును వర్తించురీతిని ఇండియా ప్రభుత్వమువారొక ఏర్పాటును తయారు చేయ ప్రయత్నించుచున్నారని, నుడివిరి. ఇంకను ఎంతకాలము గడువవలయునో తెలియకున్నది.

ఆయుర్వేదము

కాశీశ్వరరావుగారడిగిన ప్రశ్నకు జవాబిచ్చుచు, ఆయుర్వేదాభివృద్ధికొరకు హెచ్చు సొమ్మును వినియోగించుటకు ప్రభుత్వమువారు పూనుకొనరనియు, ప్రైవేటు ఆయుర్వేద పాఠశాలలను రికగ్నైజు చేయరనియు, ఆరోగ్యమంత్రిగారు జవాబుచెప్పిరి. ఆయుర్వేదాభివృద్ధికై ప్రైవేటు ప్రతిష్ఠాపనలు కష్టపడి పనిచేయుచున్నవి. ప్రభుత్వమువారు స్వయముగ నొనర్చిన ప్రయత్నములు స్వల్పములు. ఇట్టి స్థితిలో ప్రజల ప్రయత్నములకు ప్రోత్సాహ మొసగనిచో, ఆయుర్వేద మభివృద్ధిగాంచజాలరు.

కేంద్రశాసన సభలు

సైమను కమిషనుగూర్చి చర్చ.

తీర్మానముల కనుమతి నొసంగలేదు.

స్టేటు కౌన్సిలులో ముందు చర్చింపబడును.

కలకత్తా, జన 25—సైమనుకమిషనందు విశ్వాసము లేదని తెల్పుచు భారత శాసనసభలో ప్రతిపాదింపదల చిన తీర్మానములకు అధ్యక్షుడు అనుమతి నొసంగలేదు. జయకరుగారి తీర్మానముగూడ నిరాకరింపబడినట్లు ఇంగ్లీషువారు విలేఖరి దెల్పుచున్నాడు. ఆతీర్మానములు గవర్నరు జనరలుగారికి ఫిర్యాదురూపమున లేవని నిరాకరింపబడినవి. కమిషను త్వరలో నియమించినందుకు కృతజ్ఞత దెల్పుచు ఎన్. సి. ముఖర్జీగారు సూచించిన తీర్మానముగూడ యీకారణముచేతనే నిరాకరింపబడినది. గజ్నవి, ఎం. సి. రాజా, డా॥ పర్వర్డిగార్ల తీర్మానములుగూడ ఇదేగతి పట్టినది.

శాసన సభా నిబంధనల ననుసరించియుండునట్లు జయకరుగారు తమ తీర్మానమును మార్చుచున్నారని విలేఖరి దెల్పుచున్నాడు. ఈతీర్మానములు నిరాకరించబడుటచే ఎసంబ్లికన్న స్టేటు కౌన్సిలునందే యీవిషయమై చర్చ ముందుగ జరుగును. లోకనాథ ముఖర్జీగారు (స్వరాజ్యపక్షపక్షపాతి) ఫిబ్రవరి 7 లేక 8 తేదీన తీర్మానమును ప్రతిపాదించును. (ఫ్రీ ప్రెసు)

నికరగ్వా పోరాటము

వేయి నౌకాదళ సైనికులు

న్యూవాసిగోవియా కేగుట

(ఆంధ్రపత్రిక ప్రత్యేకతంతి)

మనగ్వా, జనవరి 28:—అమెరికా ప్రభుత్వమువారు న్యూవాసిగోవియాకు కొండలనక వరులనక అడవియనక 1000 నౌకాదళ సైనికులను నికరగ్వా పోరాటములో పాల్గొనుచున్న స్యాండినో సేనానిపై కంపిరి. కొండలలోను దుర్గములలోను ఇతను 12 నెలలనుండి దాకొనుచున్నాడు. ఆనోట నుండి వెడలగొట్టుటకు ప్రయత్నించుచున్నారు.

విదేశవార్తలు

సోమరులు చాలకాలము బ్రతికెదరు

వృద్ధాప్యమునకు సోమరితనమే కారణము

లండన్, డిశంబరు 25:—సోమరులు చాలకాలము బ్రతికెదరని ప్రొఫెసరు పెరలుగారు కనిపెట్టిరట.

ఇండియాలో ఋషులు శరీరపరిశ్రమ లేక ఉన్నచోటు నుండి కదలకుండ నెమ్మదిగా కాలముగడుపుటచే చాలకాలము బ్రతుక గల్గిరట. నమ్మరానికాలము బ్రతికిరట. నిద్రబోయి ప్రకమోద్యమనే యుండువాడు కల్పాంతమువరకు బ్రతుక వచ్చునట.

ఈగలను కొన్నిటిని సీసాలోపెట్టుటచే అవి యిటునటు తిరుగుటచే పరిశ్రమ ఎక్కువై త్వరలో చనిపోయెనట. సీసాను పూర్తిగ మూసివేసినపుడు అవిరోజుజేయుచు తిరుగుటకు వీలు లేకుండెనట. గడ్డములు పెరిగెనట. ఇదే మోస్తరుగ విత్తనము లుగూడ యుండునని. త్వరగా పెరుగువిత్తనములు కొద్దికాల మే బ్రతుకునట.

జె. చిన్నాదురేగారు ఆంగ్లదేశ చెఱసాలలను పరిశీలించి బర్కెన్‌హెడ్డు ప్రభునిజూచి చెఱసాలసంస్కరణ ముపర మని బర్కెన్‌హెడ్డు ప్రభునితో జెప్పెనట. ఇంగ్లండులో ఆతడు న్యాయవాదివృత్తిలో ప్రవేశించెదరట.

రషియా రాజకీయవేత్త స్లిపీగారిని జంపెనని 20 సంవత్సరములు ద్వీపాంతరవాసము విధించిన రషియావిప్లవకారు డగు సికొరోస్కీగారు చనిపోయిరి.

బ్రిటిషు పారిశ్రామిక సంఘములో అన్నిస్థలములు ఆక్రమించుకొనబడినవి.

ట్రాట్స్కీగారి ప్రవాసమునకు జినీవీవుగారే స్వామిద్రోహగ పనిజేసి కారకులైరట.

జపాను ఎన్నికలు

టోకియో, జనవరి 22:—ఫిబ్రవరి 20 తేదిని జపాను ఎన్నికలు జరుగును.

ఆయుధవిసర్జనము - బ్రిటీషు లేఖ

పత్రికాభిప్రాయములు

లండన్, జన 21:—గ్రేటుబ్రిటను ఆయుధవిసర్జనము నకు జేసిన ప్రయత్నములను దెలుపుచు లోకజ్ఞానముతో కార్యరూపమునుదాల్చు ఏర్పాటులను బ్రిటను చేలిపినదనియు జనీవాలో జరుగు చర్చలకుగూడ ఈభావములే ప్రబలుచో కార్యము మరింతచులకనగా పరిష్కారమగునని డెయిలీటెలిగ్రాపు పత్రిక దెలుపుచున్నది. జాతిసమితిలో ముందుండబోవు బ్రిటిషుప్రతినిధులకు మార్గదర్శకముగ బ్రిటిషువారంపిన లేఖయుండును. గ్రేటుబ్రిటను ఇదివరకే విస్తారముగ ఆయుధ పరికరములను తగ్గించెను. ఇక తగ్గించలేదు. మధ్యవర్తి పరిష్కారములో గ్రేటుబ్రిటను అందరికంటె ఎక్కువగా ముందంజవేసినది. ఆయుధవిసర్జనములోగూడ గ్రేటుబ్రిటను ఇంతకంటె ఎక్కువజేయలేదు. ఇదివరకే ఎంతయో ఎక్కువగా జేసినది. వాషింగ్టను సభకు పూర్వమే తనంతటతాను గ్రేటుబ్రిటను 700 యుద్ధనౌకలను చీల్చివేసెను. పీకులాడకుండ యుద్ధనౌకలు నాదున్న నౌకాదళములో సగమును నాశనముజేసినది. పిదప వాషింగ్టనుసభ వచ్చినది. ఇంకను తగ్గించుటకు బ్రిటిషుప్రతినిధి ఒప్పుకొనెను. ఇంగ్లండును బట్లండుయుద్ధములో రక్షించిన గొప్పనౌకలను ఇంగ్లండు నాశనమొనర్చినది. అనవసరముగ బ్రిటనును నిందించవలసినదిలేదు. ఆసంగతిని మరచిపోగూడదనియు, యిలకనగ చూడరాదనియు టైమ్సుపత్రిక దెలుపుచున్నది.

అమీరు అమానుల్లాగారి ఇంగ్లండు కార్యక్రమమును గూర్చి ఆలోచించుచున్నారు.

ఏడెనురక్షణ ఏర్పాటును వైమానిక మంత్రివర్గ పరము జేసిరి.

స్యామో పరిస్థితులు

న్యూజిలండు ప్రకటనము

(ఆంధ్రపత్రిక ప్రత్యేకతంతి)

లండన్, జనవరి 23:—స్యామోపరిస్థితులు విషమించుచున్నవి. పెక్కు సంవత్సరములవరకు బాగుపడకుండ స్యామెలో మహాఘోరమును గావించిరి. కొంతవరకు యూరపియనుల అసంతృప్తి అల్లరులకు కారణము. మద్యమును నిషేధించుటచే వారికి అసంతృప్తి ప్రబలినది. దేశీయులు తయారుచేయు కొబ్బరికారను విక్రయించుటచే ఈయుద్యమము బయలుదేరెను. అరునెలలబట్టి ఓరిమి చెట్టితిమిగాని ప్రయోజనము లేకపోయెను. ఎవరో కొద్దిమంది యూరపియనుల కొఱకు దేశీయులను ఉపేక్షజేయక వారి కనుకూలముగనే పరిపాలనము జరుగునని న్యూజిలండు ప్రధానామాత్యుడు కోట్సుగారు దెలిపెను. ఈలోపుగ ప్రవాసమున కంపబడిన ముగ్గురిలో ఒకరిని అమెరికనులకు సంబంధించిన స్యామోలో దిగనీయలేదు. న్యూజిలండు పరకులను స్యామోదేశీయులు బహిష్కరించుట కారంభించిరట.

కూచిబిహారు మహారాణి స్వస్థతగా నున్నది. ఇంకను మంచమునుండి లేచుట లేదు. ఎప్పుడే ఛాయాపటము తీయుటకు లేవరట. ఆమెకొడుకు కూచిబిహారు యువరాజుగూడ గుఱ్ఱమునుండి పడెనటగాని గాయములు తగులలేదట.

అఖిల అమెరికామహాసభ

హామన్నా, జనవరి 22:—అంతర్జాతీయ శాసనములను గూర్చి చర్చించుచు అమెరికాదేశములో ఏ రాజ్యమువారును ఇంకొకరాజ్యము వ్యవహారములో జోక్యము కలుగజేసికొనరాదని తీర్మానించిరి. క్యాలియనువిధానమును చర్చించుటకు హ్యూజేసుగారి కభ్యంతరము లేకుండెను.

అఖిలఅమెరికాసభ సంఘాధ్యక్షపదవిని ప్రతిసమయమున అమెరికాకే ఇవ్వక ఈసంఘములో జేరిన అన్నిజాతుల వారికి అక్షరములప్రకారము ఇవ్వవలెనని మెక్సికోప్రతినిధి దెలుప అందరకును ఆశ్చర్యముకల్గెను. కాని ఈసూచనను అవలంబించువారు లేరట.

టర్కీలో గోబీ యుద్ధనౌక మరమ్మత్తును జేయు విషయములో తుర్కమ్ అధికారులు కొందరు లంచము తినిరని విచారణ సల్పి వారినందరిని శిక్షించిరి.

తోఖంసైనూనికుడు టూల్గానుండి ఆఫ్రికాకు బయలుదేరిరి. బెంగాజీ 21 తేదిని జేరిరి.

ఐరిషుఫ్రీస్టేటు ప్రభుత్వము రిపబ్లికనుగాయనియడుగ అసంగతి ఐరిషుఫ్రీస్టేటుప్రజలు నిర్ణయించుకొనవలసిన విషయముగాక తనను సంబంధించినదిగాదని అమెరికాలో దెలిపిరి.

క్యూబాలో పంచదారను గ్రంతకంటె ఎక్కువగా పండించరాదని యుత్తరువుచేయుచున్నారు. 4000000 టన్నులను తయారుచేయవలెనట.

జాతిసమితి రానురాను ప్రపంచశాంతికి ఆధారమగునని యదు, వానిమాట కెదురాడువా డుండరనియు చాంబర్లేనుగారు దెలిపిరి.

ఇండియా, ఈజిప్టు

నెహరూగారు

కెయిరో, జనవరి 22:—ఇండియా ఈజిప్టుదేశములు రెండును స్వాతంత్ర్యమునకు పోరాడుచున్నవి. ఈజిప్టులో నిచిత్రములను మాచిపోవుటకు నేను రాలేదు. స్వతంత్ర్యమును బడయుటకు ఈజిప్టుజేసిన ప్రయత్నము లెంతవరకు విజయముగాంచెనో కనుగొనుటకు స్వయముగవచ్చితిని. ఈజిప్టునాయకులను గలిసికొని ఈజిప్టుభారతదేశములకు పరస్పర సంబంధము నేర్పరుచుకొనవచ్చితిని. ఇద్దరుకలిసి పనిచేయుటకు వీలగునని నెహరూగారు ఎలాజారువిశ్వవిద్యాలయమువారు ఇచ్చిన స్వాగతము సందర్భమున ప్రత్యుత్తరంబిడిరి. ఈ సహకారమునకు విశ్వవిద్యాలయమువారు సంతసించిరి.

పరీక్షసమయము

(ఎన్నికలు) వచ్చుచున్నవి

"కార్మికపక్షమువారు ఐకమత్యమును జూపవలెను"

మగ్డొనాల్డుగారి ప్రకటనము

లండన్, జనవరి 23:— ఈసంవత్సరము కార్మికపక్షమునకు పరీక్షసమయము. ఎన్నికలలో నెగ్గుటకు కార్మికపక్షమువారు ఎక్కువ ఐకమత్యముతో పనిచేయవలెను. 12 మాసములనుండి కార్మికపక్షములో చీలికలుబయలుదేరెను. తప్పులను బట్టి విమర్శకులు తమఇష్టమువచ్చినటుల విమర్శించిరి. కానీ కార్మికపక్షముయందు మమకారమున్నవారు తిరుగబడవలసికొనలేదు. ఎన్నికలు వచ్చుచున్నవి. లెప్పుపక్షము రైటుపక్షము అని విభజనలుండరాదు. అందరు ఏకముగా పనిచేయవలెనని మగ్డొనాల్డుగారనిరి. లేనిచో ప్రజలను మోసబుచ్చినవారగుదుము

జయకరు ప్రకటనము

(బీమాసర్వీసు)

లండన్, జనవరి 23:—బ్రిటిషుపత్రికలు జయకరు ప్రకటనమునకు ప్రాముఖ్యమునిచ్చుచున్నది:—భారత సామ్రాజ్య సభ్యులకు గౌరవముగ మార్పులను కమిషను కార్యక్రమమును మార్చిన సహకారముండవచ్చుననుకొనుచున్నారు. కార్మికపక్షమువారుగూడ ఆపద్ధతుల ప్రకారమే రాజీకి ప్రయత్నించిరి. కాని పండిత మోతీలాలు నెహరూగారు తీవ్రముగ దానిని ఖండించుటచే ఆ ఆశ లడియాసలైనవి.

బహిష్కరణోద్యమము తీవ్రముగా లేదనియు హరతాళములు, బహిష్కరణప్రయత్నములు పైపైసూచనలే యని జయకరుప్రకటనము దెలుపుచున్నదట.

సర్ జాన్ సైమనుగారు రాజీకిసిద్ధముగానున్నను భారతీయుల సహకారమునకు ఏసదుపాయములైన జేయ సంసిద్ధులుగానున్నను అట్టిసూచనలను జేయరాదని ఇండియా కార్యాలయమువారును సర్ జాన్ సైమనుగారును ఒడంబడికజేసికొనిరట. ఇది ఇదివరకే జరిగెనట. బహిష్కరణము ప్రబలముగ నున్నదని తెలుపుసూచనలను ప్రకటించరాదట. ఇంగ్లండునుపచ్చి ఇండియాకార్యాలయమువారితో ఆలోచించి కమిషనరులతో సంప్రతించి రాజప్రతినిధి సలహాతోగాని లేక ఆతని ప్రతినిధి సలహాను బడసిగాని తానేమిచేయదలచుకొన్నదీ తెలుపరాదట. దీనినను సరించి డిల్లీసభలో సెలక్టు కమిటీ ఏర్పాటు కీ తీర్మానమునే ప్రవేశపెట్టిరట. రిజర్వు బ్యాంకుబిల్లు సంస్థానాధీశ్వరుల సంఘముతోనే అసంబ్లీపని పూర్తిగ నుండునని ఇండియా కార్యాలయముతో దెప్పిరట. రాజ్యాంగవిధానమునుగూర్చి ఏకాభిప్రాయమునకు రాలేక తమభిన్నాభిప్రాయములను గప్పిపుచ్చుటకు ఇట్లు ఎత్తును భారతీయులెత్తిరని ప్రెడరికు వైటుగారన్నది నిజమే యని బ్రిటిషువారనుచున్నారు. ఈ రాజ్యాంగవిధానమునుగూర్చి ఆలోచించుటకు డిల్లీలో అన్నిపక్షములవారును సమాశేషమునుండు వారిలో వారికి తగాదాలు పడునని ఆశించుచున్నారు. ఈ సందర్భములందేసి రాబోవు ఆదుమాసములు ఇండియాకు చాలముఖ్యమైనవి. రాజ్యాంగవిధానమునకు ప్రయత్నములనుజేయుచు ఎంతవరకు బహిష్కరణము నిలబడునో చూడవలసియున్న దనుచున్నారు.

వైమానికయుద్ధము వీలులేకుండ జేయు సాధనమును డేనులు కనిపెట్టిరట. ఆకసముమీద గాలితో నింపిన గాలిసుమ్మటములను బంపిన అవి శత్రువులన్నిటిని ప్రేలునటులజేసి చుట్టుప్రక్కల గ్రమ్ముకొని విమానములను ముట్టడించి తప్పక నాశనముజేయునట.

జపానులో బ్రకేటో అగ్నిపర్వతము మరల ఆలజడిని కలుగజేయుచున్నదట. ప్రజలు తలదాచుకొనుటకు ప్రయత్నించుచున్నారు. 1882 లో కడపటిసారి ఈపర్వతము బ్రద్దలైనది. ఇది బ్రద్దలగుచో రెండుజిల్లాలకు ముప్పుగల్గునట.

న్యూయార్కులో శీతవాతము తీవ్రముగా వీచుచున్నవి. దానిచే పెక్కునౌకలు ఆలస్యమైనవి.

బ్రిటిషు రైతులు తమక్షేమమునకు బాటుపడువారికే ఓటు జేసెదరట. టోరీలు ఎన్నికలలో నెగ్గినపిదప రైతులకిచ్చిన అభయములను మరచిరట. అందువే ఆసంతృప్తి బయలుదేరినది. ఇట్లు బెదరించి టోరీపక్షమునుండి ఎక్కువ అభయములను బడయుటకు ఎత్తిఎత్తి అనుచున్నారు.

క్రొత్తశాసనములచే ప్యారిసులో 84000 క్రొత్తమంది ఇటలీ, స్పెయినువారు ఫ్రెంచిపౌరులుగ ఎంచబడిరి.

"సైమనుకమిషను బహిష్కరింపుడు-హరతాళము గావింపుడు"

ఫిబ్రవరి 3, 17వ తేదులందు ప్రజలకర్తవ్యము

3 తేది సాయంత్రము 6 గం॥ తిలకు ఘట్టమునందు బ్రహ్మాండమగు సభ జరుగును

కాంగ్రెసు నాయకు లందరు నుపన్యసింతురు

చెన్నపురిపౌరులు వేలకొలది సభకు విచ్చేయ ప్రార్థితులు

అట్లాంటికు పయనములో బ్రిటిషు విమానములో పోటీ సల్పుటకు జర్మను విమాన మొకటి క్రొత్తగా తయారగు చున్నదట.

నౌకా సైనికశాఖలలో సంగతులను అధికారులు నివర్తింపకుండ యునైటెడ్ స్టేట్సువారు కఠినశాసనములను జేయుచున్నారు. ఈ శాఖలలో జరుగుచున్న వ్యవహారాలు [illegible] టికి తెలియకుండుటకును తమకు ఎక్కువసొమ్ము [illegible] సైనిక నౌకాదళాధికారులు గోలబెట్టి సొమ్మును దీసికొనకుండుట కుద్దేశించి రనుకొనుచున్నారు. సైనిక నౌకాశాఖకు సంబంధించిన కష్టములను లోటులను దెలుపుకొన్న యధికారులకు తగిన ప్రాయశ్చిత్తమగుచున్నది.

యూరపు ఆర్థికపరిస్థితులు బాగుపడుచున్న వనియు బ్రిటిషు పరిశ్రమలు అభివృద్ధిగాంచుచున్న వనియు జర్మనీ ఫ్రాంకు, బ్రిటను అంతర్జాతీయవర్తకమును ఆటంకపరుచుటచే నష్టపడిరనియు పొరుగువారి ఐశ్వర్యమును జూచి ప్రజలు అసూయపడుట మానిరనియు క్రూప్రభువు దెలియజేసెను.

ఎద్దు తప్పిపోయి మీద పడుట

మ్యాడ్రిడులో పశువులను వధ్యగృహమునకు గొంపోవుచుండగా, ఒక ఎద్దు తప్పించుకొని వారిపోయి వీధులవెంట పరుగెత్తి బీభత్సమును జేయుచుండెను. ప్రజలు భయకంపితులైరి. పోలీసువారు మోటారుసైకిళ్లమీద ఎద్దును వెన్నంటిరి. కాని అయ్యది లక్ష్యముచేయలేదు. ప్రజలలో ఒకడు తనపైనున్న చలిచొక్కాను దీసివేసి ఆ ఎద్దును ఆటకాయించి కూడ నున్నవారిని కత్తినిదెమ్మని కత్తితో ఆ ఎద్దును పొడిచివంపెను. అంతటితో ప్రజలు శాంతపడిరి. ఆతనికి బ్రహ్మరథము బట్టిరి.

ఇంగ్లండువరదలు

రగ్బీ, జన 28:—ఇంగ్లండులో వరదలువచ్చు సూచనలు లేకుండెననియు నదులు పరిగానే యున్నవనియు, ఇదివరలో వేసిన 50,000 పౌనులు చందాగాక ఇంకొక 40000 పౌనులు చందా వరదలసహాయార్థము వేసిరనియు దెలియజేసిరి. ఈవారము థేమ్సునది కనిపెట్టి చూచెదరట. ఈవారాంతమున బంగాళాలకు నీరు తగులదేట. వరదలచే పాడైనచోట్ల సానుభూతితో సహాయముచేయుచున్నారు. మరల సామానును దెచ్చుకొనుచున్నారు. ఇండ్లను బాగుచేయుచున్నారు.

అమెరికా యుద్ధధ్వని

(ఆంధ్రపత్రిక ప్రత్యేకతంతి)

కూలిడ్జిగారు

లండన్, జనవరి 24:—యునైటెడ్ స్టేట్సును వారితో పోటీచేయు వర్తక పోటీదారులకు యుద్ధము వచ్చునని సూచించుచో యునైటెడ్ స్టేట్సు వార్తాపత్రికలుగాని మరే దేశమువారుగాని అట్టి ప్రకటనములను నిజముగా ఏల దీసికొనవలెనో దెలియకున్నదని కూలిడ్జిగారనిరి. కాంగ్రెసువారు డబ్బు అడిగినపుడల్లా ఏదోసేరములను నౌకాశాఖపై దెచ్చుచున్నారని ప్లంకెటుగా రనుటచే కూలిడ్జిగా రిట్లుజెప్పిరి వాగ్బంధము జేసితిమని అపవాదము రాకుండ వాక్స్వాతంత్ర్యము నిచ్చుచున్నారము. ప్రజలు తమ ఇష్టమువచ్చినటుల యభిప్రాయములను దెలుపవచ్చును. అమెరికా జాతిరక్షణకు బాధ్యులైనవారు దేశక్షేమమును గూర్చియే కృషిసల్పవలెననిరి. ఆమానుల్లా రాజదంపతులు సైనులో కన్నాటుప్రభుని కలిసికొని ప్యారిసు కేగిరి.

పోర్టు విమానము బయలుదేరినదట. సరాసరి మియామికి పోవునట.

ట్రేడ్ యూనియను కాంగ్రెస్ జనరలు కవున్సిలు యజమానులతో చర్చను సాగించుటకు నిశ్చయించుకొనిరి. కుక్కుగారు ఆరుగురు సభ్యులు చర్చ గూడవనుచున్నారనిరి.

బెంగాలు విభజనమువంటి ఆందోళన జరుగవలెను

బి. సి. పాలుగారి ఉపన్యాసము

[illegible] బిపినచంద్రపాలుగారు నిన్నసాయం [illegible] ప్రస్తుత రాజకీయపరిస్థితులగూర్చి ఉపన్యసించు[illegible] ఎస్. శివ్వాగారు అధ్యక్షత వహించిరి. ప్రస్తుతపరిస్థితులు యిట్లు మన అదృష్టము కొద్ది సంభవించినవి. సైమను కమిషను ధర్మానా అన్ని రాజకీయపక్షము లేకమైనవి. బెంగాలు విభజనమునాటి చరిత్రనుండి మనము గుణపాఠము నేర్చుకొనవలసియున్నది. బెంగాలు విభజనము గొప్ప ఆందోళనలేవనెత్తెను దాని ఫలితమున విభజనోద్దేశమును ప్రభుత్వమువారు వదలుకొనిరి. సైమను కమిషను చరిత్రగూడ అట్లే యుండును. మన మనోధైర్యము బలముపైనే యది ఆధారపడియున్నది. సైమను కమిషనువలన మనకేమి నష్టము గలదని కొంద రడుగుచున్నారు. దీనివలన మనకు నష్టములేదుగాని బ్రిటిషు సామ్రాజ్యమునకే కష్టము కలదు. బ్రిటిషుప్రభుత్వమువారేమి జేయుచున్నారో వారికే తెలియదు. 1917 సం॥ పార్లమెంటరీ ప్రకటనయందలిమూలసూత్రమునకిప్పటి చర్య కేవలము విరుద్ధముగనున్నది. ఇండియాకు బ్రిటిషు సామ్రాజ్యమునందుండు యితర స్వపరిపాలక దేశములతో సరిసమానమగు ప్రతిపత్తి నొసంగుట కది యుద్దేశింపబడినది. ఆ ప్రకటనయందు బ్రిటిషుసామ్రాజ్య కాంక్షకును భారత జాతీయాశయములకు సమన్వయము కుదుర్చబడెను. స్వాతంత్ర్యదేశమయి విడిగా నుండుట కన్న స్వేచ్ఛనుబడసి సామ్రాజ్యసమితియందు చేరియుండుటయే వంచిది. స్వాతంత్ర్యజాతుల సమితియే ఆదర్శనీయమగు సామ్రాజ్యము. బ్రిటిషువారు ప్రభువుగారు ధర్మమునే దలచియున్నచో భారతీయులనుగూడ సంఘమునందు నియమించియుందురు. 1917 సం॥ చట్టమునందు కేవలము పార్లమెంటరీ కమిషనే నియమించవలెనని నిర్ణయించియుండలేదు. అట్లుగలదని యూరోపియనులలో నెవరైన రుజువుచేయగలరా? జేయలేరని సవాలువేసి చెప్పగలను. మదరాసు కాంగ్రెసులో గావింపబడిన స్వాతంత్ర్యతీర్మానమునకు నేనంగీకరింపను కాని అది సయిమను కమిషనుపెగల ద్వేషాతిశయముచే గావింపబడినదని నానమ్మకము. భారతీయుల సంతృప్తి చక్కనిసామ్రాజ్యవిధానముగాని ఆగ్రహము రగుల్కొల్పుటకానేరదు. రాజకీయజ్ఞానముగల ప్రతివారును యీ కమిషనుతో నెట్టిజోక్యము కలిగించుకొనరాదు. అందరు గలసి బహిష్కారమును జయప్రదముగ జరిపినచో సంఘమువారు వేరొకసారి ఇండియాను రాకుండజేయగల్గుదుము." అని పాలుగారు జెప్పిరి.

సరోజినీదేవిగారి హెచ్చరిక

కలకత్తా, జన 23:—ఫిబ్రవరి మూడవ తేదీన హర్తాళు గూర్చి నేడు కలకత్తా దక్షిణభాగమునందు సభలో సరోజిని నాయుడుగారు రుపన్యసించిరి. మన పరిపాలకుల నిరంకుశత్వమును నిరసించుట కిది యేర్పడినది. మన గెలుపోటములు మన ఐకమత్యబలముపై నాధారపడియున్నవి. మారాష్ట్రప్రతినిధు లెవ్వరు సంఘమునొ యిటు సాక్ష్యము జెప్పరని వంగదేశమంతయు ఐక్యకంఠముగ పలుకవలెను. ఒక్క వంగీయుడు సాక్ష్యము జెప్పినను వంగదేశ మంతకు అవమానముగ నెంచవలెను.

సైమనుకమిషను బహిష్కారము హర్తాళ్ జయప్రదముగజరుపుటకు 5000 మంది వాలంటీరులు కావలెనని సుభాసుచంద్రబోసు వంగరాష్ట్ర కాంగ్రెసు సంఘ్యాక్షులు ప్రకటించిరి.

పంజాబు సర్వపక్షసమావేశము

లాహోరు, జన 28:—పంజాబులో వివిధ రాజకీయపక్షముల సమిష్టిసమావేశము డా॥ మహమ్మదు ఆలంగారింట జరిగెను. కాంగ్రెసు ప్రతినిధులు కిలాఫతుప్రతినిధులు క్రొత్తగా యేర్పడిన ముస్లిములీగువారు శిక్కులీగువారు వచ్చియుండిరి. అన్ని పక్షములవారు గల బహిష్కరణ సంఘమొకటి యేర్పడెను. మాల్వి అబ్దులుకాదరుగారు అధ్యక్షులు. డా॥ ఆలంఖాను చందు అజ్జలహకు, అచింతరాముగార్లు కార్యదర్శులు. సైమను కమిషను బహిష్కారము గూర్చి యీ పంఘాధ్యక్షులును పంజాబు కాంగ్రెసు అధ్యక్షులును కలసి ప్రకటనల గావింతురు. కార్యము జరిపింతురు. శాసనసభలో జాతీయపక్షమువారు సభలకు హాజరాదనియు ప్రజలు ఫిబ్రవరి 3-వ తేదీన హర్తాళ్లు జరుపవలెననియు హెచ్చరించుచు ప్రకటింతురు. పంజాబులో అన్ని సంస్థలును యిందువిషయమున హెచ్చరింతురు.

సైమనుసంఘము-దక్షిణ సంచారము

మధుర, జన 25:—సర్ జాను సైమనుగారు కజీవరం తంజావూరు మధుర నగరములకు గూడ వత్తురని తెలియుచున్నది. వారు వచ్చెడి తేదీలు తెలిసినపిదప ప్రత్యేకముగ రోజులు, నందు హర్తాళ్ జరుపు ఏర్పాటులు జేయుదురు.

(ఫ్రీప్రెసు.)

కమిషన్ను బహిష్కరింపవలెను, శాసనసభల విడువరాదు

లజపతిరాయిగారు జయకరు తీర్మానమున కంగీకరింపకుండుట

నూతన ఢిల్లీ, జనవరి 24:—లాలా లజపతి రాయిగారు అసోసియేటెడు ప్రెసు విలేఖరితో సయిమను కమిషను పూర్తిగా బహిష్కరించవలెనని తమ అభిప్రాయమును దెలిపిరి. కాని శాసనసభలమాత్రము బహిష్కరింపరాదు. శాసనసభోపసంఘములకు నాటిపనికి ప్రతిబంధకము లేర్పడుచరాదు. బ్రిటిషు ప్రభుత్వమువారు శాసనసభలద్వారా ఇండియా పైసయినికాధికారమును చేజిక్కించుకొని బ్రిటిషు వర్తకమును అభివృద్ధిజేసికొన జూచుచున్నారు. కాంగ్రెసు వర్కింగు కమిటీవారు కాంగ్రెసు తీర్మానమూర్చి పునరాలోచనజేసి, జాతీయహక్కులను కాపాడుటకున్న శాసనసభ్యులను శాసనసభలలో నుండి నిచ్చి భారతదేశము యింకను దోపిడి అయిపోకుండకాపాడునట్లు జేయవలెనని కోరుచున్నాను అని జెప్పిరి. జయకరుగారి తీర్మానము ప్రస్తుతస్థితికి తగియుండలేదనియు, దాని నంగీకరించినట్లు రహస్యముగ వారికి తాను వ్రాసియుండలేదనియు జెప్పిరి.

(ఆ. ప్రె.)

పంజాబురాష్ట్రమునందు బహిష్కరణ ప్రయత్నము

శ్రీమాన్ యస్. శ్రీనివాసయ్యంగారు పంజాబు కాంగ్రెసు కమిటీ కార్యదర్శికిట్లు పంపదేశమంపిరి:—

"అఖిల పక్ష బహిష్కరణ సంఘమును స్థాపించినందులకును, లీను బహిష్కరణ హరతాళ తీర్మానము జాపొందించినందులకు సాధన్యవాదముల తెలియ జేయుదు. పంజాబు క్షేమము స్వాధీనమునను పాంచాల దేశమువలన భారత వర్షము సంయుక్తమును, స్వాధీనముగాగలదు."

ధర్మస్థాపనోద్యమము

ఇది మిమ్మును, దేశమును రక్షించును. సమాజమును ముఖ్యప్రయోజనములను నెరవేర్చురీతిని ఉంచునది ధర్మము. ప్రతిపురుషుడుగాని స్త్రీగాని సమాజముగాని యేవిధముగనను క్షీణించకుండ చేయునది ధర్మము. జీవిత కూర్పములు క్రియాపద్ధతులు ఊహలు సమాజముయొక్క జాతీయలక్ష్యములనుపరించియుండవలెను. లేనిచో జాతీయ క్రియాధర్మము చెడిపోవును. మన ధర్మము చెడిపోయి మనము దానిని మరచిపోయి విజాతీయ ధర్మము నవలంబించినచో మన జాతీయత మారదా? మతము ధర్మముయొక్క ఒకభాగము. ఉచిత [illegible] యనము విద్యాభ్యాసము నిత్యకర్మాచరణము నియమములు మార్గములు అనువాటివల్ల ధర్మము పోషింపబడవలెను.

విశాఖపట్నము.
ధవళేశ్వరంమకాం
21-1-1928.

జ. మంగయ్య

కృష్ణాగోదావరి జిల్లాల రీసెటిల్మెంటు

గవర్నమెంటు రిపోర్టు

జిల్లాగెజటులో ప్రచురింపబడిన యీక్రింది రీసెటిల్మెంటు విధానపు ప్రణాళిక హోల్డ్సువర్తుగారిచే తయారుచేయబడినది. అందలి ప్రధానాంశము లీడిగు నుదాహరింపబడినవి.

ఇప్పటమలులో నున్న రీసెటిల్మెంటువల్ల తూర్పుగోదావరి, పాతకృష్ణా జిల్లాలలో జనస్వామ్యనూటికి 15 మొదలు 22 వరకు హెచ్చిన దనియు, ఈ జిల్లాలలోని వర్తకవ్యాపారములు చాల యభివృద్ధినందినవనియు రాకపోకల సౌకర్యములు బాగుపడిన వనియు, యీరీసెటిల్మెంటునకు పూర్వపుదినములలో కంటె ఇప్పుడు ప్రజలు భోగ్యవస్తువుల కెక్కువద్రవ్యము వెచ్చింపగల్గుచున్నా రనియు, గవర్నమెంటు లెక్కలవల్ల తేలుచున్నది భూస్వామ్యములు నూటికి 19 వంతునను, నూటికి 9 వంతునను సదరు జిల్లాలలో వృద్ధినందినవి.

నేద్యము చేయబడు విస్తీర్ణము 8, 26, 221 యకరములు హెచ్చినది. కాలమానవిపరీతము లేమియు యీరీసెటిల్మెంటు మధ్యకాలములో లేవు రెమిషన్లవల్ల గాని, నిర్బంధపు పిటాట్టీల వల్ల గాని మొత్తము ఆదాయములో మార్పు లేమియు లేవు. ఇదివరకు కంటె గ్రామాలలో రహితాంగమున కెక్కువ ఋణగ్రస్తత ఏర్పడిన దని చెప్పుట కేమియు ఆధారము లేదు. మీదుమిక్కిలి పూర్వమునకంటె రహితుయొక్క ఆర్థికసంపద కొన్ని విషయములలో హెచ్చుగానే యున్నది. ధాన్యములయొక్క ధర నూటికి నూరు చొప్పునను (అనగా రెట్టింపు) నూటికి 119 చొప్పుననున్న అనగా రెట్టింపుకన్న ఎక్కువయ నుహెచ్చినది. భూములమీద వచ్చెడి గుత్త వసూళ్లుకూడ రెండురెట్లు మొదలు 8 రెట్లువరకును హెచ్చినవి. భూమి ఖరీదుకూడా రెండురెట్లు మొదలు 5 రెట్లువరకు హెచ్చినది. కాని యింతకాలమున్ను గవర్నమెంటు శిస్తు ఏకతీరుగానేయున్నది. కనుక యిప్పు డదృష్టవశమున హెచ్చుగా నమ్మచున్న భూమి ఆయివజులలో ఎంతభాగము ప్రభుత్వము వారు సహేతుకముగా కోరవలయునో నిర్ణయించవలసిన తరుణమువచ్చినది.

కృష్ణా గోదావరిజిల్లాలడెల్టాలలో సూచింపబడిన ధరల రేట్లు:—(ఏ) పల్లపుభూములకు పైన క్రోడీకరించిన పంటల సమృద్ధియంతయును డెల్టాలలోనే కలదు. గోదావరిజిల్లాలో ధాన్యముధర నూటికి 119 చొప్పున హెచ్చినది. కృష్ణాజిల్లాలో నూటికి 104 చొ॥ హెచ్చినది భూమిమీద విధింపబడు శిస్తుకన్న 7 లేక 10 రెట్లు భూమికి గుత్త అయివజు వచ్చుచున్నది. కాని న్యాయ కీర్త్యా శిస్తు రేటుతో సమానముగా ఉండవలెను. తంజావూరు తిరుచునాపల్లి జిల్లాలలో కాల్వలక్రింద నేద్య మగుచున్న డెల్టాలయందు ఇదే విధమగు శిస్తురేట్లు వర్తించుచుండెడివి. కాని యిటీవల నూటికి 18¾ చొ॥ శిస్తు హెచ్చింపబడినది. కాబట్టి గవర్నమెంటు లెక్క వివరముల ప్రమాణమునుబట్టయును, ఇదివరలో యీ సూత్రము వర్తింపజేయబడిన యుదాహరణమునుబట్టియును, ఏ విధమైన సంకోచము లేకయే, కృష్ణా, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలలోని పల్లపుశిస్తులను నిడా నూటికి 18¾ చొ॥ హెచ్చించవలసినదిగా నిర్ణయించుచున్నాను.

ఈ సందర్భములో ఇంకొక విషయము చెప్పవలసియున్నది. అమలులో ఉన్న రీసెటిల్మెంటు కాలమందు 85 వేల యకరములు మెరకభూమి ఆయకట్టుక్రిందికి చేర్చబడినది. ఈ విధముగా ఆయకట్టులో చేర్చబడిన భూమికి హంసాయీ పల్లపు భూముల అతరాపురేటుకన్న ఒక రూపాయి జాస్తిశిస్తు విధించినప్పటికిగూడ ఆయకట్టులో జేర్చుకొనుటకు సంసిద్ధమైనది. ఈ అదనపు ఒక రూపాయ రేటు ఇప్పుడు రద్దు చేయవలయును. ఆయకట్టులో చేర్చబడిన యీ మెరకభూములమీద నిజముగా పల్లపు భూములకు చెల్లింపబడుచున్న శిస్తు కంటె హెచ్చు చెల్లింపబడుచున్నది. కాబట్టి నిజముగా ఎక్కువ ఫలసాయము గల పల్లపుభూములమీద హీనముగా హెచ్చింపబడిన శిస్తురేటు విధించవలయును. కేవలము పల్లపు ఆయకట్టులో చేర్చినంత మాత్రముననే తక్కువఫలసాయము గల మెరకభూములమీదనే పల్లపు రేటుకన్న హెచ్చుగా ఒక రూపాయ విధించినప్పుడు రయితులు చెల్లించుటకు సంకోచించలేదు. గనుక, యిదివరలో విధింపబడియుండిన పల్లపురేటు చాలా హీనమైనదని గ్రహింప మగుచున్నది. కాబట్టి రూపాయికి మూడణాల చొప్పునవరకుగూడ శిస్తురేటు హెచ్చించుట భావ్యమేయని నిరూపణమగుచున్నది. క్రిందితరం భూములకు ఇప్పుడు అమలులో నున్న శిస్తురేట్లు చాలా హీనముగా నున్నందున ఏ విధమైన ప్రత్యేక మినహాయింపుసహాయము చేయవలసిన యవసరము లేదు. పాతరకపు బాపతు పల్లపు భూములలో చాలా వానికి అదనముగా ఒక రూపాయి హెచ్చు విధింపబడినను అదిభూస్వాములు చెల్లించుట న్యాయమని తలంచిరి గనుక క్రింది తరంభూముల శిస్తులు హీనముగానే యుండియున్న వని తెలియగలదు.

డెల్టా - మెరకభూములు (గోదావరిజిల్లా)

మొత్తం యకరములు.	హాలురేటు.	హెచ్చింపబడిన రేటు నూటికి 18¾ చొ॥
1626 యకరములకు	11-0-0 చొ॥	13-0-0 చొ॥
5,836	9-0-0	10-10
10,171	7-0-0	8-4-0
25,472	5-0-0	5-15-0
14-793	4-0-0	4-12-0
18,189	3-0-0	3-8 0
7,243	2-8-0	3-0-0
7,410	2-0-0	2-6-0

యకరములు	ఉన్న రేటు	నూటికి 12½ చొ॥ హెచ్చించినక్రొత్తరేటు
9,634	1-8-0	1-11-0
17,469	1-4-0	1-6-0
24,069	1-0-0	1-2-0
9,731	0-12-0	0-14-0
8,763	0-8-0	0-9-0
860	0-4-0	0-5-0

కృష్ణాజిల్లాలో

వైశాల్యము	ఉన్న రేటు	నూటికి 18¾ చొ॥ హెచ్చు రేట్లు
333	5-0-0	5-15-0
2,724	4-0-0	4-12-0
6,971	3-0-0	3-8-0
3,846	2-8-0	3-0-0
4,438	2-0-0	2-6-0

వైశాల్యము	ఉన్నరేటు	నూటికి 12½ చొ॥ హెచ్చు రేటు
7,518	1-8-0	1-11-0
16,662	1-4-0	1-6-0
27,075	1-0-0	1-2-0
10,641	0-12-0	0-14-0
1,061	0-8-0	0-9-0
వైశాల్యం లేదు	0-4-0	0-5-0

డెల్టా మెరకభూములు

ఈ మెరకభూములు కాల్వల కొట్టకొనలయందును, నదీతరములకు వరదకట్టల మధ్యప్రదేశమందును ఉండుటచేత అనేకవిధములైన పంటలను పండించుచున్నవి. ఈ భూములందుచేత చాలా విలువగలవి భూమికూడ మంచి నల్లరేగడగలది. ఇవి మెట్టపైరులకు చాలా అనుకూలములు. అనావృష్టి బాధ యీ భూస్వాముల కెప్పుడును లేదు. కాల్వలకొసలయందుండుటచేత మిగిలిపోయిన అదనపు నీరు వీరి భూములకు ఉపయోగపడుచుండును. మామూలు రకపు వరిధాన్యము నల్లవరిధాన్యములయొక్క ధర కృష్ణజిల్లాలో నూటికినూరు చొ॥న యున్ను గోదావరిజిల్లాలో నూటికి 115 చొ॥న యున్ను హెచ్చినది. కృష్ణాజిల్లాలో చోళ్లధర నూటికి 118 చొ॥న హెచ్చినది. కృష్ణాజిల్లాలలో భూములధర రెట్టింపు పెరిగినది. గోదావరిజిల్లాలో 4 రెట్లు హెచ్చినది. కాబట్టి సగటున భూమి విలువకుబట్టి చూచినయెడల సగటున చెల్లింపబడుచున్న యీ డెల్టా మెరకభూములశిస్తు చాలాహీనముగా ఉన్నదని బోధపడగలదు. భూములు యేయేవిధముగ కట్టుబడుల కిస్తుబడుచున్నవో సగటు ప్రమాణము నిర్ణయించుటకు సరియైన కట్టుబడుల లెక్కవివరములు లభించలేదు. కాని భూముల బిల్ మక్తావసూలురేట్లను బట్టి చూడగా పూర్వమునకన్న భూమిమీద రెట్టింపువసూలగుచున్నది.

లంకభూముల రేట్లును, పాడుగరేట్లును డెల్టామెరకరేట్లుకు నకలుగానేయున్నవి. పట్టాలు లేనటువంటి భూములను సాలియానా గుత్తయేలములు వేయునప్పుడు నిర్ణయమగుచున్న గత 5 సం॥ రముల అయివజులను గమనించి దామాపాయి శిస్తురేటును దానితో పోల్చిచూచినయెడల యీశిస్తురేటు ఎంత సమంజసముగా నున్నదో తెలియగలదు.

పట్టాభూములయిన లంకభూములు,	
పాడుగలమీద సగటురేటు య 1-కి	6-15-10
గుత్తకిచ్చిన లంకలు పాడుగలమీద దామాపాయిరేటు	18-4-1

సముద్ర తీరము వెంటను, కాల్వల కొనలందును కొన్ని మెరక భూముల చీలికలు కలవు. కాని యిని చాలానిస్సారములయినవి. చవుడురికి పోవుచుండును. నీటి ముంపుకలపాలగుచుండును. కాని యీ భూములు మెరక పంటలకుకూడ పనికిరావని తీసివేయబడినవి. డెల్టాభూముల మురుగునీరు వీనిని బాధించుటచేతను చవుడురికిపోవుటచేతను మెరకపంటలకు అనుపయోగము లని లెక్కలలోనుండి తొలగించబడినవి. ఈ భూములకుకూడా కాల్వనీరు పారుదలచేసినయెడల యీ భూములకు చవుడిరికిపోవుట తగ్గిపోయి ఫలవంతములగునను ఆశతో రహితు లీభూములవల్ల ఫలసాయమును ననుభవించకున్నను, తమ పట్టాలను వదులుకొనక యధారీతిగానే యుంచుకొన్నారు. ఈ ప్రాంతములందలి జనసంఖ్యకూడా చాలాహీనముగానున్నది. మచిలీబందరు తూర్పుకోస్తా వెంబడిన్నుండి కలిడిండికి చుట్టుప్రక్కల గ్రామాదులలోను కైకలూరు తాలూకాలోను అనులాపురం తాలూకాలో తూర్పు దక్షిణములందు గల గ్రామములందును యీ శిస్తురేటు వసూలుచేయుట కష్టసాధ్యముగానున్నది. కాబట్టి యీ ప్రాంతభూములకు రేటును కొంచెముతగ్గుగా హెచ్చుచేయవలయును ఈభూములన్నియు క్రిందితరం భూములలో చేరును. రు 1-తి-0 రేటులోను అంతకు తక్కువ రేటులోను చేరును. కాబట్టి మొదటి 8 తరముల భూములమీద మాత్రము శిస్తురేటు నూటికి 14¾ చొ॥ హెచ్చించి క్రిందితరములు భూములమీద శిస్తురేటు నూటికి 12½ చొ॥ మాత్రము హెచ్చించవలయును. నేనున్ను నా సహాయోద్యోగులును కలిసి యీప్రాంతములందు చేసిన దరియాప్తులన్నిటను కమ్మెంటు రికార్డు లెక్కలవల్లను యీ పలహాలను నేను చివ్వగల్గినాను. కాని యీ ప్రాంతముల 8 తరం క్రిందితరం భూముల విషయములో ధర చాలా హీనముగా నున్నది.

ఈ క్రిందితరం భూముల వైశాల్యము 1,289,256 యకరములున్నది. నూటికి 12½ చొ॥న వరకే శిస్తు హెచ్చింపుచేసి నిలిపివేయుటవల్ల అయ్యే వెరళి కిమ్మతు రు 8,540.

డెల్టాపల్లం - గోదావరిజిల్లా

వైశాల్యం	ఉన్నరేటు	క్రొత్తరేటు
9,914/19	12-0-0	14-4-0
49,137/18	10-0-0	11-14-0
63,266/109	9-0-0	10-10-0
79,965/101	8-0-0	9-8-0
64,861/92	7-0-0	8-4-0
45,735/253	6-0-0	7-2-0
31,661/195	5-0-0	5-15-0
17,179/326	4-8-0	5-4-0
10,316/80	4-0-0	4-12-0
5,351/8	3-8-0	4-2-0
3,068/22	3-0-0	3-8-0
	2 8-0	3-0-0

కృష్ణా జిల్లా

వైశాల్యం యకరములు.	ఉన్న రేట్లు	క్రొత్తరేటు
454	10-0-0	11-14-0
7,219	9-0-0	10-10-0
33,700	8-0-0	9-8-0
31,494	7-0-0	8-4-0
37,895	6-0-0	7-2-0
22,206	5-0-0	5-15-0
10,092	4-8-0	5-4-0
2,638	4-0-0	4-12-0
100	3-8-0	4-2-0
వైశాల్యంలేదు	3-0-0	3-8-0
డిటో	2-8-0	3-0-0

ఎగువనున్న పల్లపుభూములకు గోదావరిజిల్లాలో ఉపయోగించినవయంశములు గమనింపబడినవి. ఈ తాలూకాలలోని సందర్భములన్నియు ఇదివరకే చర్చింపబడినవి. కాబట్టి యీతాలూకాలభూములకు శిస్తు హెచ్చింపుచేసేయెడల పూర్వపురేటులో నూటికి ఏదోయొకవంతున నిర్ణయించుటకు తీర్మానించడమైనది. తిరిగి భూములయొక్క సారములను ఫలసాయములను పరీక్షించి నిర్ణయించేయెడల శిస్తురేటు అమితముగా హెచ్చునను కారణముచే పైరీతిగా చేయబడినది. ఇప్పుడున్న భూముల తరముల తేడాలలో తప్పావతులున్నను అవి ఆక్షేపమాదకరమైనవి కాదు.

మంచి వరిధాన్యంయొక్క బాజారుధర నూటికి 119 చొ॥ హెచ్చినది. తంజావూరు, తిరుచునాపల్లి జిల్లాలలో పూర్వపు పల్లపు రేటును నూటికి 18¾ చొ॥ హెచ్చించడమైనది-తిరుచునాపల్లిజిల్లాలో భూముల తరములను తిరిగి నిర్ణయించుటవల్లనే పూర్వపురేటులో నూటికి 10 చొ॥ రేటు హెచ్చింపబడినది—ఈ హెచ్చింపు గాక మొత్తముమీద అన్ని భూములకు నూటికి 18¾ చొ॥ ఆజిల్లాలోని భూములకు హెచ్చింపబడినది—ఇప్పుడు గోదావరిజిల్లాలో పకటున చెల్లింపబడుచున్నరేటు రు 4-0-7 చొ॥ కలదు యేతేరు స్పెషలు రేటు మాత్రము మినహాయించి పైరేటు పకటున అంతట వర్తించును. మామూలుగా రు 4 లు, రు 3 లు చొన చెల్లింపబడు నీటి తీరువలకన్న యిది హెచ్చయినది కాదు.

ఈ మధ్య మాగాణములలోని ఎగువ భూముల విలువ చాలా హెచ్చినది. అందువల్ల నూటికి 18¾ చొ॥ శిస్తురేటు హెచ్చించుట సక్రమమే. 18¾ కంటె తగ్గించుటకు నేనంగీకరించనుక్రింది తరం భూములకు ఇదివరకు విధింపబడియున్న శిస్తురేటు అతిహీనముగా నున్నది, కనుక ఆభూములశిస్తు

హెచ్చింపులోకూడా ప్రత్యేక మినహాయింపుచేయ బనిలేదు.

కృష్ణాజిల్లా

గోదావరిజిల్లాకంటె యీజిల్లాలో దామాషాయిని చెల్లింపబడుచున్న పల్లపురేటు హెచ్చుగానున్నది. దామాషా యిని రు 5-6-8 చెల్లింపబడుచున్నది కారణ మేమనగా కృష్ణాజిల్లాలోని ఎగువభూములు చాలా సారవంతముగా నున్నవి. ఫలసాయములధర నూటికి 99 చొ॥ న హెచ్చినది. భూముల విలువకూడా నాలుగురెట్లు పెరిగినది. గోదావరిజిల్లాకంటె యీజిల్లాలో పల్లపుశిస్తు హెచ్చుగానున్నను ఇతరజిల్లాకంటె తక్కువగా నేయున్నది. కాబట్టి యిచటిశిస్తు రేటు కూడా నూటికి 18¾ చొ॥ న హెచ్చించవలయును.

దివితాలూకా

కృష్ణాజిల్లాలోని యితరభాగములతోపాటు దివి తాలూకాలోకూడ ధరలు హెచ్చినవి. పంపింగు ప్రాజక్టు పెట్టుటవల్ల ఇతరతాలూకాలకంటె చాలా ఐశ్వర్యవంతమైనది. కృష్ణాజిల్లాలోని యితరడెల్టా మెరక భూములకు చేసిన హెచ్చింపులనే యీభూములకుకూడా వర్తింపజేయుటకు ఆక్షేపణ యుండదు. కాబట్టి క్రిందితరం భూములకు యివ్వబడిన సహాయ పడుపాయమే యీ దివి భూములకుకూడా ప్రాప్తించును.

ఇప్పుడు వసూలగుచున్న మొత్తం రెవిన్యూ రు 54,47,100 లు అయియున్నది. ఇప్పుడీ క్రొత్తరేట్లువల్ల రు 64,00,251 లు కాగలదు. మొత్తం హెచ్చు రు 9,53,151 లు వచ్చుచున్నది. అనగా నూటికి 17½ చొ॥ న హెచ్చినది.

పై మొత్తమునకు దివితాలూకా భూములకు వర్తింపజేయు లంకభూమి బాడుగరేట్లువల్ల వచ్చెడి రు 9,000 కూడా చేర్చవలెను. అయ కట్టులో చేర్చుటకు అర్హమని నిర్ణయింపబడిన భూముల వెరసి వైశాల్యము కృష్ణా గోదావరి జిల్లాలలో కలసి 35,743 యకరములమెరక గలదు. ఇవి పల్లములో చేర్చబడిన యెడల రు 1,61,200 హెచ్చు ఆదాయము రాగలదు. ఇందులోనుండి ఇండ్యూసుమెంటు ఫీ మినహాయించబడలేదు. ఇది ల్యాండు రెవిన్యూలో చేర్చుటకంటె నీటి తీరువలో చేర్చుటయే యుక్తము. అదేప్రకారముగా తూర్పు డెల్టా మధ్యడెల్టాలలో 1,450 యకరములు పల్లంలో చేర్చిన యెడల రు 18,100 హెచ్చురెవిన్యూ వచ్చును. ఇవన్నియు హెచ్చు రెవిన్యూలక్రింద భావింప విలులేదు. ఎందువల్ల ననగా నీటి తీరువ క్రింద యిదివరకే చెల్లింపబడుచున్నవి. ఇవికాక జమీందారీలలో చెల్లాచెదరై యున్న పర్యాయ భూములు వెరసి 1,303 యకరాలు పల్లము 4,428 యకరాలు మెరకయును కలదు. వీనిమీద ఇప్పుడు వసూలగుచున్న వెరసి శిస్తు రు 9,900 రీ సెటిల్మెంటువల్ల రు 1,660 లేక రు 11,560 లు హెచ్చగలదు.

పైలెక్కించిన వెరళి మొత్తమునకు యీచిల్లర పద్దులన్నియు చేర్చినయెడల రీసెటిల్మెంటు అయిన పిదప యీ మూడు జిల్లాలమీద మొత్తం రెవిన్యూవసూలు 66 లక్షలకు పైగా నుండగలదు.

ముగింపుమాటలు

ఇదివర కెన్నడును యీమూడు జిల్లాలను కలిసి ఒక సెటిల్మెంటు ఏర్పాటుక్రింద విచారించి పరిష్కరింపబడి యుండలేదు. ఈజిల్లాల మొత్తం వైశాల్యం పెద్దదగుటయేగాక ప్రాత సెటిల్మెంటు రేట్లు క్రొత్త సెటిల్మెంటు రేట్లు ప్రత్యేక పు ప్రాజెక్టుల క్రింది ఆయకట్టు అనేక రకములుగా రెవిన్యూపద్దులలో యీ భూములు చేరియుండుటవల్లను ఈ రాజధాని యంతటిలోను చాల హెచ్చు రెవిన్యూ చెల్లించుచున్న ప్రదేశమగుటచేతను యింత విమర్శగా పర్యవేక్షింపవలసివచ్చినది.

2. నెంబరు 2 నెంబరు సెటిల్మెంటు పార్టీలవారు నాకు చేడినసహాయమునకును, ఆడిషనలు సూపరువైజరుగా పని చేసిన వి. కృష్ణమీననుగారికిని నేను కృతజ్ఞుడను. వీరియొక్క నిరంతర దీక్షాకృషియును, వీరు శ్రమకోర్చి తయారుచేసిన లెక్క వివరములును నాకు లేనియెడల యీ నివేదిక తయారుచేయుట నాకు దురవగాహ మయ్యెడిది.

చీనాలో విద్యావ్యాప్తికిని చీనా బెల్జియమునకు క్రొత్తగా తంతివార్తల నేర్పరుచుటకును బెల్జియము ప్రభుత్వమువారు బాక్సరుపరిహారములో తమవంతు 15 లక్షల పౌనులను చీనా కిచ్చిరి.

వీసా L-8, వ్య2-9-0 **మునుమ్మ** వి. సి. చార్జి వేరు

ఈమందు గనేరియా అను సెగరోగమును 24 గంటలలో నివారించి మూత్రద్వారము నుండి వెలువడు స్రావమును మూత్రము విడుచునప్పుడు గలుగు చురుకు, పోటు, మొదలగు బాధలను వెంటనే నిలిపివేయును. స్త్రీలకుగలుగు యోనిభాగమునుండి కుళుకువ్యాధులయినను ఆశ్చర్యముగా కుదుర్చును. 1172-1766

ఆనందకుటీరము, 3, బైరాగిమఠం వీధి, సుందరాసు

సి. ఐ. డి. ఉద్యోగిపై పిస్తోలు కాల్చుట

ఒక బెంగాలీయువకునిపై కేసు

వారణాసి, జనవరి 23:—కాశీరి కుట్రకేసునందు పోలీసు పరిశోధన జరిపిన సి. ఐ. డి. ఇన్సుపెక్టరు జితేంద్ర బెనర్జిగారిని చంపయత్నించి వారిపై పిస్తోలుతో రెండుమూడు గుండ్లు కాల్చెనని బెంగాలియువకుడగు మనీంద్రనాథ బెనర్జీగారిపై తేబడిన కేసువిచారణ నేటిదినము ప్రారంభమయ్యెను. మాజిస్ట్రేటుగారు వైద్యశాలకువెళ్లి అచ్చటనున్న జితేంద్రనాథ బెనర్జిగారి సాక్ష్యము పుచ్చుకొనిరి. నడిపీఠిలో నిందితుడు జితేంద్రనాథ బెనర్జిగారిని కాల్చినట్లు పలువురు సాక్ష్యమిచ్చిరి. రేపు మాజిస్ట్రేటుగారు తీర్పుచెప్పెదరు. (అ. ప్రె.)

బాపట్ల సబార్డినేటు జడ్జి కోర్టులో

ఐ. పి. నెం. 56/1927

పిటీషనరు:—(ఇన్‌సాల్వెంటు) వేములపల్లి సుబ్బయ్య, నరసయ్యకుమారుడు, కమ్మకలం, పైరుజీవనం, నివేరు, రేపల్లె డి. ఎం. సి.

కౌంటరు పెటిషనర్లు:—వేములపల్లి వీరరాఘవయ్య మరికొందరు.

పైన తెలుపబడిన వేములపల్లి సుబ్బయ్య 1920 సం॥ 5 వ ఆక్టులోని 30 వ సెక్షను ననుసరించి ఈకోర్టువారిచే 19-1-28 తేదిన జారీచేయబడిన ఉత్తరువు ననుసరించి ఇన్‌సాల్వెంటుగా తీర్మానించబడియున్నాడనియు, ఋణదాతలు వారిహక్కులను గుంటూరు ఆఫీషియలు రిసీవరుగారి సమక్షమున రుజువుపరచుకొనవలెనని దీనుమూలముగ తెలియజేయడమైనది.

విడుదలకాలము 19-1-28 తేదినుండి ఒకసంవత్సరము వరకు నుండును.

సబ్‌కోర్టు బాపట్ల, 28-1-28. } టి. సుందరం అయ్యర్, అడిషనల్ సబార్డినేట్ జడ్జి.



మద్రాసు కార్పొరేషను ఎలెక్ట్రిక్ పనివాండ్ర సంఘము

22-1-28 తేదీ ఉదయం 9-30 గంటలకు పీపిల్సుపార్కు వద్ద మద్రాసు కార్పొరేషను ఎలెక్ట్రిక్ పనివాండ్ర సంఘము శ్రీమతి హానన్ ఏంజలోగారి యధ్యక్షతక్రింద సమావేశమయ్యెను. శ్రీయుత ఇ. ఎల్. అయ్యరు (బాస్టరు) గారు రుపన్యసించుచు పనివాండ్రు యెన్నికష్టముల నయినను భరించి సంఘభావముతో నిలువబడవలయు నని పనివాండ్రను హెచ్చరించిరి. తమ కష్టములను తొలగింపజేయుటకు తమలో నైకమత్యముండవలెను. ఈసందర్భమున ఉపన్యాసకులు మద్రాసు ట్రాముపనివాండ్ర సంఘము, కలకత్తాపోస్టల్ సంఘము, టెలిగ్రాఫు సంఘముల పూర్వచరిత్రములగూర్చి కొంత ముచ్చటించిరి. ప్రారంభములో ఈసంఘముల కార్యదర్శులుగూడ అధికారుల యాగ్రహమునకు పాల్పడియుండిరి. కాని తుట్టతుదకు తమ సంఘములన్నియు వృద్ధిజెందినవి. ఇప్పుడు మద్రాసు కార్పొరేషను పనివాండ్ర సంఘముయొక్క కార్యదర్శిసంఘవ్యవహారములలో నమితోత్సాహముతో పనిచేయుచున్నందున అధికారులు వీరిని ఉద్యోగమునుండి తొలగింపకూడదు. కాబట్టి యీతని పక్షమున నిలువబడుట సభ్యులందరియొక్క ధర్మమయి యున్నది.

పిమ్మట సంఘకార్యదర్శియగు నటరాజపిళ్లైగారు రుపన్యసించుచు సంఘము నింక నెక్కువగా బలపరుచుటకు తగుప్రయత్నములు చేయవలసియున్నదని నుడివిరి. పనివాండ్రు ఉదయం 7-30నుండి సాయంత్రం 5-30 వరకు పనిచేయుచున్నను, మధ్యాహ్నము 12 గంటల సమయమున భోజనముచేయుటకుగూడ కొందరు పనివాండ్ర కవకాశము లభింపకున్నది. జీతముతో సెలవుగూడ వారికి దొరకదు. సుమారు 14 రూప్యముల స్వల్పవేతనము వారికష్టమునకు తగియుండలేదు. పనివాండ్ర పెక్కుకష్టములను అధికారులు గ్రహింపజాలకున్నారు. తాను ఉద్యోగమునుండి తొలగింపబడినను, తమసంఘము అభివృద్ధిగాంచినయెడల తమకేమియు విచారముండదని నటరాజపిళ్లైగారనిరి.

పిమ్మట సంఘముయొక్క నూతనకార్యదర్శి యగు హామనుగా రుపన్యసించుచు యీ దినములలో ఉన్నతోద్యోగులు అధికారగర్వముతో తమ యధికారమును చెలాయించుచుండునని నుడివిరి. తరువాత శ్రీమతి హానన్ ఏంజలోగా రుపన్యసించుచు నిట్లనిరి:—మీ సంఘ కార్యదర్శియగు నటరాజనుగారిని ఉద్యోగమునుండి తొలగించుటవలన నిప్పుడు మీ సంఘముయొక్క యైకమత్యము పరీక్షింపబడుచున్నది. టెలిగ్రాఫు సంఘము ఎన్నికష్టములకు పాల్పడియుండెనో మీరు జ్ఞప్తియందుంచుకొనవలెను. మద్రాసు నర్సుల సంఘము మొదట రహస్యముగా నేర్పడెను. రెండేండ్లవరకు ఇట్టి సంఘమున్నట్టుగా నెవరికిని దెలియకుండెను. ప్రారంభావస్థలో నర్సులు అధికారుల యాగ్రహమునకు పాల్పడి తమ యుద్యోగములనుండి తొలగింపబడుదురేమో యని భయపడుచుండిరి. కాని యెట్లనో యీ సంఘము నిలిచియున్నది. ఈ సమయమున మీ సంఘముయొక్క సభ్యులందరును ఉద్యోగమును లక్ష్యము చేయకుండ సంఘోద్ధరణకు పాటుపడుచున్న కార్యదర్శిపక్షమున నిలువబడియుండెదరుగాక.

పిమ్మట అధ్యక్షునకు వందనములతో సభ ముగిసెను.

రాయలుకమీషను బహిష్కారము

పండిత జవహరిలాలు నెహ్రూగారి ప్రకటన

అలహాబాదు, జనవరి 24:—అఖిలభారత కాంగ్రెసు సంఘపు కార్యదర్శియగు పండిత జవహరిలాలు నెహ్రూగారు ఈ క్రింది ప్రకటనము గావించుచున్నారు:—

వారణాసియందు సమావేశమై వివిధపక్షముల ప్రతినిధులసమావేశమున ఫిబ్రవరి 3 వ తేది హరతాళము సలుపవలయునని తీర్మానింపబడెను. ఈ నిర్ణయమును కొనసాగింప అన్ని రాష్ట్రములవారు తగు ఏర్పాటుల గావించుచున్నారు. స్థానిక సంస్థ లన్నియుకలసి హరతాళమును జయప్రదముగ సలిపెదరని నమ్ముచున్నాను. కాని ఈ హరతాళముతో మనపనిముగియునని తలపకూడదు. ఈ సంగ్రామమున ఇది మొదటికార్యమగును. భారతదేశమునకు స్వాతంత్ర్యమువచ్చునంతవరకును మనపట్టువదలక పనిచేయుచుండవలెను. బహిష్కరణ తీవ్రతను భగ్నపరచి సహకారవాదులకు బలము కలుగువిధమున ప్రభుత్వమువారు విశ్వప్రయత్నములు గావించుచున్నారు. భారతదేశపు స్వాతంత్ర్యార్హతను ప్రభుత్వమువారు అంగీకరించినగాని రాకుదరదు.

"మనదేశమును మనకుతోచిన విధమున పరిపాలించుకొనుట, స్వాతంత్ర్యాదర్శములను పెంపొందించుట, జాతీయాదర్శముల కనుగుణ్యమగు విధమున స్వాతంత్ర్యప్రతిష్ఠాపనల నేర్పరచుట మనజన్మసత్వములు" అని బాల్ఫోరుగారు నార్వేదేశములో ఒకప్పుడు ప్రకటించియుండిరి. ఈహక్కు కేవలము ఇంగ్లీషువారికి చెందినదికాదు. భారతీయులకుకూడ ఇట్టిహక్కు గలదు. ఈహక్కును అంగీకరింపని రాయలుకమీషను మనమెంతమాత్రము అంగీకరింపజాలము. ఈహక్కును మనము విడువబెట్టుకొనవలెను.

(ఫ్రీ ప్రెస్)

మదరాసు మార్కెట్ రిపోర్టు

(25-1-28)

సీమజవుళి దినుసులు

ఇరువతి గజముల పీస్ ధరలు రు. అ. పై

కాకినాడల్లం—22 × 22 మంగిన బూస్కా (బి) 8-14-0

" సరాసరిరకము 7-15-0

కాకినాడల్లం—22 × 22 "హోటాలు సైకిలు" (బి) రు

" సరాసరిరకము (20 × 20) రు

కాకినాడల్లం—22 × 22 జేరురకములు (బి) రు 8-2-0

" సరాసరిరకములు రు 7-8-0

తెలుపుమల్లం—1708 (సెట్) రు 12-5. గ్లాస్‌గో 9000 (సెట్) రు 12-5 1702 రు 10-0-0 ఎల్. ఎల్ 73, రు 8-6-0 83/888 రు 13-8-0. జి. జి. 78 రు 8-0; 7663 రు 8-0; 78073 రు 7-14; జి. 78 రు 7-4-0.

తెలుపు షర్టింగ్స్— H. K. 62 రు 17-0-0;

నూలు

40 నెంబరు సీమ (5 జాకట్టలు)—బాక్రి రు 5-4-0 చలువ (కొంగ) రు 6-14-0; చలువ ("ఎనిటిక్కెట్") రు 6-5-0 చలువ (నాగకన్యక) 6-8-0 చలువ (గుస్తి) రు 6-11-0 చలువ (గ్రద్దడెండా) రు 3-0-0 పచ్చగుర్రము (ఎర్ర) రు 7-6; పడవ (ఎర్ర) రు 7-5; నూలువ్యాపారి రు 6-14-0;

40 జపాన్ (పడిపానులకట్ట) నక్షత్రము రు 11-0-0

60 సీమ (5 జానులకట్టలు)—అడకత్తెర రు 14-12, నెమలి రు 15-8; "డంబుల్స్" (ఎర్ర) 15-6-0 రాట్టము (ఎర్ర) రు 18-0; రుదుకారము రు 9-0-6 ఎద్దు గడియారము రు 8-13-6.

ఇత్తడిరేకులు—(డిటో మేక్) రు 235;

రాగిరేకు రు 277.

సీమెంటు పీపా వెల:—

గిల్‌గ్ హోమ్ ("చెయ్యి") రు 11-2-0.

జర్మన్ "లేడి" రు 9-8-0.

చక్కెరమూటయొక్క ధర—

బావా "రెడీ" రు 28-6-0. జనవరి రు 28-4. ఫిబ్రవరి 28-6. మార్చి 28-8.

పేరుసెనగ నూనె

"ఇంగ్లీషు బాదువధరలు"—గానుగ రు 114.

ఆముదము

(మిల్ డెలివరీ) రు 104.

పదునుచేసినతోలు రతి 1-కి ధరలు

అవుతోలు (7 టు 7½) "అవ్‌కంట్రీస్" రు 1-9-9; 1-10 9

" (8½ టు 9) " రు 1-8-9 టు 1-9-6

" (తేలిక) " రు 1-11-9 టు 1-12-6

" (8½ టు 9) బెంగుళూర్సు రు 1-9-4 టు 1-9-9

" (7 టు 7½) " రు 1-10-9 టు 1-11-9

" (తేలిక) " రు 1-11-6 టు 1-12-7

" (8 టు 8½) బెజవాడ్సు రు 1-8-6 టు 1-9-5

" (6½ టు 7) " రు 1-10-0 టు 1-10-9

" (7టు7½) విజయనగరము రు 1-9-9 టు 1-10-1

" (7 టు 7½) ఏలూరు రు 1-9-9 టు 1-01-1

గేదతోలు రు 0-15-9 టు 1-0-9

గేదదూడతోలు రు 1-6-9 టు 1-7-6

ఆవుదూడతోలు రు 2-4-0 టు 2-6-0

The Annual Ekhibition of The Madras Fine Arts. Society will be held in March. Exhibits to be sent by February 20. For Prospectus.

Apply:—
Hon. Secretary,
Chepauk, Madras.

వాతావరణస్థితి

1928 సం॥ జనవరినెల 25-వ తేది బుధవారము

ముఖ్యజిల్లాలు	గత 24 గంటలలో అత్యధికోష్ణము	గత 24 గంటలలో అత్యల్పోష్ణము	గత 24 గంటలలో వర్షము	జనవరినెల 1-వ తేదినుండి వర్షము	సాధారణము × సంవత్సరమునకు మరియు వెనుక
గోపాల్‌పూర్	81	69	...	0	— 0 2
విశాఖపట్టణం	82	66	...	0	— 0.4
కాకినాడ	81	66	...	0	— 0.2
మచిలీపట్టణము	81	70	...	0	— 0.2
కర్నూలు	90	64	...	0	— 0.2
బళ్లారి	91	65	...	0	— 0.1
అనంతపూరు	...	...	...	0	— 0.1
కడప	89	70	...	0	— 0.4
నెల్లూరు	87	71	...	0	— 1 5
మద్రాసు	87	72	...	1.1	— 0.1
కడలూరు	84	71	...	2.6	+ 1.2
సేలము	90	69	...	0	— 0.3
కోయంబుత్తూరు	89	70	...	0	— 0.5
తిరుచునాపల్లి	90	72	...	0.8	+ 0.2
నాగపట్టణము	83	73	...	7.1	+ 5.5
మధుర	89	75	...	0	— 0.5
పాంబన్	82	76	...	2.6	+ 0.8
తిరునల్వేలి	...	...	...	0.7	— 0.6
తిరువేంద్రము	86	75	...	1.0	+ 0.3
కొచ్చిన్	88	75	...	0	— 0.6
కాలికట్టు	92	71	...	0	— 0.4
మంగళూరు	89	71	...	0	— 0.1
బెంగుళూరు	87	60	...	0	— 0.2
మెర్కారా	82	60	...	0	— 0.1
కొడైకెనాల్	68	51	...	1.5	— 1.2

పర్కారులు:—మచిలీపట్నములో 4 గోపాలపురంలో 6 డిగ్రీలు రాత్రివేడిమి ఎక్కువ.

డక్కన్:—రాత్రి వేడిమి 3 నుండి 5 డిగ్రీలు ఎక్కువ

కర్నాటకము:—రాత్రివేడిమి 4 నుండి 5 డిగ్రీలు ఎక్కువ.

ఏ. ఏ. నారాయణ అయ్యరు,
వాతావరణశాస్త్రజ్ఞుడు.

పిఠాపురము, జనవరి 25:—జలాలబాదులో వ్యవసాయ కళాశాలను స్థాపింప ఆప్రదేశస్థానపు ప్రభుత్వమువారు తీర్మానించిరి జర్మనీనుండి ప్రవీణులు ఉపాధ్యాయులుగ నియమింపబడెదరు (ఫ్రీ ప్రెసు)

బాపట్ల సబార్డినేట్ జడ్జి కోర్టులో

ఐ. పి. నెం. 69/27

పిటీషనరు:—(ఇన్‌సాల్వెంటు) వేములపల్లి లక్ష్మీనారాయణ, వయస్సు 45 సంవత్సరములు, లక్ష్మయ్య కుమారుడు, కమ్మకులం, పైరుజీవనం, వోలేరు, రేపల్లె డి. ఎం. సి.

కౌంటరు పిటీషనర్లు:—వేములపల్లె వీరరాఘవయ్య, మరికొందరు.

పైన తెలుపబడిన వేములపల్లి లక్ష్మీనారాయణ 1920 సం॥ 5 వ ఆక్టులోని 30 వ శెక్షను ననుసరించి ఈ కోర్టువారిచే 19-1-28 తేదిన జారీచేయబడిన ఉత్తర్వు ననుసరించి ఇన్‌సాల్వెంట్లుగా తీర్మానించబడియున్నా డనియు ఋణదాతలు వారివాక్కులను గుంటూరు అఫిషియల్ రిసీవరు గారి సమక్షమున రుజువుపరచుకొనవలెనని యిందుమూలముగ తెలియజేయడమైనది.

విడుదలకాలము 19-1-28 తేదినుండి ఒక సంవత్సరము వరకు నుండును.

సబ్‌కోర్టు బాపట్ల
2⁶-1-1928

టి. సుందరంఅయ్యర్,
అడిషనల్ సబార్డినేటుజడ్జి.

లేడీస్ రిక్రియేషన్ క్లబ్, బందరు

విజ్ఞాపన

సోదర సోదరీమణులారా!

యీదిగువ తీర్మానము 21-1-28 తేదీన మాసంఘసభలో అంగీకరించబడినది.

"ఫిబ్రవరి 7వ తేదీన ఢిల్లీనగరమున జరుగనున్న అఖిలభారత నారీమణులసభకు మనజిల్లానుండి, కాకినాడలో జరిగిన ఆంధ్రరాష్ట్ర మహిళాసభలో తీర్మానించిన ప్రకారము ప్రతినిధులుగా పోవుచున్న 1. మిసెస్. ఎ. కాథరిన్ సుబ్బారాయుడు, 2. నాధావర్ధుల సరస్వతమ్మ 3. మిసెస్ చంద్రన్, 4. ఆదూరి నాంచారమ్మగార్ల ప్రాతినిధ్యప్రచారములకు వలయు ధనము సేకరించుటకు ఈజిల్లావాసులను, ఈసభవారు కోరుచున్నారు. ఈ పట్టణమున యీపని నెరవేర్చుటకు యీదిగువ సంతకములు చేసినవారిని కమిటీగా ఏర్పరచడమైనది."

ఈ సదుద్దేశము నెరవేర్చుటకు సాంఘికపురోవృద్ధిని కోరుచు, అందుకుగాను స్త్రీలును పురుషులవలెనే జాతీయసమస్యల నెదుర్కొని పరిష్కారమునకు సహాయపడవలెనని నమ్మి వారిందరు తమ శక్తివంచనలేక ధనసహాయము చేయుట వారి విధి యని వేరుగ చెప్పనక్కరలేదు.

ఢిల్లీసభలో, వివాహసంధానములకు తగినవయస్సు నిర్ణయము, స్త్రీలకు తగు విద్యావిధానము, జాతీయ ఆరోగ్యము, రాజకీయ విషయములలో పాల్గొనుటకు రాజ్యాంగవిధానము మొదలగు ముఖ్యవిషయములు చర్చింపబడును. అందు ఆంధ్రదేశమున ప్రముఖులగు మనజిల్లా ప్రతినిధులు పాల్గొనుటకు తగు సౌకర్యములను కలుగజేయుట యెల్లరకర్తవ్యము. సభానంతరము అక్కడ తీర్మానింపబడుచు విషయములను గురించి మనదేశమందు ప్రబోధము కలుగజేసి అవి శీఘ్రముగ అమలులోనికి వచ్చుటకు తగుప్రచారము సలుపవలసియున్నది. ఈపనులకుగాను సాధ్యమయినంతధనము ప్రోగుచేయవలసియున్నది. మీమీశక్తినిబట్టి విషయముయొక్క ప్రాముఖ్యమును గమనించి ప్రతివారును యీ యుద్యమమునకు తగుసహాయము చేయుటకు ప్రార్థితులు.

ఇట్లు విధేయులు:—1 కొత్తి నరసాయమ్మ (అధ్యక్షురాలు) 2 ఎ యస్. రామచంద్రయ్యసతి 3 మహమ్మదాలిసతి 4 జి. కె. జేమ్సుసతి 5 జి. యమ్. కాంతయ్యసతి 6 శ్రీపతి అన్నపూర్ణమ్మ 7 అహమ్మదాలిసతి 8 మోటుపల్లి రాజాబాయమ్మ (కార్యదర్శిని, 9 డి. లక్ష్మిబాయమ్మ (కోశాధిపురాలు).

గోడలనలంకరించుటకు తగిన సొగసైన, చిత్రపటములు

ప్రపంచమునకు సూర్యుడు, చంద్రుడు, నక్షత్రము, అగ్ని మొదలగువాటిచే వెలుతురు గలిగినప్పుడు మానవుడు రూపమును చూచుచున్నాడు. తరువాత వాటికి నామము ఏర్పడుచున్నవి. సాహిత్యము, రూపములు, అందమైన కళల ననుసరించి పేరు లివ్వబడుచున్నవి. ఆర్టిస్టు ఎం. ఎస్. శర్మగారిచే వ్రాయబడిన అందమైనట్టియు నిక్కిలి ఉత్కృష్టమైన రూపములు ఈదిగువ తెలుపబడి యున్నవి.

1. "రాబోవు కలికావతారము" ఒకేరంగులో వ్రాయబడినవి 'నూతనయుగము' సూర్యరశ్మి, నీడ, 'జీవాత్మ పరమాత్మ' మొదలగు సాదృశ్యములతో చిత్రించబడినది.

ధర రు॥ 2-8-0.

2. "వేదనారాయణ" ప్రళయమునుండి వేదమును రక్షించుట. ఒకేరంగునందు చిత్రించబడినది. "పరిశుద్ధత" చిహ్నము గాగలది.

ధర రు॥ 2-0-0.

3. "బుద్ధదేవుడు బోధివృక్షము క్రిందయుండుట" ఒకే రంగులో చిత్రించబడినది. "శాంతము" చిహ్నముగాగలది

ధర రు॥ 2-0-0.

4. "గోపాలకృష్ణ గోక్ష." "పరిత్యాగము, సేవ" సాదృశ్యముగా గలది.

ధర రు॥ 2- - .

పైన తెలుపబడిన వన్నియు చిత్రకళయందు చాల గొప్పవి. చట్టముపేసి గోడకు పిటిని తగిలించిన మంచినీతిని, గఱపును.

పటము సైజు 14 "×20" ఈదిగువ తెలుపబడిన విలాసమునందు దొరకును.

M. S. SARMA & SONS,
Art Publishers
20, Alangatha Pillai St. Triplicane, Madras



సరిగా ప్రారంభించుడు.

గతవత్సరములో ఉపయోగించిన నూనెల ఫలితముగా సంబంధించిన మోటారు రిపేర్లు అందుకుగాన అయిన అమితమగు ఖర్చులు మొదలగు వాటినుండి సురక్షితముగా నుండుటకు యీవత్సరము మీచేతియందున్న మంచినదుపాయమును సరిగా ఉపయోగించి సుఖింపుడు. 1928 వత్సరమునకు మీరు మీకార్లకు కాస్ట్రోల్ మోటారు ఆయిల్‌నే ఉపయోగించుటకు నిర్ధారణ చేసుకొనుడు. కారు సరిగానడుచును. సంవత్సరాంతమున చూచిన ఖర్చులు చాలవరకు తగ్గియుండును. మోటారుకార్ల తయారుదేశము వారలలో ముఖ్యులగు 239 సలహాపొందబడి స్వచ్ఛమైన లూబ్రికెంటు అని ఖ్యాతిగాంచియున్నది. ప్రపంచ పందెములలో పాల్గొను ప్రముఖులచే వాడబడుచున్నది.

WAKEFIELD
Castrol
MOTOR OIL

అన్నిచోట్లను అమ్మబడును

సి. సి. వేక్‌ఫీల్డ్ అండు కో, లిమిటెడ్.

(లూబ్రికేషన్ స్పెషలిస్టులు)

ఇండియాకు హెడ్ ఆఫీసు:—16, బాలర్డ్ ఎస్టేటు, బొంబాయి.

బ్రాంచీలు:— కలకత్తా, ఢిల్లీ, కరాచి, అహమదాబాదు, లాహోరు, రావల్‌పిండి, రంగూన్, కొలంబో,

మద్రాసు రాజధానికి సోల్ ఏజెంట్లు:— అడిసన్ అండు కో, లిమిటెడ్. హాంటురోడ్డు, మదరాసు,

రాయలుకమీషను బహిష్కారము

జిన్నాగారి ఉపన్యాసము

అహమ్మదాబాదు, జనవరి 21:—నదీతీరమున నేడు పెద్ద బహిరంగసభ జరిగెను. రాయలుకమిషను బహిష్కారము గూర్చి ఎం. ఎ. జిన్నాగారు ఉపన్యసించిరి. కమీషనుగూర్చి తాము అభిప్రాయము జెప్పుటకు చాలకాలముపట్టెననియు, మనకు నష్టము కలిగించునదేగాని లాభము కలిగించునది కాదను నమ్మకము కుదిరినదనియు, దానిని బహిష్కరింపవలెననియు జెప్పిరి. తాను పక్షమాందోళనయందు నమ్మకముగల పక్షమువాడనని యు తమ్ము యితరులు మోసగించుచున్నపు డామోసమును బయలుపెట్టుట తమ విధియనియు జెప్పిరి. శాసనసభ్యులు నియామకమును నిరసించుచు శాసనసభ్యులందరిని ఆ సంఘమును బహిష్కరింపగోరుచు ఉపసంఘముల ఎన్నికలందు పాల్గొనరాదనియు కోరుచు సభలో తీర్మానించిరి. భారతీయుల నియమింపనందుకు అసంతృప్తి దెలుపుచు సంఘమును బహిష్కరించుటమాత్రము మంచిదికాదనియు ఒక పరిష్కారము ఎవరో ప్రతిపాదించిరికాని దాని సభలో చర్చించనివ్వలేదు. అసలు తీర్మానము ఇరువురుమాత్రము ప్రతికూలురతో నామోదించబడెను.

లాహోరు మహమ్మదీయులు

లాహోరు, జనవరి 22:—లాహోరు మహమ్మదీయులు నేడు మాల్వి అబ్దులుకాదిరుగారి అధ్యక్షతక్రింద బహిరంగ సభ జరిపి, కలకత్తాలో జరిగిన అ. భా. మహమ్మదీయ సమితి తీర్మానముల నామోదించుచు సర్ మహమ్మదు షఫీగారి మహమ్మదీయసమితిని రద్దుపరచి క్రొత్తసమితి నేర్పరచుట కంగీకరించుచు తీర్మానించిరి.

రాయలుకమీషను పూర్తిగ బహిష్కరింపవలెననియు, ఫిబ్రవరి 3 వ తేదీన హర్తాళ్ జరుపవలెననియు మాల్వి నాజరాలి ఆజారుగారు ప్రతిపాదించిరి. డా॥ కిచ్లుగారు బలపరచిరి అమితోత్సాహముతో ఏకగ్రీవముగ నామోదించబడెను.

కాశీ మునిసిపాలిటీ హర్తాళ్

కాశీ, జనవరి 21:—కాశీ మునిసిపలు కార్యాలయము లన్నియు ఫిబ్రవరి మూడవతేదీన హర్తాళ్ దినమున మూసివేయవలెనని నిన్నటి మునిసిపలుబోర్డు సభలో ఏకగ్రీవముగ నామోదించబడెను. (ఫ్రీప్రెసు.)

అమృతసరు బహిష్కారసంఘము

అమృతసరు, జనవరి 21:—50 మంది హిందువులు, సిక్కులు, కొంతమంది నాయకులు గల బహిష్కార ఉపసంఘ మొకటి డా॥ కిచ్లూగారి అధ్యక్షత క్రింద నేర్పడెను. పండిత మదనమోహనమాలవ్యా, డా॥ అన్సారి, మహమ్మదాలిగారిని వచ్చి బహిరంగసభలు జరుప తంతివార్తద్వారా ఆహ్వానము లంపబడినవి.

బొంబాయి, జనవరి 28.—బొంబాయిలోని కేంద్ర కిలాఫతు సంఘమువారు కాంగ్రెసు ఆదేశము ననుసరించి ఫిబ్రవరి 3 వ తేదీన హర్తాళ్ జరుప తీర్మానించిరి.

మౌలానా షౌకతాలీగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగెను. సైమను బహిష్కారమునకు ప్రతికూలురు కొందరు సభలో అల్లరిచేయబూనిరి. కాని సభ్యులు వారిమాటల సాగనీయలేదు. అధ్యక్షుడు వారి యిష్టమువచ్చినట్లు జరుగనిచ్చిరి. మహమ్మదీయులందరు పూర్తిగ బహిష్కారమున కనుకూలముగ ప్రకటించిరి.

సంయుక్తరాష్ట్రములు

మునిసిపాలిటీ లన్ని మూయించుట

కాశీ, జనవరి 28:—సంయుక్తరాష్ట్రముల కాంగ్రెసు సంఘమువారు బహిష్కారవిషయమున చురుకుగ పనిజేయుచున్నారు. నగర, జిల్లాకాంగ్రెసు సంఘమువారు ఫిబ్రవరి 3 వ తేదీన హర్తాళు జరిపి అన్నిచోట్ల బహిరంగసభలు జరుప హెచ్చరింపబడిరి. జిల్లాబోర్డులు మునిసిపాలిటీలు తమ సంస్థలన్నిటిని మూయించవలెననియు, వకీళ్లు నానాదేశపు కోర్టులకు పోరాదనియు, కాశీవిశ్వవిద్యాలయము మూయవలెననియు కోరుచు విన్నపము లంపబడినవి. సంయుక్తరాష్ట్ర కాంగ్రెసు సంఘసభ జనవరి 29 తేదీన లక్నోలో జరుగును. అప్పుడు బహిష్కారమునుగూర్చి, ఎన్నికలగూర్చి చర్చింపబడును.

కలకత్తా, కాంగ్రెసు కాన్సిలుపక్షమువారు మదరాసు కాంగ్రెసు తీర్మానము ననుసరించి శాసనసభలకు పోరాదని నిశ్చయించిరి.

మాచెట్టునీడముచ్చటలు

యథార్థమైన స్త్రీధర్మము

నాడు బుధవారము. వైకుంఠద్వాదశి యగుటచే నాడిన మున మాకు స్వరగాభోజనము లయ్యెను. ప్రతిద్వాదశియందును భాగవతమునందలి యంబరీషోపాఖ్యానమును జదువుట మర్యాద యగుటచే నాఁటికార్యక్రమ మదియే యనుకొంటిమి. కాని సూరమ్మగారు రొకక్రొత్తపత్రికను దెచ్చి కార్యక్రమమును మార్చివైచిరి. సూరమ్మగారు తీసికొని వచ్చిన క్రొత్తపత్రికను జూచి యది యేమి పత్రికయని మేమందఱ మొక్కమాఱుగాఁ గుతూహలముతో నడిగితిమి. ఇది త్రిలింగయను పక్షపత్రిక. రాత్రి మాపంతులుగారు (భర్తగారు) గ్రంథాలయమునుండి తీసికొని వచ్చినారని సూరమ్మగారు ప్రత్యుత్తర మిచ్చిరి.

"అందేమైన విశేషము లుండెనాయేమి? అని నేనంటిని. ఇందు యథార్థమైన స్త్రీధర్మమునుగూర్చి పునుగు సీతారామశాస్త్రియనువా రొకవ్యాసమును వ్రాసియున్నారట. "దానిని మీరందఱు నదివెదరని తీసికొనివచ్చితి"నని రాత్రి మాపంతులుగారు చెప్పినారని సూరమ్మగా రనిరి.

మంచిది. నేడు క్రొత్తఫలాహారమని మంగళాంబగారనిరి. అంత సూరమ్మగారు పత్రికను కనకమ్మగారిచేతిలోఁ బెట్టి చదువుఁడనిరి. పైజెప్పిన వ్యాసముగాక యింక నేయేవిషయకవ్యాసములు గలవో యొకమారు పత్రికను తిరుగవైచి చెప్పుఁ డని నేనంటిని.

హేమగిరిదుర్గ పను కథలోని రెండవ ప్రకరణము, మదరాసు కాంగ్రెసను ప్రధానవ్యాసము, స్నానము, ఆంధ్రసారస్వతము, గ్రామ్యభాష, సుయోధనవిజయము, నాగరికత, మైసూరుప్రస్తుతస్థితి, వార్తలు, సూర్యోపాసన- పుళేద్వీపము అనువిషయములు గలవని కనకమ్మగారు పత్రికను చూచి చెప్పిరి. కథలో మొదటి ప్రకరణము చదువక రెండవప్రకరణము చదువుట నిరుపయోగముకదా. ప్రధానవ్యాసమును జదువుట కారంభింపుఁ డనికల్యాణమ్మగా రనిరి. కనకమ్మగారు చదువ మొదలిడిరి. అవ్యాసము వినుటలోడనే మాకందఱ కశ్చర్యముగలిగెను. శాసనసభా ప్రవేశమునకేకాక యీపత్రిక యుద్యోగ సంఖ్యాకులు నిషేధించిన రాయలుకమీషనుకుగూడ సుముఖమైనట్లున్నదే" అని మంగళాంబగా రనిరి.

"ఆంధ్రవిశ్వవిద్యాలయ కార్యస్థానమును, అనంతపురమునకు దొలుత యీపత్రికకుగూడ సమ్మతము లేనట్లున్నది. చూచితిరా నాయకులకార్య కౌశలము సేవిధముగా నాక్షేపించినదో" అని సూరమ్మ గారనిరి. అసమంజసమైన విధాన మేరికి సమ్మతము గూర్చుఁజు? ఈమాసపు భారతీపత్రికలో ప్రచురింపఁబడిన బొల్లపల్లి యనంత కృష్ణశర్మగారు తమ గాయకసభాధ్యక్షోపన్యాసములో ప్రతిధ్వనులగూర్చి యేమి నుడివియుండిరో చూచితిరా? తెలుఁగుదేశమున మాఱుమూలయగు నీయనంతపురమున నీసమావేశము జరుపవంగీకరించి మేంచేయుట మాభాగ్య మనిరి. తమముందటనుము మాఱుమూల యని యేతన్మండలవాసులు యంగీకరింపుచుండ అంతకంటె నుత్తమ ప్రదేశము లేవి యామాఱుమూలకు కార్యస్థానమును నెట్టిన గర్ణయుక్తులనేమి యనవలెనో తెలియకున్నదని కనకమ్మగా రనిరి.

ఏమియు ననరాదు. ఈశ్వరేచ్ఛ యిట్లున్నదని నోరు మూసికొనవలెనని సూరమ్మగారు నవ్విరి. విశ్వవిద్యాలయపుదర్చులు సేయుటకు మీకునిసువులేదు. రాత్రింబవళ్లిజేవిధమున, జర్చింపుమనినను జర్చింపగలరు. కాని దయచేసి నేటికాచర్చ కట్టిపెట్టి అయథార్థమైన స్త్రీధర్మ మెట్టిదో లొంచెము చెవుల వేయుఁడని కల్యాణమ్మ గారనిరి.

అట్లేయని కనకమ్మగారు చదువుట కారంభించిరి. చదువుటముగిసెను. వ్యాసకర్తలు యథార్థమైన స్త్రీధర్మమును వివరించుటలో యథార్థమైన పురుషధర్మము విస్మరించిరని అవ్యాసము వినుటవలన తమకు గల్గినభావమును మంగళాంబగా రొక్కనిముసములో చెప్పివైచిరి. వ్యాసకర్తల భావములు పరస్పర విరుద్ధములుగ నున్నవని సూరమ్మగారనిరి. స్త్రీసంఘాభివృద్ధికి వ్యాసకర్తలు ప్రబలవ్యతిరేకులుగ నున్నట్లున్నా రని నేనంటిని.

తొన్ని విరుద్ధభావము లున్నమాట వాస్తవమేకాని స్త్రీధర్మములను గూర్చి వారు చెప్పినవిధులు గమనింపదగిన వని కల్యాణమ్మగా రనిరి. స్త్రీలవిధుల నుపదేశించినందులకు వ్యాసకర్తలకు మన మనుపూర్వకనమస్కారశతములు. కాని స్త్రీల నిమయమై వ్యాసమునందు కొన్నియెడల నిర్దాక్షిణ్యముగ వ్రాయబడిన వాక్యముల విమర్శింపకుండఁజాలము. వ్యాసమునందు వినవింపఁబడిన యొక్కొక్కవిషయమును జూచుఁడు. సంఘసంస్కారపక్షపాతి గావింపఁబడిన యాక్షేపణల గమనింపుఁడు. ఎట్లున్నవో! సంఘసంస్కారపక్షపాతులందు కూలినాలి పుచ్చుకొనెడిచోట స్త్రీలకుఁగూడ పురుషులతో సమానముగు కూలి నీయుము మనిరట. నైతికాచరణమునందు పురుషునకుగూడ స్త్రీకి వలెనే నిర్బంధము గావలెనిరట. కళావంతుల నడ్డగింపవలెననిరట. ఇట్టితీర్మానములు చేయుటకు హిందూసంఘము పాశ్చాత్య సంఘమునుంబోలి గానని వీరికిల తోపలెదోయని వ్యాసకర్త లాశ్చర్యపడుచున్నారు. అబలలైన స్త్రీజనము పేరనే పురుషులతోఁబాటు దుస్సహమైన కూలిపని చేయుఁలనని వచ్చినప్పుడు వారితోపాటు సమానముగ కూలినాళించుటయు పురుషులగూడ నైతికాచరణమునందు కట్టుబాటుగలిగి యుండుటయు పతితకుల కళావంతుల సంఘము నడ్డగించుటయు హిందూసంఘ ధర్మమ్మువదు బిడ్డముగానని వారికిల తోపలెదో తెలియకున్నది.

"హిందూస్త్రీ తనజన్మమునందు దనకుగానున్న వివాహమును సంస్కారముయొక్క సంతోషము ఒక మారేయనుభవింపుమ నీనాడీ పథ్యములు తొలగింప యత్నించుచున్నారట. నిజముచెప్పవలసినచో ఆయొక్క వివాహసంస్కార సంతోషముగూడ స్త్రీకి కానేకాదు. వారితలిదండ్రులదే. ఏలనన నేంతోష మెఱుగకముందే స్త్రీకి వివాహమగుచున్నదిగదా? అంతియేగాక వివాహములే నిర్బంధములేక యుండవలేనని సంస్కర్తలయోచనలు. "అది దోషగ్రస్తమనిరి కావచ్చును. ఏలనన? సంసారసుఖము ననుభవింపకుండుటకంటె కొంచెమైన ననుభవించి విరమించుట మేలగుట, మంచిది. ఇది పదభిప్రాయమనియే హర్షింతము. కాని ఒకతూర్ద్వాహములవంటి రోత పేలుండదట. స్త్రీలలో కొంద అతిబాల్యమునసే విధుంతువు లైనచో వారు సంసారసుఖము ననుభవించి విరమించినదెక్కడ? ఈసిద్ధాంతము సఫలముకావలెనన్నచో రజస్వలానంతర వివాహములైన చేయవలెను. లేదా బాలవితంతువులను పునర్వివాహములైన చేయవలెనుకదా! ఈరెండిటికి నీవ్యాసకర్తలు ప్రబలవ్యతిరేకులు. ఇక ప్రతిస్త్రీయు సంసారసుఖము ననుభవించి, విరమించు టెట్లు? వాక్యములోగల పరస్పర విరుద్ధభావములగూర్చి నేనిట్లు చెప్పుచుంటినిగాని బాలవితంతువుల కెల్లరకు విధిగా వివాహము చేయవలెనని నాసంకల్పము కాదు. దైవికమో మానుషికమో, ఏమైనసేమి ఒకమాఱు వివాహకర్మజరిగి విచ్ఛిన్నమైనపిమ్మట వారిని మరల సంసారపు రొంపిలోఁ ద్రోయుటకన్న వారికి విద్యాబుద్ధులు గఱపి దేశహితైక కార్యములందు ప్రవేశపెట్టినచో ఆబ్రహ్మచారిణులవలన దేశమునకు గల ప్రయోజన మనంతము. కాని వారుపవాహేచ్ఛగలవారైయున్నచో నట్టివారని సాంఘికశృంఖలములచే సంఘమునందుంచుకొనినంతకాలము వేలుండెదని నాయభిప్రాయము. వివాహము లక్కఱలేకుండ కన్యలుగానే యుండెడి పాశ్చాత్యస్త్రీలలో ఘోరములనేకము జరుగుచున్నవని వ్యాసమునందు గలదు. ప్రస్తుతము [illegible] చేయబడని కొంతమంది బాలవితంతువుల నడవడి మనకళ్లయెదుట జరుగుచున్న ఘోరముగూడ వారికి తక్కువకాదు. ఇట్టి బాలవితంతువుల నిర్బంధములో నుంచుటవలన సంఘమునకు మేలుకన్న కీడే యధికముగా గలుగుచున్నది.

సంఘమున దుర్నీతిపాలు సేయుటకు ఒక్క స్త్రీకాని పురుషుడుకాని కారణముగాదు. పురుషునకుగల విపరీతి నేర్పును స్త్రీకిగల దారుణ నిర్బంధములును నిజమగు కారణములు. స్త్రీలకున్నతవిద్యను నేర్పించుట యనిన వ్యాసకర్తలకు మక్కువ భయము గలుగుచున్నది. కాన స్త్రీలకు సంఘమున కుటుంబమును హాయిగా ప్రవర్తింపఁజేయుటకు కొంత విద్యగరపినను సంఘమునను కుటుంబమునకు హాని తేగల విద్యను వారికి నేర్పరాదని వ్రాసియున్నారు. ఎంతచదివిన హాయి? ఎంతచదివిన హాని? ఆవిషయము నిర్ణయింపలేదు. ఆమోతాదుగూడ నిర్ణయించిన బాగుండెడిది. విద్యావతులయిన యల్పసంఖ్యాకులగు స్త్రీలు సంసారమును సుఖవంతముగ జేసినను మిగిలినవారు అందు కొంచెమోగొప్పో ప్రస్తుతవిద్యను గఱచి సంసారమును దుఃఖము పాలొనర్చుచున్నారని మరొక వాక్య ముదహరింపఁబడినది. దాని యథార్థమేమియో నాకు బోధపడుట లేదు. మొదట యున్నతవిద్య స్త్రీలను చెడుచేయుచున్నది. కాన కొంచెము నేర్పిన చాలునని. మరల కొంచెమోగొప్పో ప్రస్తుత విద్యనేర్చినవారెల్ల సంసారమును దుఃఖముపాలు సేయుచున్నారని. కనుక స్త్రీలకు విద్యయే నేర్పరాదని వాక్యార్థ ప్రాయముగా దోయుచున్నది. కాని వారు వివరించిన స్త్రీధర్మములు విద్యావిహీన లాచరించునవిగా లేవు!

స్త్రీలకు విధులు కన్యలకు విధులు వితంతువులకు విధులు గలవట నిజమే. పురుషులకుగూడ విధులు గలవు. పరస్త్రీలు మాతృభావమున జూచుటయు, నిజపత్ని సర్వాంగముగా సంభావించుటయు, శీలవతు లగు స్త్రీలయెడ కనికరముగలిగియుండుటయు పురుషులవిధి. కాని స్త్రీని నిరంతరము వివాదనము లేని జాస్త్యమున హింసించుట పురుషుల విధి గాదు. పురుషు డింద్రియమైనవెనుక వారిని మరల సంసారపు రొంపిలోఁ ద్రోయుటకన్న వారికి విద్యాబుద్ధులు గఱపి దేశహితైక కార్యములందు ప్రవేశపెట్టినచో ఆబ్రహ్మచారిణులవలన దేశమునకు గల ప్రయోజన మనంతము. కాని వారుపవాహేచ్ఛగలవారైయున్నచో నట్టివారని సాంఘికశృంఖలములచే సంఘమునందుంచుకొనినంతకాలము వేలుండెదని నాయభిప్రాయము. వివాహము లక్కఱలేకుండ కన్యలుగానే యుండెడి పాశ్చాత్యస్త్రీలలో ఘోరములనేకము జరుగుచున్నవని వ్యాసమునందు గలదు. ప్రస్తుతము [illegible] చేయబడని కొంతమంది బాలవితంతువుల నడవడి మనకళ్లయెదుట జరుగుచున్న ఘోరముగూడ వారికి తక్కువకాదు. ఇట్టి బాలవితంతువుల నిర్బంధములో నుంచుటవలన సంఘమునకు మేలుకన్న కీడే యధికముగా గలుగుచున్నది.

సంఘమున దుర్నీతిపాలు సేయుటకు ఒక్క స్త్రీకాని పురుషుడుకాని కారణముగాదు. పురుషునకుగల విపరీతి నేర్పును స్త్రీకిగల దారుణ నిర్బంధములును నిజమగు కారణములు. స్త్రీలకున్నతవిద్యను నేర్పించుట యనిన వ్యాసకర్తలకు మక్కువ భయము గలుగుచున్నది. కాన స్త్రీలకు సంఘమున కుటుంబమును హాయిగా ప్రవర్తింపఁజేయుటకు కొంత విద్యగరపినను సంఘమునను కుటుంబమునకు హాని తేగల విద్యను వారికి నేర్పరాదని వ్రాసియున్నారు. ఎంతచదివిన హాయి? ఎంతచదివిన హాని? ఆవిషయము నిర్ణయింపలేదు. ఆమోతాదుగూడ నిర్ణయించిన బాగుండెడిది. విద్యావతులయిన యల్పసంఖ్యాకులగు స్త్రీలు సంసారమును సుఖవంతముగ జేసినను మిగిలినవారు అందు కొంచెమోగొప్పో ప్రస్తుతవిద్యను గఱచి సంసారమును దుఃఖము పాలొనర్చుచున్నారని మరొక వాక్య ముదహరింపఁబడినది. దాని యథార్థమేమియో నాకు బోధపడుట లేదు. మొదట యున్నతవిద్య స్త్రీలను చెడుచేయుచున్నది. కాన కొంచెము నేర్పిన చాలునని. మరల కొంచెమోగొప్పో ప్రస్తుత విద్యనేర్చినవారెల్ల సంసారమును దుఃఖముపాలు సేయుచున్నారని. కనుక స్త్రీలకు విద్యయే నేర్పరాదని వాక్యార్థ ప్రాయముగా దోయుచున్నది. కాని వారు వివరించిన స్త్రీధర్మములు విద్యావిహీన లాచరించునవిగా లేవు!

స్త్రీలకు విధులు కన్యలకు విధులు వితంతువులకు విధులు గలవట నిజమే. పురుషులకుగూడ విధులు గలవు. పరస్త్రీలు మాతృభావమున జూచుటయు, నిజపత్ని సర్వాంగముగా సంభావించుటయు, శీలవతు లగు స్త్రీలయెడ కనికరముగలిగియుండుటయు పురుషులవిధి. కాని స్త్రీని నిరంతరము వివాదనము లేని జాస్త్యమున హింసించుట పురుషుల విధి గాదు. పురుషు డింద్రియమ

తప్పు ఎవరిది
వీతప్పా లేక మాతప్పా ?

న్యాయముగా తప్పూదిందని మేము తలచుటలేదు. యిప్పటికి గడచిన కొన్ని సంవత్సరములనుండి హిందూదేశమునందు దొరకునట్టి కూరుగాయల చమురులందు కోకోజెమ్ చాల అమోఘమైనదనియు, పరిశుద్ధమైనదనుతెలుపుచున్నాము.

విక్రయించబడుచున్న నెయ్యి చాల గుట్టుకు కలపటము గలదిగానే యున్నది. గాన అది వృథాగా చెడిపోవుట లేదా? మఱియు వంటకు బజారునెయ్యి నుపయోగించి శ్రేష్ఠమైన ఆహారమును చెడుపుట లేదా? చెడిపోకుండుటకై మిక్కిలి భద్రముగా నుండుట మంచిది.

బజారునందు నెయ్యి డబ్బాలపైన యుండు ఈగలను మీరెప్పుడైనను గమనించియున్నారా? 2

కోకోజెమ్‌తో వండబడిన ఆహారమును భుజించి సుఖపడుడు.

Cocogem

అన్ని వంటపనులకు కోకోజెమ్‌నే ఉపయోగింపుడు.

Agents:—

ALFRED YOUNG & Co. Ltd.,
Post Box No. 40, MADRAS.

నిగ్రహము చేయగలడు. వాని కుండు స్వాభావికమైన మనో దార్ఢ్యము స్త్రీకి లేదు. కావున బ్రహ్మచర్యము, సన్యాసము, ఈ రెండును వానికిఁ దగును. స్త్రీ కివి రెండును స్వాభావికముగ వసర్హములు అని వ్యాసమునం దొకచో వ్రాయబడి యున్నది. అట్టి మనోదార్ఢ్యములేని స్త్రీలలో కొందఱు దురదృష్టవశము వ పదేండ్లయిన నిండకమును పే వైధవ్యప్రాప్తి నందినచో వారి కవర్హములయిన బ్రహ్మచర్య సన్యాసములు రెంటిని వారితలపై నెడుచున్నారే! అది యెట్లు? స్త్రీ లింద్రియనిగ్రహమున కధికమర్థలనియు మనోదార్ఢ్యములేని వారనియు నొకవంక వా రాడుదు విద్యచేతగాని, వివేకముచేతగాని, లోకజ్ఞానముచేత గాని, సంస్కారచిత్తులు గాని బాలవితంతువు లపై యాచరణసాధ్యములు కాని నియమములఁ జొప్పించుట ధర్మమేనా? అయినను స్త్రీలు మనోదార్ఢ్యము లేనివారను వారి యభిప్రాయము విశ్వసింపదగినది కాదని నాయభిప్రాయము. దుర్భరదాస్యమునకు లోబడియుండెడి స్త్రీలకష్టములు స్త్రీసంఘాభివృద్ధని కోరనివారికి బోధపడుట కష్టము. కాని యట్టికష్టము లనుభవించుటకు స్త్రీలకు గల మనోదార్ఢ్యతయు క్షుమాసంపత్తియు నే కారణ మని తోచుచున్నది.

స్త్రీల కున్నతవిద్య పనికిరాదని వ్యాసమునందు పెక్కుచోటుల ఖండితముగా వ్రాయఁబడి యున్నది. కాని యున్నత విద్యావతులు మన హిందూసంఘమునం దనాదినుండియు యున్నట్లు శ్రుతిస్మృతి పురాణేతిహాస చారిత్రక దృష్టాంతము లెన్నియో గలవు. స్త్రీలలో నాధ్యాత్మికజ్ఞాన సంపన్నులు గలరు. ధర్మశాస్త్ర కోవిదులు గలరు. యుద్ధతంత్ర విశారదులు గలరు. గణితశాస్త్ర పండితులుగలరు. జ్యోతిశ్శాస్త్ర వేత్తలు గలరు. సుమధురక వితాకుశలులు గలరు. రాజ్యపరిపాలనా సమర్థులు గలరు. రాజ్యతంత్ర నిపుణులు గలరు. రాజకీయవ్యవహారదక్షులు గలరు. గార్గి కులభ మైత్రేయి మున్నగువారెంతటి తత్త్వశాస్త్ర పండితలు! ద్రౌపది యెట్టి ధర్మశాస్త్ర వేద్య! గృహపాలనా సమర్థ! సత్యభాను యెట్టి సమరకౌశల! లీలావతి గణితశాస్త్రపరిజ్ఞాన మెంత నిరుపమానము! ఖనాజ్యోతిశ్శాస్త్ర జ్ఞానమెంత యుత్కృష్టము! మల్లకవిత్వ సామర్థ్యమెంత యసామాన్యము! అహల్య రాజ్యపరిపాలన మెంత రమణీయము! రుద్రమదేవి రాజ్యతంత్ర నయిపుణి యెంతప్రశస్తము! పరోజినీదేవి రాజకీయ వ్యవహారదక్షత యెంత యుత్తమము! ఉన్నతవిద్యపరిచితి లేకనే వారిట్టి ఘనత నెట్లు పొందగలిగిరి. ఆధునిక విద్యావిధానమున లోపములు గలవనిన నంగీకరింపవచ్చును. కాని స్త్రీలు యున్నతవిద్యకర్హులను వారి వాదమును లోకము హర్షింపజాలదు. స్త్రీలు కున్నతవిద్య కేర్పడిన యీవను యభిప్రాయము జనులలో రూఢిపడిపోయినది. ఎట్టి విద్యయనునదియే యిప్పుడు జరుగుచున్నచర్చ. దానికి శారదా వివేకతత్పాది బాలికాగురుకులములే సమాధాన మీయగలవు.

ఉన్నతవిద్య స్త్రీల నెన్నటికిని చెఱుపదు. వినయవివేకములను ప్రసాదించుటకే విద్య. అట్లుగాక గర్వితమతులును, భర్తృతిరస్కారవర్తనలును, పెద్దలయందవిధేయులును నగు స్త్రీ లున్నతవిద్యనభ్యసించినను లోకగర్హితలగుదురేకాని మన్నింపఁ జడరు. స్త్రీల కున్నతవిద్య నేర్పి యట్టి లోకగర్హిత ప్రవర్తన గలవారినిగా జేయుట సంస్కర్తల తలంపుగాదు. ఏస్త్రీ యున్నతి విద్య నేర్చియు పెద్దల తిరస్కరించి భర్తను దూలనాడి గృహకృత్యములయందు శ్రద్ధాశీలగాక నీతి నియమము లనుల్లంఘించి నుతమర్యాదల నతిక్రమించి యభీష్టగవర్తించునో, అది నిజముగ విద్యావతి కానేకాదు. తరగతుల చదువామె ను తమతరగతిస్త్రీనిగాఁ జేయఁజాలదు. వ్యాసమంతటను స్త్రీలయభివృద్ధి నంగీకరింపని వాక్యములను పెక్కుదవారించినను, ఒకానొకచోట మూఢులగు పురుషులచే కొందఱు స్త్రీ లగచాట్లు పడుచున్న మాట వ్యాసకర్త లంగీకరించినందు లకు మన కృతజ్ఞతాభివందనములు. ఈవిమర్శనయం దేదేని దోషములున్న బ్రౌఢ్యువిద్యలు క్షమింప వినయపూర్వకముగ ప్రార్థించెదనని కనకమ్మగారి.

ఉన్నత విద్యావతియగు కనకమ్మగారు చేసిన విమర్శనము మాకెంతయో సంతసమును గూర్చెను. మఱియు నట్టి సమాధాన మీయుటకు కామెయే యర్హురాలని మేము గుర్తించి తిమి. ఏలనందు కా కనకమ్మగారు మంచి విద్యావతి. ఆమెపెని మిటికూడ గొప్పదనుచయే. అన్యోన్యానురాగమునందు నా రాదర్శ దంపతులు. ప్రతివిషయమునందు వారికొక్కటేమాట. కాన వ్యాపకునందు గల భర్తృతిరస్కారాది క్లేశములకు వారి కుటుంబము పాలుగాలేదు. పైనభక్తి, దేశభక్తి, పతిభక్తి యను నత్తమభక్తిత్రయము లామె యందు మూర్తీభవించి యున్నవి. ఇఁక నట్టి గృహిణిగల సంసారము భూతలస్వర్గముగాని దరకకూడునా?

అంతట కనకమ్మగారు పత్రికాప్రకటనము మాని అంబరీషోపాఖ్యానము చదువుట కారంభించిరి. అంబరీషుని నిరుపమాన భక్తియు, దుర్వాసుని తపోవిద్యా గర్వమును.

క. సాధులహృదయము నాయది
సాధుల హృదయంబు నేను జగముల నెల్లన్
సాధుల నేన యెఱుంగుదు
సాధు లెఱుంగుదురు నాదు చరితము విప్రా!

కం. నా తేజము సాధులలో
నాతతమై యుండు వారి నలఁచు జనులకున్
హేతిక్రియ భీతినిచ్చుం
జేతోమోదంబు జెఱుచు సిద్ధము సుమ్మీ.

అని వాక్రుచ్చిన భగవద్వాక్యములును, ఆనందమును, ఆశ్చర్యమును, అపూర్వవిఖ్యాపమును గలిగించుచుండ నాటి ముచ్చటల ముగించితిమి.

సర్వేజనాస్సుఖినో భవంతు.

ల క్ష్మీ.

ఆరోగ్యవంతుడవు

ధనవంతుడవు కాగోరెదవా?

ఆలాగయిన కామశాస్త్రమును

చదువుము

ఉచితముగా పోస్టుఖర్చులేకనే పంపబడును.

అంతక నిగ్రహ ఫార్మసీ

26, బ్రాడ్వే మదరాసు.

ఇంద్రజాలము హేంద్రజాలము

ఈగ్రంథములో జర్మనీగారడీ, హస్తలాఘవము, ఆంగ్ల ఇంద్రజాలము, మంత్రశాస్త్రము, భూతవైద్యము, యంత్రములు, చీట్లపేక తమాషాలు, వినోదవిద్యలు, మనుష్యుని మాయముచేయుట మామిడిచెట్టును పుట్టించుట, జీవముతో సమాధి యగుట, శరీరములేని తలచేత మాట్లాడించుట, గాలిలో మనుష్యుని నిలుపుట మొదలగువిచిత్రములున్న వి. దీనిచే మేజిక్ చేయగలరు. వెల రూ4.

2113 చమత్కార గణితము:—(టెక్స్టుబుక్ కమిటి వారిచే అప్రూవు కాబడినది.) ఇందులో విచిత్రవినోద, మనో గణితములు, సమస్యలు, చిక్కుప్రశ్నలు, యుక్తి, తమాషా లెక్కలు, గణితావధానము గలవు. వెల రూ. 1.12 కి రూ. 9 పి. ఆర్. జనార్దనం నాయుడు, ఒంగోలు. (గుంటూరుజిల్లా)

వాజీకరణ వటి

రతీ మన్మథులవలె దాంపత్య సౌఖ్య మిచ్చును. ధాతువృద్ధికి ప్రఖ్యాతిజెందినది. ఒక మోతాదునకే గుణ మిచ్చును. అనేకులు పరీక్షించిరి. ఎంత పలుచని వీర్యమునైనను గట్టిపర్చి స్వప్నమందును, మూత్రముతోనుపోయెడి శుక్రనష్టమును మాన్పును. ముపలితనము, నపుంసకత్వము బాపి నూతన యౌవనము, చక్కని సంసార సౌఖ్యము సంతానభాగ్యము ఇచ్చును. రెండు సీసాలమందు శతవృద్ధులనైనను యౌవనులుగ జేయును. యౌవనులకు స్త్రీలోలతచే గలుగు నీరసము, కాళ్ళు లాగుట బోనడచి మిక్కిలి ధాతుపుష్టినిచ్చును. 40 మాత్రలు సీసా రు 2-0-0, పోస్టేజివేరు. 8949

ఆయుర్వేదరత్న డాక్టరు ఆచార్యులు,

ఆయుర్వేద రసాయనశాల నెం 1 ఏలూరు. పశ్చిమగోదావరిజిల్లా

మానసోల్లాసినీ మాత్రలు

30 మాత్రలు 0-10-0 (పది అణాలు)

చౌకయు లభ్యము! (పోస్టుఖర్చులు ప్రత్యేకము) గుణమధికము!

శరీరములో ఉష్ణాధిక్యముచే కలిగెడి పైత్యకాకల కీమాత్రలుదివ్యామృతము. అజీర్ణము, అరుచి, ఆవులింతలు, అగ్నిమాంద్యము, అతిదాహము, ఎక్కిళ్లు, సర్వాంగములయందు బలక్షయము, పిక్కలు, పార్శ్వములు, శిరస్సు, వ్రేళ్లు, అస్థులు మొదలగువానియందు కలిగెడి నొప్పులను బోగొట్టి దేహమును మంచి ఆరోగ్యమునకు దెచ్చును.

ఈమాత్రలు మేహవాతనొప్పులను వెంటనేమాన్పును. ఇందు అనేక ఔషధములు చేరినవి. అనుభవముగల ఔషధ మగుటచేతను పరమహంసక్రియ యని చెప్పవచ్చును. ఒక్కసారి వాడిచూచిన నిజము తెలియగలదు.

చిరునామా:— (2041)

ఆయుర్వేద వైద్యనిలయం

పోస్టు నిడుమోలు, ఎలమర్రు, కృష్ణాజిల్లా.

చెన్నపురి బజారు ధరలు

1928 సం॥ జనవరినెల 25 తేది బుధవారము

1. ధాన్యములు			
బియ్యములస్తాలు			
కుసుమ తెలాలివి	,, క 42 కలవి	రు 13 8 0	14 8 0
నెల్లూరివి	,, డిటో	,, 14 0 0	16 0 0
ఫిల్లి	,, డిటో	,, 14 0 0	16 0 0
రాగులు	క. 164 జస్తా 1-8	,, 11 8 0	12 0 0
నువ్వులు	,,	,, 28 0 0	25 0 0
2. ధానంముపప్పులు			
కందులు	జస్తా 1-8 క 205	,, 12 0 0	15 0 0
పెసలు	,, డిటో	,, 13 0 0	14 8 0
పెసలు	,, డిటో	,, 15 0 0	16 0 0
మినుములు	,, డిటో	,, 15 0 0	18 0 0
ఉలవలు	,, క 195	,, 10 8 0	12 0 0
3. నూనెవస్తువులు			
నువ్వులనూనె	పా 1-8	,, 155 0 0	160 0 0
నెయ్యి	మ 1-8	,, 14 0 0	22 0 0
కొండాపురం కేరుసెనపత్తి	పా 1-8	,, 50 0 0	52 0 0
ఇతరప్రదేశము	,,	,, 43 0 0	46 0 0
కేరుసెనగనూనెగానుగ	పా 1-8	రు 118	మిమ. పా నూనె 110 0 0
ఆముదము	పా 1-8	104 0 0	106 0 0
4. చిల్లరవస్తువులు			
చాయపసుపు	పా 1-8	74 0 0	75 0 0
కూరపసుపు	,,	40 0 0	44 0 0
మిరపకాయలు (గుంటూరువి)	పా 1-8	77 8 0	80 8 0
దనియాలు	,, పా 1-8	రు 87-0-0	మెంతులు 98 వరకు
గుంటూరుపాయకట్టు నీలిమందు	పుణుగు 1-8		రు 40,45
కాళహస్తిపాయకట్టు	,,		,, 50,55
బెల్లము	పా 1-8	రు 28 0 0	50 0 0
అస్కా చక్కెర	జస్తా 1-8	,, 28 7 0	28 10 0
చింతపండు	పా 1-8	,, 21 0 0	50 0 0
5. ఇనుము			
పట్టారకం	పా 1-8	,, 28 0 0	30 0
చదరం		,, 28 0 0	31 0 0
రవుండు		,, 24 0 0	34 0 0
6. నూలు			
నెం 20 బెన్ని సింపాం యార్న		రు	7 6 0
నెం 6 ,, కట్టాకి		,,	4 12 0
నెం 24 ,, లాకి		,,	6 3 0
నెం 20½ రట్టెస్త్రీలు		,,	7 0 0
నెం 40 జుమ్మరు 10 పా		,,	10 8 0
నెం 44 సాండో		,,	5 5 0
నెం 4 బెన్ని మసీదు		,,	4 0 0
7. దూది			
కోండావెట్టు పారుచు	1-8	రు 8[illegible]3 0 0	
8. లోహములు			
వెండి	100 తులం 1-8	రు 40 0 0	60 8 0
బంగారు	తులము 1-8	,, 53 0 0	31 8 0
పవరము	1-8		16 6 6
ఇత్తడి	పా 1-8	,, 234 0 0	237 0 0
రాగి	పా 1-8	,, 277 0 0	280 0 0

సంస్కృతము-హిందీ. 442

జ్యోతిషము, పంచాంగగణితము, ఉత్తరప్రత్యుత్తరములద్వారా నేర్పగలము. వెలకు రూ. 8

అచ్యుతవిద్యాలయం, తిరువూరు, కృష్ణా.

కృష్ణాఫార్మసీ-బెజవాడ

ఇందు డాక్టరు శ్రీహరి కృష్ణమూర్తి శాస్త్రిగారిచే సమస్తాయుర్వేద ఔషధములు తయారుచేయబడుచున్నవి. అతి చౌక. కోరినచో వీ. పీ. గ పంపబడును. కేటలాగు ఉచితము. 2046 (ప్ర. సం



మితవ్యయమునకు ఫిలిప్సు దీపములను ఉపయోగించి చూడుడు

అందరు వర్తకులవద్ద దొరకును లేక దక్షిణ ఇండియాకు గల సోలో ఏజంట్లవద్ద దొరకును 357

THE CROMPTON ENGINEERING Co. (Madras.) Ltd.,

Managing Agents:—BEST & Co. LTD., 1st Line Beach, MADRAS.

PHILIPS

ది నాగపూర్ పైనీరు ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్.

ప్రధానకార్యాలయము—నాగపూర్ సి. టి. (సెంట్రల్ ప్రావిన్సు)

మేనేజింగు డైరక్టరు:—రాధేషియాం వాహి.

ఈకంపెనీ ప్రత్యేక సదుపాయములు.

1. ఇది "నాగపూర్ పైనీరు" అప్పటముగా హిందూదేశీయ జీవిత భీమాకంపెనీ.
2. దీని నిర్వాహకత్వము మిక్కిలి కనికరమైనది, సులభముగా ప్రవేశింపగూడినది.
3. 'పైనీరులో' స్వల్ప ప్రీమియమును పెట్టుబడిగా యించుటచే ఇతర వాటి కన్నిటికంటెను మీకుటుంబమునకు గొప్ప రక్షణముగా నుండును.
4. దీని పాలసీలు (భీమాపత్రములు) రద్దుకాకుండుట ప్రపంచమందు అంతటను సుప్రసిద్ధము.
5. హక్కులు క్షేమముగా పరిష్కారము చేయబడుచున్నది.
6. తొందరగా కలిగించుటకు నిబంధనలేమియు లేదు. అయితే సంపూర్ణమైన పూచీకలదు.
7. గడువుపోయిన భీమాపత్రములు సులభమైన పద్ధతులపై సులభ అనులంలోనికి తేబడును.
8. శాశ్వతమైన ప్రతిబంధమేమియు లేకపోవుటయే గొప్ప సదుపాయము.

పూచీగా లాభములు, వారివారి యిష్టముమేరకు 4 రకముల లాభములుగల స్కీము గలిగినట్టి "ఎట్టి లోపము లేని కుటుంబ ప్రావిడెంటు వాలిని" క్రింద భీమా చేయించుకొనుడు.

కష్టపడి పనిచేయుటకు ఫ్రాఫ్ ఏజంట్లు కావలెను.

పూర్తి వివరములకు దయచేసి ఈదిగువ విలాసమునకు వ్రాయవలెను. 2144

సుజీవా అండుకో, బ్రాంచి మేనేజరులు,

మద్రాసు రాజధానికి, నైజాము డొమేనియనులకు, కమలాపురం పోస్టు, కడపజిల్లా.



చదువుడు. **గుఱ్ఱము** ఆనందింపుడు.

ఇది ముస్కీజాతికి చెందినది. అనిజి, దుడికి, గాలప్, బలిచెడుగుడు, శివాలు, చిందులు, పెద్దపులియడుగు, ఊడి, మొదలగునవి మృదంగ తాళల యాడులకు ప్రమాణము తప్పకుండ రమ్యముగా నాట్యముచేయగలదు. దీనిని కళానిధియని చెప్పవచ్చును. అభినయమందేమి, నాట్యమునందేమి, భావభావ ప్రకటనమందేమి పండిత పామరుల సంతోషపఱచి ప్రశంసింపబడుచున్నది. శాస్త్రీయపద్ధతి అభినయము జఱుపుటలో దీనిని సమమైనది హిందూదేశమున లేదని చెప్పవచ్చును. ప్రసిద్ధ పండితులగు శ్రీరాజనాల వెంకటప్పయ్య, పంబ్యారు సుబ్బయ్య చిన్నమాలి పెద్దమాలి బాలకోటి గార్లచే పరీక్షింపబడి ఇప్పటికి 20 బహుమానముల పైననే పొందియున్నది. దీని కళాకౌశలమునకు సద్బుద్ధి పొందవలెనని మీ తెనాలితాలూకాలోని రసిక జనులెల్లరు అనీతికరములను వేశ్యల మేళములమాని వివాహాది శుభ కార్యములందు దీని యభినయముచేతనే కృతార్థులగుచున్నారు. ఎట్లయినను దీని కళాభిజ్ఞానమును ప్రదర్శించి బంధుమిత్ర జనవినోదముగా వివాహాది శుభకార్య సమయముల సంతృప్తి పరంపరలుగా చేసికొనుట రసికులకు విధియైయున్నది. 4440

పావులూరి బాపయ్యచౌదరి, లాంగ్‌లార్డు, అమృతలూరు.

1927-28 సం॥రము

మద్రాసు పండెములు

గిండి

రెండవస్ప్రింగు మీటింగు

రెండవ దినము

28—1—1928 శనివారము

సరసమైన ధరలు

దయచేసి నేడే తెప్పించుడు.

బహుసరళమైన వెలకే మేలైన కంటి అద్దములు స్వాభావికమైన కనులవలె గాంచగల్గునట్లు యివ్వగలము. బహుకాలమునుంచి జగత్ప్రసిద్ధి గాంచుచున్న లారెన్సు అండు మేయో, డబ్లూ. ఇ. స్మిత్ అండు కోలో పనిచేసి అనుభవమును పొందియుండిరి. ఒకసారి ఆర్డరు యిచ్చిన మీకే తెలియగలదు.

యమ్. ఏ. చారీ అండు కో.,

9, బ్రాడ్వే, మద్రాసు.

పక్షవాతం, మూలివంకర, వణుకు, శరీరంమ్రుగ్గుయగుట, మూర్ఛ, నపుంసకత్వము, ఇంద్రియస్వాధీనం తప్పుట, కీళ్ళనొప్పులు, నరములబలహీనం, మొదలగు పాతరోగములు వెంటనే కుదురుటకు (1) ఏ. జీ. టానిక్ రూ. 5 (2) ఏ. యస్. టానిక్ రూ. 5 (3) ఏ. జీ. ఆయిల్ రూ. 5 మొత్తము సెట్టు రూ. 15. పుట్టు చెముడు, కర్ణరోగములకు తైలం రూ. 3. సెగలకు మందు రూ. 4. వివరములకు 1 అణాబిళ్ల పంపవలెను.

డాక్టరు యాయవరం అగస్త్యేశ్వరరావు,

4446 బాపట్ల (గుంటూరు జిల్లా.)

ప్రకటన

శ్రీ ముక్త్యాల రాజాగారు సమస్తాయుర్వేదౌషధములను శాస్త్రీయముగా శ్రద్ధతో తయారుచేయించి అందరికి లభ్యమగునట్లుచేయ దలపెట్టి అక్షరసాయనశాలను స్థాపించారు. ఆయుర్వేదౌషధము లన్నియు యివ్వబడు పోరకుమాటలాడు కొరకు వ్రాయుడు. 1204

1226 అక్షరసాయనశాల ముక్త్యాల కృష్ణా.

Printed and Published by K. Nageswara Rao, Editor, Andhrapatrika Power Press, 6 & 7, Thambu Chetty Street, Madras.